11-09Pg1exHMNWJQEV.qxd:11-09Pg1exHMNWJQEV.qxd 1/1/02 6:56 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
11-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 221 పేజీలు: 16 వెల: 6.50

భారత్, చైనాపై 100% సుంకాలు వేయండి: ట్రంప్
ఫ్రాన్స్‌లో వెల్లువెత్తిన నిరసనలు
5

# సంక్షేమం సూపర్‌హిట్



## 14 నెలల్లో హామీలన్నీ నెరవేర్చాం

### 'సూపర్ సిక్స్'ను అవహేళన చేసేవారికి జవాబు చెప్పాం

ప్రజా దీవెనతో భేషుగ్గా కూటమి పాలన
దసరా గిఫ్ట్‌గా పన్నులు తగ్గించిన ప్రధాని
'ఆటో మిత్ర' కింద రూ. 15 వేలు సాయం
**అనంతపురం 'సూపర్‌సిక్స్' సభలో సీఎం చంద్రబాబు**

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 14 నెలల కాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. కూటమి పాలనలో సంక్షేమం సూపర్‌హిట్ అని, అభివృద్ధి సూపర్‌హిట్ అని మేము ప్రజల కోసమే పని చేస్తున్నామని, అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ప్రజల సహకారం ఇంకా అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభిప్రాయ పడ్డారు. వైకుంఠపాలి వద్దని కంటిన్యూటీ గౌర్నమెంట్‌తో ఆంధ్రప్రదేశ్‌ను అన్నింటా సూపర్‌హిట్ చేద్దామని, దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా చేస్తామని, గత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి పోటీ చేశామని, అందరూ కలిసి కట్టుగా రాష్ట్రం కోసం పని చేస్తున్నామని, ప్రజల దీవెనతో ఈ హిట్ కాంబినేషన్ ముందుకు కొనసాగుతుందని రా ష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అనంతపురం శివారులో లక్షలాది మందితో బుధవారం సాయంత్రం జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి దాదాపు గంటసేపు ప్రసంగించారు. సభలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఇతర కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభలో సీఎం చంద్రబాబునాయుడు >>2

అనంతపురం సభలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు

ప్రతి పక్ష హోదా లేకపోయినా..
### అసెంబ్లీకి వెళ్లాలని ప్రజలు చెప్పాలి
మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం సూచన

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డికి సవాల్ విసిరారు. >>2



కఠ్మాండులో ఆందోళనకారులను అడ్డుకొంటున్న పోలీసులు

## నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వం



### చీఫ్‌గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి

**ఇంకా ఆగని హింసాకాండ.. సైన్యం ఆధీనంలోకి నేపాల్**

**ఖాట్మండు, సెప్టెంబరు 10:** నేపాల్‌లో జనరేషన్ జెడ్ విధ్వంసం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో సోషల్ మీడియా ద్వారా ఉద్యమ్యాన్ని ఉసిగొల్పుతున్న ఆ జెన్ జెడ్ గ్రూపుకు చెందిన నేతలు తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌ను ప్రకటించారు. తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి పేరును ప్రకటించారు. ప్రభుత్వాన్ని నడిపేందుకు ఆమెకు పగ్గాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న జనరేషన్ జెడ్ తాజాగా ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియా బ్యాన్‌ను వ్యతిరేకిస్తూ జెన్ జెడ్ భారీ ఉద్యమాన్ని చేపట్టింది. జెన్ జెడ్‌లో 13 ఏళ్ల నుంచి 28 ఏళ్ల మధ్య ఉన్న యువత పాల్గొన్నది. అయితే తాము చేపట్టిన ఉద్యమాన్ని కొందరు అవకాశవాదులు తప్పుదారి పట్టించినట్లు జెన్ జెడ్ ఆరోపిస్తున్నది. ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసిన తర్వాత పరిస్థితులు మరీ అదుపు తప్పాయి. అధ్యక్ష కార్యాలయాన్ని, పార్లమెంట్ బిల్డింగ్‌ను, సుప్రీంకోర్టు బిల్డింగ్‌ను నిరసనకారులు దగ్ధం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నేపాల్ ఆర్మీ దేశాన్ని ఆధీనంలోకి తీసుకున్నది. బుధవారం >>2



అనంతపురం సభలో ప్రసంగిస్తున్న డి. సీఎం పవన్

## రాష్ట్రాభివృద్ధికే 'సూపర్‌సిక్స్'


ఆర్థిక ఇబ్బందులు అధిగమించి పథకాల అమలు: డి. సీఎం పవన్

**అనంతపురం, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి కోసమే సూపర్‌సిక్స్ పథకాలను రూపొందించి ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు బుధవారం అనంతపురం నగరంలోని బైపాస్ వద్ద ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో కలసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల సీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ అది కరవు సీజన్ అని దానిని రూపు మాపే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన యువత ఉద్యోగ అన్వేషణ నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్న దౌర్భాగ్య పరిస్థితుల నుండి బయటపడాలని దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామికరణ జరిగే లాగా ప్రణాళికల రూపొందిస్తున్నా మని తెలిపారు. పార్టీలు వేరైనా, ప్రజలశ్రేయస్సును దృష్టిలో >>2

నేపాల్ నుంచి
## తెలుగువారు వెనక్కి

వారి సమాచారం సేకరణ, భద్రతపై అధికారులకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం

అక్కడివారితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి
రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని భరోసా
నేపాల్ నుంచి బీహార్ మీదుగా 22 మంది ప్రయాణం
**కఠ్మాండు నుంచి విజయవాడ, విశాఖకు ప్రత్యేక విమానాల్లో తరలింపు**



నేపాల్‌లోని తెలుగువారితో వీడియో కాల్ మాట్లాడుతున్న మంత్రి లోకేష్



కఠ్మాండు నుంచి బీహార్ మీదుగా ప్రత్యేక బస్సులో వస్తున్న 22 మంది తెలుగువారు

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకరావడమే ఏకైక అజెండా అని,విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో వ్యవహరించి అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారిలో భరోసా నింపారు. నేపాల్‌లో చిక్కుకున్న వారిని తిరిగి స్వస్థలానికి తీసుకు వచ్చేందుకు ఏపీ మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నారు.నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడం పై మంత్రి దృష్టి సారించారు.అనంతపురంలో నేడు నిర్వహించనున్న"సూపర్‌సిక్స్ సూపర్‌హిట్" సభకు ఆయన హాజరుకావాల్సి ఉంది.అయితే లోకేశ్ తన పర్యటన రద్దు చేసుకున్నారు. హుటాహుటిన మంత్రి నారాలోకేశ్ సచివాలయానికి చేరుకున్నారు.. అక్కడ రియల్‌టైమ్ గవర్నెన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్‌రూమ్‌లో సంబంధిత అధికారులతో ఆయన సమన్వయం >>2

రాధాకృష్ణన్ రేపు
## పదవీ ప్రమాణం
**రాష్ట్రపతి భవన్‌లో వేడుక**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయన ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నది. రాధాకృష్ణన్‌తో శుక్రవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయిస్తారని అధికారులు తెలిపారు. పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో జరుగుతుందని పేర్కొన్నారు.




మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి అయిన రాధాకృష్ణన్ ఇండి కూటమి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. జులై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతికి రాజీనామా చేసిన విషయం తెలి సిందే. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరా ష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతి పక్ష ఇండి కూటమి అభ్యర్థిగా >>2

## శాస్త్రవిజ్ఞానంతో వికసిత్ భారత్

**డా.నాయుడమ్మ పురస్కారం ముద్దిరాల నాగరాజుకు ప్రదానం చేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**సైన్స్‌ను గ్రామాలకు తీసుకువెళ్లిన నాయుడమ్మ అంటూ ప్రశంస**




బుధవారం తెనాలిలో నాయుడమ్మ పురస్కారాన్ని మద్దిరాల నాగరాజుకు ప్రదానం చేస్తున్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 10:** శాస్త్రవిజ్ఞానం ప్రజల పురోభివృద్ధికి తోడ్పడేందుకు డా.యలవర్తి నాయుడమ్మ తపించారనీ, ఆదిశగా జీవితకాలం పనిచేసి ఎన్నో విజయాలను సాధించారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. బుధవారం తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం లో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు యడ్లపాటి రఘునాధబాబు, జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ పాల్గొన్నారు. సభలో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాలకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానాన్ని గ్రామీణులకు చేరువచేసిన ప్రజల శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ అవార్డును ఆర్థికరంగంలో పీపుల్స్ అడ్మినిస్ట్రేటర్‌గా >>2

## అపజయాలే విజయాలా?

**'సూపర్ సిక్స్' విజయోత్సవాలను ఎద్దేవా చేసిన మాజీ సీఎం జగన్**

ప్రభుత్వం యధేచ్ఛగా అప్పులు చేస్తోంది..
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం
రైతులను రోడ్డునపడేస్తే సహించం: జగన్



**విజయవాడ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. అపజయాలను విజయాలుగా చెప్పుకుంటూ సూపర్‌హిట్ అంటూ సంబరాలు చేసుకోవడం చోద్యంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా?" అని వైఎస్.జగన్ ప్రశ్నించారు. బుధవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో జగన్ మాట్లాడుతూ తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సీఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికి ? అని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే >>2

11-09Pg2fV.qxd:11-09Pg2fV.qxd 1/1/02 7:31 AM Page 1





పాట్నాలో బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉపాధ్యాయ నియామక పరీక్ష ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆందోళన చేస్తున్న అభ్యర్థులు

# అసెంబ్లీకి వెళ్లాలని ప్రజలు చెప్పాలి

>> మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం చంద్రబాబునాయుడు వైఎస్.జగన్‌కు, ఆ పార్టీ ఎమ్మెల్యేలను డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల వ్యవహారంపై వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలో బుధవారం ఉదయం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో అనంతపురం వేదికగా బుధవారం మధ్యాహ్నం సూపర్ సిక్స్–సూపర్‌హిట్ విజయోత్సవ సభ అనంతపురంలో జరిగింది. ఆ సభ వేదికపై నుంచి సీఎం చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వంలో తీసుకునే చర్యలను వివరిస్తూనే వైసిపి పాలన గురించి, పరోక్షంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురించి సీఎం చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉనికే కోల్పోతోందని, ఫేక్ ప్రచారాలకు, ఫేక్ రాజకీయాలకు దిగుతోందని వైసిపి ఆఫీసులు మూసేసి సోషియల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలని మేం కాదని, మీ రందరూ ఆ నాయకునికి బుద్ధి చెప్పండంటూ జనాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు వెల్లడించారు. వైసిపి నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ము ఉందా అని ఇలాంటి వారు రాజకీయాలకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి వారు అసెంబ్లీకి రాకుండా రప్పా..రప్పా అంటూ రంకెలు వేస్తున్నారని, ఇక్కడ ఉన్నది సిబిఎన్, పవన్‌కళ్యాణ్ అని మీ బెదిరింపులకు భయపడమని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఒంటిమిట్ట, పులివెందులలో జరిగిన ఉప ఎన్నికల్లో మీ బెండు తీశారని, హింస రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు.

**ఎమ్మెల్యేలకు క్లాస్ పీకిన సీఎం చంద్రబాబు**

అనంతపురంలో బుధవారం మధ్యాహ్నం అశేష జనవాహిని మధ్య లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులు సమక్షంలో సీఎం చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో టీడీపీ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేస్తూ క్లాస్ పీకారు. 47 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నా.. సీఎంగా నాలుగోసారి పని చేస్తున్నా, నా దృష్టిలో సీఎం అంటే చీఫ్‌మినిస్టర్ కాదు, కామన్ మ్యాన్ అంటూ సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నేనే కామన్ మ్యాన్..మా ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్‌గా ఉండాలి దర్జాలు పనికి రావు, ఆర్బాటాలు పనికిరావు, ఇష్టాను సారంగా వ్యవహరిస్తే కుదరదు అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఓ రకంగా ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చినట్లు అయింది. కూటమి ప్రభుత్వంలో నేను, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్ ఓ కమిట్‌మెంట్‌తో ముందుకెళ్తున్నాం, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నేతలు ఇలా అందరితోనూ మేము ముగ్గురు మాట్లాడుతున్నాం. ఎన్నికల కంటే మనపరపతి పెరిగిందని, ఇది శాశ్వితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంఎ పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అపజయాలే విజయాలా?

>> కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా ? అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా ? అని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబుకు ఉన్న నైపుణ్యం. కళ్లార్పకుండా పచ్చి అబద్ధాలు చెప్పడమన్నారు.అది ఆయనకు మాత్రమే తెలుసు. ఒకవైపు పథకాల అమలు లేదు. మరోవైపు మోసం. అయినా సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అంటూ వేడుక. ఇది అట్టర్‌ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతంగా విజయోత్సవం చేసినట్లు ఉంది. 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇచ్చావా?. ఆడబిడ్డ నిధి కింద రెండేళ్లకు రూ.36 వేలు బాకీ. ఈరోజు అనంతపురంలో సూపర్‌హిట్ పేరుతో సభ పెట్టావు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం లేదా నెలకు రూ.3 వేల చొప్పున ఏడాదికి రూ.36 వేలు. రెండేళ్లకు రూ.72 వేలు బాకీ.అవి ఇవ్వనప్పుడు మోసం కాదా? అది నీ సూపర్‌సిక్స్ హామీ కాదా? 50 ఏళ్లకే పెన్షన్ నెలకు రూ.4 వేలు. ఏడాదికి రూ.48 వేలు. రెండేళ్లకు రూ.96 వేలు బాకీ. ఇది మోసం కాదా? పెన్షన్ల సంఖ్య గత ఏడాది మార్చి నాటికి 66,34,742 ఉంటే, ఈనెలలో మీరు ఇచ్చిన పెన్షన్లు 61,92,864. అంటే దాదాపు 5 లక్షలు కోత. ఇది మోసం కాదా? రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి పోవాలన్నా మహిళలకు ఫ్రీ అన్నావు. కానీ పరిమిత బస్సుల్లోనే అనుమతి. ఇది మోసం కాదా? ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ అన్నావు. కానీ గత ఏడాది ఒక్కటే ఇచ్చావు. ఈ ఏడాది ఒక్కటి కూడా లేదు. అంటే 6 సిలిండర్లకు గానూ, కేవలం ఒక్కటే ఇవ్వడం మోసం కాదా? పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద ఇస్తానన్నావు. అలా రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇవ్వడం మోసం కాదా? తల్లికి వందనం కింద రెండేళ్లకు రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా, 30 లక్షల మందికి ఎగ్గొట్టి కేవలం రూ.13 వేలు మాత్రమే, ఇంకా చాలా మందికి రూ.8 వేలు మాత్రమే ఇవ్వడం మోసం కాదా? గత ప్రభుత్వంలో అమలైన పథకాలు రద్దు చేయడం మోసం కాదా? చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, తోడు, చేదోడు, ఉచిత పంటల బీమా, విద్యాదీవెన, వసతిదీవెన, పిల్లలకు ట్యాబ్‌లు రద్దు చేశావు. ఇది మోసం కాదా? చంద్రబాబు చెప్పిన అబద్ధాలు, ఆయన చేసిన మోసంతో ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. ఆయన సూపర్‌హిట్ పేరుతో బలవంతపు వేడుకలు. ఇది దారుణం,ఒక్కటే అడుగుతున్నాను. 15 నెలల్లో దాదాపు రూ.2 లక్షల కోట్ల అప్పు చేశారు. ఎవరి జేబులోకి పోతోంది ఆ మొత్తం. ఇది రాష్ట్ర చరిత్రలోనే లేదు. రాష్ట్రం విభజించిన రోజు, మొత్తం అప్పులు కలిపి రూ.140,717 కోట్లు ఉంటే ఆయన దిగిపోయేనాటికి రూ,3,90,247. అంటే 22.63 శాతం సీఏజీఆర్. అది మా హయాంలో అది 13.57 శాతం మాత్రమే. ఇక మా ప్రభుత్వ హయాంలో అప్పు రూ.3,90,247 కోట్ల నుంచి రూ.7,21,918 కోట్లకు పెరిగింది. అంటే మా ప్రభుత్వం 5 ఏళ్లలో చేసిన మొత్తం అప్పు రూ.3,32,671 కోట్లు కాగా, చంద్రబాబు కేవలం 15 నెలల్లో చేసిన అప్పు ఏకంగా రూ.1,91,361 కోట్లు. మేము 5 ఏళ్లలో చేసిన అప్పులో57.5% ఈ15 నెలల్లోనే చేశారు.

# 'సూపర్ సిక్స్'

>> ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో గత ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దీనిని ప్రతిపక్షాలు ప్రజలకు తప్పుగా చూపుతోందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని,అలాగే1005 కోట్లతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అని ప్రకటించారు.రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని పునరుద్ఘాటించారు.

# రాధాకృష్ణన్ రేపు పదవీ ప్రమాణం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత ఉప రాష్ట్ర పతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయన ఈ నెల 12న ప్రమా ణస్వీకారం చేసే అవకాశం ఉన్నది. రాధా కృష్ణన్‌తో శుక్రవారం భారత రాష్ట్రపతి ద్రౌప ది ముర్ము ప్రమాణం చేయిస్తారని అధికా రులు తెలిపారు. పద వీ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో జరుగుతుం దని పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి అయిన రాధాకృష్ణన్ ఇండి కూటమి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. జులై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతికి రాజీనామా చేసిన విషయం తెలి సిందే. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరా ష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతి పక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి.

## వారం - వర్జ్యం

11-09-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
చవితి మ.12.46
అశ్వని మ.1.58
వర్జ్యం : రా.10.47-12.15
దు.ఉ.10.02-10.51, 2)మ.2.57-మ.3.46
శుభసమయం: ఉ.7.30-8.15-సా.6.30-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** జాయింట్ ఖాతాలు, ఆర్థిక వినియోగ విషయాలలో శ్రద్ధ వహించండి.

**వృషభం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మిథునం:**దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సోదరుల కలయిక.

**కర్కాటకం :** సంతానపరంగా బాధ్యతగా వ్యవహరిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**సింహం:**పట్టుదలతో ముందుకు సాగి వ్యవహారాలు చక్కదిద్దుతారు. వాహనయోగం.

**కన్య :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి.

**తుల :** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. ధనలాభం.

**వృశ్చికం:** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తులకు దూరంగా వుండండి. దుష్టులకు దూరంగా ఉండటమే మంచిది.

**ధనుస్సు:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దానధర్మలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** శుభకార్యాలను విజయవంతంగా పూర్తిచేస్తారు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:**ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకోగలుగుతారు. ప్రయాణాలు.

**మీనం :** ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నిప్పటికి సహచర వర్గముతో చికాకులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సూపర్ హిట్



బుధవారం అనంతపురం సభా వేదికపై సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

>> ప్రసంగిస్తూ.. ఎన్నికల ముందు ఎంత ఉత్సాహంగా కసిగా ఉన్నారో.. నేడు సభలో కూడా తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఈ సభ రాజకీయాల కోసం కాదు, ఓట్ల కోసం కాదు ఇప్పుడే ఎన్నికలు కూడా లేవు. బాధ్యతలు గల ప్రభుత్వంగా కూటమి ఇచ్చిన మాట నెరవేర్చిందని చెప్పడాకే ఇక్కడికి వచ్చామన్నారు. గత ప్రభుత్వం ప్రజా వేదిక కూల్చి వేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని అఘాదాల్లోకి నెట్టిందని, 10 లక్షల కోట్ల అప్పులు, తప్పులు, పాపాలు, ఆక్రమణలు, వేదింపులతో అంతటా అశాంతి, అభద్రత కల్పించారని ఆయన విమర్శించారు. 93 కేంద్ర ప్రయోజిత పథకాలను నిలిపివేశారని కూడా గత వైసిపి ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శ చేశారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కొ అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నామని, నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది మాట ఇచ్చినట్లు అన్ని పథకాలు అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. మేము ప్రకటించిన పథకాలపై నాడు హేళన చేశారని అన్ని అమలు చేశామన్నారు. పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ, తల్లికి వందనం, ఫ్రీ బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం–2 పథకాలను అమలు చేశామని ఆయన వివరించారు. ఫ్రీ బస్సు పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించే వెసులుబాటు కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి ఏడాదికి మూడు విడతల్లో 20వేలు ఇస్తామన్నాం, తొలి విడతగా ఇప్పటికే ఏడు వేలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి సంస్కరణల ద్వారా పన్నులు తగ్గి, నిత్యావసర వస్తువులు తగ్గనున్నాయని తద్వారా పేదల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ స్కీంను తీసుకొచ్చిందని, పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయన్నారు. అర్చకులు, ఇమామ్, మౌజంలు, పాస్టర్ల గౌరవ వేతనం పెంచాం, ఎస్సీల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ ఎవరికీ నష్టం లేకుండా పూర్తి చేశామని చంద్రబాబు వెల్లడించారు.

**నాది మిత్రుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ఒక్కటే**

ప్రజలకు న్యాయం చేయాలి, రాష్ట్ర పున:నిర్మాణం జరగాలన్నదే మా ఆలోచన అని మాకు ఈ ద్యాస దప్పా వేరే ద్యాసే లేదని ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యమని, నాది మిత్రుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ఇదేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి మంచి చేయాలని, మా సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మ ఊడు పార్టీల కార్యకర్తలు, నేతలకు ఒకే మాట చెబుతున్నా, మీ రంతా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తున్నాం, హామీలు నెరవేరుస్తున్నాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మనం పెత్తందార్లం కాదు, ప్రజల భవిష్యత్తుకోసం పని చేసే వారమని, అహంకారం, అవినీతి, అలసత్వం, అసంతృప్తి అనేది మన దరికి రానివ్వద్దని, ఏ పొరపాటు చేయవద్దని సీఎం చంద్రబాబు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. దేవుడు ఇచ్చిన శక్తి మేరకు పేదరికం లేని సమాజం కోసం శ్రమిస్తానని ఆయన వివరించారు. రాయలసీమలో ఫ్యాక్షన్ ఇజాన్ని అంతం చేసి సాగు నీరు తెచ్చిన ఘనత మనదేనని సీఎం వెల్లడించారు.

సీమ ప్రజల జీవితాలను మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, సాగునీటి ప్రాజెక్టులతో ఎంతో అభివృద్ధి చేశామని, సీమ కరువును శాశ్వితంగా దూరం చేస్తామని రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వే లైన్లు, పరిశ్రమలు, హార్టికల్చర్ సాగుతో రతనాల సీమ అవుతుందని, ఎరువు అడ్డు వచ్చినా సీమ అభివృద్ధి ఆగదని ఇది నా భరోసా అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఆవేశంగా మాట్లాడారు. సభ ప్రారంభంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, సూపర్‌సిక్స్ పథకాల జెండాలతో వేదికపై తిరగాడుతూ అభివాదం చేశారు. ఈ సభలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ సభకు అధ్యక్షత వహించారు.

# నేపాల్ నుంచి తెలుగువారు వెనక్కి

>> చేరుకున్నారు.. అక్కడ రియల్‌టైమ్ గవర్నెన్స్ సెంట ర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్‌రూమ్‌లో సంబంధిత అధికారులతో ఆయన సమన్వయం అవుతున్నారు. ఆయనతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహిస్తున్నారు.నేపాల్ లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో ఆ దేశంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏపీ భవన్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష కొనసాగిస్తున్నారు. నేపాల్ లో ఇప్పటివరకు 215 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు సమాచారం ఉందని ఈ సందర్భంగా అధికారులు లోకేష్‌కు వివరించారు. వీరంతా నేపాల్ లోని వివిధ ప్రదేశాల్లో సురక్షితంగా ఉన్నారని, వీరితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. నేపాల్ లోని బఫాల్, సిమిల్ కోట్, పశుపతి నగరం, పింగలస్థాన్ లో వీరంతా ఉన్నారని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని వివిధ మార్గాల ద్వారా సంప్రదించి.. కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి. వారికి ఆహారం, భద్రతకు సంబంధించి ప్రతి రెండు గంటలకు ఒకసారి మానిటరింగ్ చేయాలి. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలకు చెందిన వారు, వారి సమగ్ర వివరాలతో కూడిన సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని, కలెక్టర్ల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సప్ నంబర్ ఏర్పాటు చేయించి పరిస్థితిని క్షణ,క్షణంసమీక్షిస్తున్నారు.నేపాల్‌లో చిక్కుకున్న వారి వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి తీసుకునే దిశలో చర్యలు చేపట్టారు, ఇప్పటివరకు వచ్చినా అధికారిక సమాచారం ప్రకారం నేపాల్‌లో 187 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వీరంతా నేపాల్ లోని



నేపాల్‌లోని తెలుగువారిని ఎపికి రప్పించేందుకు బుధవారం సచివాలయంలో అధికారులతో చర్చిస్తున్న లోకేష్

నాలుగు ప్రాంతాల్లో ఉన్నట్లుగా సమాచారం మంత్రి లోకేష్‌కు అందించారు.బఫాల్‌లో 27 మంది చిక్కుకున్నారు. వీరు శ్రీధరాచార్యుల పర్యవేక్షణలో ఉన్నారని సమాచారం. అదే విధంగా సిమిల్ కోట్‌లో కారి అప్పారావు వద్ద 12 మంది, పశుపతి నగరంలోని మహదేవ్ హోటల్ వద్ద విజయ పర్యవేక్షణలో 55 మంది ఉన్నారు. అలాగే గౌశాలలోని పింగలస్థాన్‌లో 90 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. నేపాల్‌లోని ఉన్న భారత రాయబారి నవీన్ శ్రీ వాస్తవకు ఇప్పటికే పరిస్థితిని వివరించారు. ఇప్పటికే వారిని ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల భద్రతే ప్రాధాన్యంగా మంత్రి నారా లోకేశ్ కేంద్ర ఏజెన్సీలు, భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేస్తున్నారు,చిక్కుకున్న వారి కుటుంబాలు అప్ డేట్ సమాచారం పొందడానికి, విళిగి సమన్వయ మద్దతుతో పాటు, ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను మంత్రి ప్రకటించారు. చిక్కుకుపోయిన వ్యక్తుల బంధువులు ఢిల్లీలోని ఏపీ భవన్‌ను 9818395787 నంబర్‌లో కూడా సంప్రదించవచ్చు. నేపాల్ నుండి ప్రతి తెలుగు వ్యక్తిని తిరిగి తీసుకురావడం మా బాధ్యతని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.వస్తువులు పోగొట్టుకుంటే, తాత్కాలిక పాస్‌పోర్ట్‌లను మేము సులభతరం చేస్తాము. ప్రతి వ్యక్తిని వారి సొంత జిల్లాలో సురక్షితంగా దింపాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆదేశించారని వివరించారు.ఈ సాయంత్రం నాటికి ఖాట్మండు విమానాశ్రయం తిరిగి ప్రారంభమవుతుందని, ఆ తర్వాత విజయవాడ విశాఖపట్నంకు తరలింపు విమానాలను ఏర్పాటు చేస్తామని అధికారులు వివరించారు. నేపాల్ లో చిక్కుకున్న విశాఖకు చెందిన సూర్యప్రభతో వీడియో కాల్ మాట్లాడిన మంత్రి లోకేష్.. సమీక్ష సందర్భంగా నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి నారా లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన సూర్యప్రభతో మాట్లాడిన మంత్రి లోకేష్.. నేపాల్ లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారని, అక్కడ అందబాటులో ఉన్న సౌకర్యాలపై మంత్రి వాకబు చేశారు. తాము ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి నేపాల్ లో చిక్కుకుపోయామని, ప్రస్తుతం ఓ హోటల్ లో సురక్షితంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మీరు ఎక్కడైతే ఉన్నారో అక్కడే ఉండాలని, బయటకు రావొద్దని, ప్రతి రెండు గంటలకు అధికారులు మీతో సంప్రదిస్తారని భరోసా ఇచ్చారు. కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక విమానాల ద్వారా రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని వారిలో ధైర్యం నింపారు. ఏపీ భవన్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు నేపాల్ పర్యటనకు వెళ్లి ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల కారణంగా చిక్కుకుపోయిన తెలుగు ప్రజలకు తక్షణ సాయం అందించడానికి ఏపీ ప్రభుత్వం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. నేపాల్ లో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న తెలుగు వారు +91 98183 95787 నంబర్‌లో నోడల్ అధికారి సురేష్‌ను సంప్రదించవచ్చునని ఓ ప్రకటనలో పేర్కొంది.

సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అక్కడి తాజా పరిస్థితులపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రితో నిరంతరం సంప్రదిస్తున్నట్లు తెలియజేసింది. అక్కడ తెలుగువారు చిక్కుకుపోయినట్లు తెలిసిన వెంటనే రెసిడెంట్ కమిషనర్ అర్జా శ్రీకాంత్ నేపాల్‌లోని భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవతో మాట్లాడారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి సహాయార్థం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మానిటరింగ్ కోసం విజయవాడ కంట్రోల్ రూమ్ కు మంత్రి దుర్గేష్ రానున్నారు. ప్రారంభించింది నేపాల్ లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తెలుగువారికి అండగా నిలవాలని మంత్రి దుర్గేష్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.ప్యూటీ సీఎం ఆదేశాల నేపథ్యంలో అనంతపురం పర్యటనను రద్దు చేసుకొని విజయవాడకు తిరుగుప్రయాణమైన మంత్రి దుర్గేష్.. నేపాల్ లో ఇరుక్కుపోయిన తెలుగు విద్యార్థులను ఏపీకి రప్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. నేపాల్‌నుంచి తెలుగువారిని ఏపీ రప్పించేందుకు మంత్రి లోకేష్ నిర్వహించిన దౌత్యం ఫలించింది.12 ప్రదేశాల్లో చిక్కుకున్న 217మందిని సురక్షితంగా రాష్ట్రానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలివిడతగా నేపాల్ లోని హెటౌడా నుంచి 22మంది తెలుగుపౌరులను సురక్షితంగా బీహార్ బార్డర్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. మిలటరీ సాయంతో హెటౌడా నుంచి 58 కి.మీ దూరంలో ఉన్న బీహార్ బోర్డర్ మోతిహారికి తెలుగుపౌరులు బయలుదేరారు. బీహార్ లోని మోతిహారి నుంచి తెలుగుపౌరులను రాష్ట్రానికి తరలించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నేపాల్ లో చిక్కుకున్న 217మందిలో 118మంది మహిళలు కాగా, 99మంది పురుషులు ఉన్నారు. విశాఖపట్నం వాసులు 42మంది, విజయనగరం 34మంది, కర్నూలుకు చెందిన వారు 22మంది కాగా, మిగిలిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారు. తమను క్షేమంగా తరలిస్తున్న మంత్రి లోకేష్ కు తెలుగు ప్రజలు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న 217మంది పౌరుల్లో 173మంది ఖాట్మాండూ పరిసరాల్లోని హోటళ్లలో తలదాచుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ లోకేష్‌తో పాటు నేపాల్‌లో చిక్కుబడిన తెలుగువారికి ధైర్యం చెప్పి భరోసాను ఇచ్చారు.

# తాత్కాలిక ప్రభుత్వం

>> రోజున నిరసనకారులతో చర్చలు నిర్వహించారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి. ఆన్‌లైన్ వర్చువల్ మీటింగ్‌లో సుమారు నాలుగువేల మంది పాల్గొన్నారు. ఆ సమయంలో కర్కి పేరు ప్రస్తావనకు వచ్చింది. ఆర్మీతో పాటు తాత్కాలిక ప్రభుత్వాధికారులతో సుశీలా చర్చల్లో పాల్గొనాలని జెన్ జెడ్ అభిప్రాయపడింది. ఇదిలా ఉంటే నేపాల్ లో రాజకీయ సంక్షోభంలో అక్కడ ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వ అవినీతి, అడ్డగోలు నిర్ణయాలపై యువత కదం తొక్కింది. సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించారన్న ఆగ్రహంతో జన్‌జడ్ నిరసనకారులు విధ్వంసం సృష్టించారు. శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు హింసాత్మక రూపం దాల్చాయి. ప్రజాగ్రహానికి జడిసి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీతోపాటు వివిధ శాఖల మంత్రులు కూడా వైదొలిగారు. దేశవ్యాప్తంగా అల్లర్లను కట్టడిచేసేందుకు సైన్యం రంగంలోకి దిగింది. దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. ఎవరైనా విధ్వంసానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దేశంలో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించి శాంతిని నెలకొల్పేందుకు చర్చలకు రావాలని నిరసనకారులకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో జన్ జడ్ యువత పలు డిమాండ్ల ను సైన్యం ముందుకు తీసుకొచ్చింది. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని డిమాండ్ చేసింది. అంతేకాదు, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరింది. తాము చేపట్టిన ఈ ఉద్యమం ఏ ఒక్క పార్టీ, వ్యక్తి కోసం కాదని స్పష్టం చేసింది. ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం అని తెలిపింది. దేశంలో నిరుద్యోగం, వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరింది. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే దేశంలో శాంతి నెలకొంటుందని పేర్కొంది. అంతేకాదు, ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. నేపాల్ సైన్యం తమ ప్రతిపాదనలను సానుకూలంగా అమలు చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొంది.

# శాస్త్రవిజ్ఞానంతో వికసిత్ భారత్

## డా.నాయుడమ్మ పురస్కారం ముద్దిరాల నాగరాజుకు ప్రదానం చేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 10:** శాస్త్రవిజ్ఞానం ప్రజల పురోభివృద్ధికి తోడ్పడేందుకు డా.యలవర్తి నాయుడమ్మ తపించారనీ, ఆదిశగా జీవితకాలం పనిచేసి ఎన్నో విజయాలను సాధించారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. బుధవారం తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం లో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ యలవర్తి నాయు డమ్మ స్మారక అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు యడ్లపాటి రఘునాధబాబు, జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ పాల్గొన్నారు. సభలో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాలకు ప్రదానం చేశారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానాన్ని గ్రామీణు లకు చేరువచేసిన ప్రజల శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయు డమ్మ అవార్డును ఆర్థికరంగంలో పీపుల్స్ అడ్మినిస్ట్రేటర్‌గా గుర్తింపును పొందిన మద్దిరాల నాగరాజుకు బహూకరిం చటం సముచితమన్నారు. వికసిత్ భారత్‌కు వెన్నెముక అయిన ఆర్థికరంగంలో నాగరాజు, పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లారని చెప్పారు. త్రిపుర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి /ఫైనాన్స్ మంత్రిగా ఉన్నపుడు ఆ రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శిగా ఉన్న నాగరాజుతో బడ్జెట్ రూపకల్పనలో అనుభవాన్ని ఈ సందర్భంగా గవర్నర్ గుర్తుచేసుకున్నారు. అవార్డు గ్రహీత కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల మాట్లాడుతూ భారతదేశం ఆధునికతను సంతరించుకుంటున్న రోజుల్లో డాక్టర్ నాయుడమ్మ తన పరిశోధనలు, ఆవిష్కరణల ప్రయోజనాలను పరిశ్రమలకే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా చేశారని చెప్పారు.

11-09Pg3exHMNWJQEC.qxd OKO-PP:11-09Pg3exHMNWJQEC.qxd 1/1/02 8:09 AM Page 1



# మరింత బాధ్యతను పెంచింది

## - భక్తుల సూచనలతో టిటిడి సేవలు మెరుగుపరుస్తా - సాంకేతికత వినియోగంపై దృష్టి : టిటిడి నూతన ఇఒ ఎకె సింఘాల్

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంతోబాటు సాధారణ భక్తులకు మరింత మెరుగ్గా సేవలందించేందుకు సాంకేతికత వినియోగంపై దృష్టి పెడతామని టిటిడి నూతన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. దేవుని ఆశీర్వాదబలం,తన పూర్వజన్మసుకృతంతోనే రెండవసారి ఇఒగా బాధ్యతలు చేపట్టే అవకాశం కలిగిందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అవకాశం మరింత బాధ్యతను పెంచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. టిటిడి ఇఒగా రెండవసారి నియమితులైన సింఘాల్ బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. భక్తుల నుండి అభిప్రాయసేకరణతో సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసిన సమయంలో మెరుగైన నాణ్యమైన సేవలకు సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం నుండి స్వామివారి లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల నాణ్యత మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. గతంలోనూ మూడు సంవత్సరాలు నాలుగునెలలు ఇఒగా శ్రీవారికి, భక్తులకు సేవలందించే అవకాశం కలిగిందన్నారు. టిటిడి అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్ళు కృషి చేసి స్వామివారి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని,అశేషసంఖ్యలో భక్తులకు సంతృప్తికరంగా సేవలందిస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టిటిడి సేవలు మెరుగుపరుస్తామని చెప్పారు. త్వరలో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టారని, ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో ఏర్పాట్లు బావున్నాయన్నారు. నూతన ఇఒగా బుధవారం ఉదయం ఆయన ఆలయంలోపల రంగనాయకుల మండపంలో బదిలీఅయిన ఇఒ శ్యామలరావునుండి బాధ్యతలు స్వీకరించారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం సింఘాల్‌తో ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం ఆలయంలోపల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



ఆలయంలో ఇఒగా,ఎక్స్అఫిషియోసభ్యుడిగా ఎకె సింగాల్ బాధ్యతలు

ఈకార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, ప్రశాంతి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ ఉన్నారు. టిటిడి ఇఒగా రెండవసారి నియమితులైన అనిల్‌కుమార్‌సింఘాల్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో బుధవారం ఉదయం తిరుపతి అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. నడకదారిలో మధ్యమధ్యలో ఆయనను గుర్తుపట్టిన పలువురు భక్తులు పలకరించి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల అనుభవాలను, సూచనలను తీసుకున్నారు. బాధ్యతలు చేపట్టడానికి ముందు నడకదారిలో ఆయన నడచిరావడం విశేషం. గతంలోనూ 1984లో మొదట తిరుమలకు కుటుంబంతో కలసి వచ్చానని, అప్పట్లో స్వామివారి దర్శనం కోసం ఏడుగంటలు ఎదురుచూసి దర్శనం చేసుకున్నానని గుర్తుచేసుకున్నారు. సామాన్యభక్తుడిగా దర్శనం చేసుకున్నపుడు సామాన్యుల బాధలు తెలిశాయని భక్తులతో ముచ్చటించారు.

# తిరుమల సమాచారం

## మంచి నిర్ణయాలతో మెరుగైన సేవలందించాలి

### - టిటిడి ఛైర్మన్ నాయుడును కలిసిన నూతన ఇఒ సింఘాల్



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు మంచి నిర్ణయాలతో పనిచేయాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ,నూతన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌కు సూచించారు. సంస్థ ప్రతిష్ట ఇనుమడింపజేసేలాగా పనితీరు ఉండాలని, మంచి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. భక్తుల సేవలకు పునరంకితంకావాలని ఈ సందర్భంగా నూతన ఇఒ సింఘాల్‌కు సూచించారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎకె సింఘాల్ ఛైర్మన్ బిఆర్‌నాయుడును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో ఇఒను ఛైర్మన్ సత్కరించారు. ఈ సందర్భంగా బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నరేశ్ ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు !

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు పూర్తికావస్తున్నాయి. స్వామివారి వాహనసేవలను విజయవంతం చేయడం, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించే దిశగా పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆలయ మాఢవీధుల్లో, ఆలయం ముందు, వాహనమండపం ప్రాంతాల్లో రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దడం, బారికేడ్లు, గ్యాలరీలు ఏర్పాటు, బ్రహ్మరథం మరమ్మతులు, గొల్లమండపం వద్ద మలయప్పస్వామి చిత్రమాలికకు రంగులు వేయడం వంటి పనులు చేస్తున్నారు. ఆలయం ముందు భక్తులకు రోజువారీగా సేవలపై సమీక్షించుకునేందుకు వీలుగా టిటిడి, విజిలెన్స్, పోలీసుశాఖల శిబిరాలు ఏర్పాటుచేస్తున్నారు. అన్ని విభాగాలను టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఉత్తేజపరిచి పర్యవేక్షిస్తున్నారు. 24వ తేదీ నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలిఘట్టంగా ధ్వజారోహణం జరిగే రోజు సిఎం చంద్రబాబునాయుడు తిరుమలకు వస్తుండటం, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో అదనపు ఆకర్షణలుగా కటౌట్లు, సెట్టింగ్‌లు సిద్ధమవుతున్నాయి.

## 16న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



**తిరుమల,సెప్టెంబర్10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 24నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో 16వతేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు.మంగళవారం ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు పరమపవిత్రంగా, ఒక యజ్ఞంలా నిర్వహిస్తారు. ఆలయంలోపల ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధద్రవ్యాలు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఏడాదిలో నాలుగుదఫాలుగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి ,ఆణివార ఆస్థానం ముందు మంగళవారాలు ఆలయ శుద్ధి జరుగుతుంది. 16వతేదీ మంగళవారం అష్టదళపాదపద్మారాధన సేవరద్దుచేశారు. కాగా 15వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. 16న విఐపి బ్రేక్ రద్దుచేశారు.

## 14నెలల్లో సంస్కరణలతో నాణ్యమైన సేవలు

### - బదలీ అయిన ఇఒ శ్యామలరావు ఉద్వేగం



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో పనిచేసే అవకాశం భాగ్యం కలిగిందని, 14నెలల కాలంలో సంస్కరణలతో అనేక విషయాలపై మెరుగైన సేవలందించేదిశగా చర్యలు తీసుకున్నామని బదలీ అయిన టిటిడి ఇఒ జె.శ్యామలరావు అన్నారు. తనకు విధి నిర్వహణలో అన్ని విధాలా సహకరించిన అధికారులు, ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో లడ్డూప్రసాదాల నాణ్యతలో, అన్నప్రసాదాల రుచినాణ్యతలో సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్వేగభరితంతో తెలిపారు. వచ్చే 25ఏళ్ళపాటు స్వామివారి అన్నప్రసాదం, లడ్డూల నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. చేపట్టిన సంస్కరణలతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తుండటం ఒక అనుభూతిగా మిగిలిపోతుందన్నారు. బదిలీ అయిన శ్యామలరావు బుధవారం ఉదయం కుటుంబంతో కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

## గడువులోపు బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పూర్తి కావాలి

### - టిటిడి నూతన ఇఒ ఎకెసింఘాల్



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు కేవలం రెండు వారాలు మాత్రమే సమయం ఉందని, గడువులోపు అన్ని ఏర్పాట్లు పూర్తికావాలని టిటిడి నూతన ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశించారు.. మెరుగైన ఏర్పాట్లు, పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు.భక్తులకు అందించే సేవలతో బాటు విధానపరమైన నిర్ణయాలలో టిటిడి ఉన్నతాధికారులు, ఉద్యోగులు సమష్టిగా నిర్ణయం తీసుకుని భక్తులకు వేగంగా, నాణ్యమైన సేవలందిద్దామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత విస్తృతపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడుకుంటూ భక్తులకు ఇంకా ఎలాంటి మెరుగైన సేవలందించాలో అందరూ కలసి పనిచేద్దామన్నారు. టిటిడి నూతన ఇఒగా అనిల్‌కుమార్‌సింఘాల్ బుధవారం ఉదయం బాధ్యలు చేపట్టిన తరువాత మధ్యాహ్నం తొలిసారిగా అన్నమయ్యభవనంలో టిటిడిలోని విభాగాధిపతులు అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, అదనపు సివిఎస్ఒ శివకుమార్‌రెడ్డి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, డిప్యూటీ ఇఒలు లోకనాథం,భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఓఎస్‌డి సత్రానాయక్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆయన పరిచయ కార్యక్రమం, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఇఒ సింఘాల్ మాట్లాడుతూ కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత సేవా దృక్పథంతో,బాధ్యతగా సేవలందించాలని అధికారులకు దిశానిర్ధేశం చేశారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పనులు వేగవంతం చేసి పూర్తిచేయాలన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మహిళా అభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ
ప్రకటన
రేఖ సంఖ్య : 34/దత్తత/మిషన్ వాత్సల్య/శ్రీకాకుళం/2014 తేది: 04.09.2025

రొంపవలస కుందన్ అనే బాలుడును శాంతాశర్మాజ్ అనురాగ నిలయం సి.సి.ఐ (బాలుర), శ్రీకాకుళం పట్టణంలో సంరక్షణ కల్పించబడుతుంది. ఈ బాలుడును దుబావు చేయదానికి తగిన సాక్ష్యాధారాలతో బాలుడుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఈ పత్రిక ప్రచురణ నుండి 30 రోజులలోగా దిగువ సంతకముదారుని సంప్రదించవలెనని ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము. లేనిచో ఈ బాలుడును "దత్తతకు చట్టపరంగా అర్హుడుగా" ప్రకటించి దత్తత నిబంధనలు ప్రకారం దత్తత ఇవ్వడం జరుగుతుంది. ఫోన్: 9440814582.



సం/-. జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి, శ్రీ కాకుళం.
DIPR.NO. 17483/CL/ADVT/1/1/2022-23 తేది: 10.09.2025


# అంతర్జాతీయ తెలుగు లఘు చిత్రోత్సవానికి 44 చిత్రాలు ఎంపిక

## - ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్

### - గుంటూరులో 20న లఘుచిత్రాల ప్రదర్శన

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ తెలుగు లఘు చిత్రోత్సవానికి 44 చిత్రాలు ఎంపిక అయినట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ , సంచాలకులు లోహిత్ కుమార్ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ , ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి,విశ్వవ్యాప్తికి అంకితంగా 2026 జనవరి 3 నుండి 5వ తేదీ వరకు అంతర్జాతీయ తెలుగు మహా సభలు నిర్వహిస్తుంది.ఈ క్రమంలో మహాసభల సన్నాహాల్లో భాగంగా తెలుగు భాష వైభవం పై 20 సెప్టెంబర్ 2025 న భారతీయ విద్యా భవన్, గుంటూరు ఆడిటోరియం లో లఘుచిత్ర ప్రదర్శన జరుగుతుంది.ఎంపిక చేసిన లఘుచిత్రాలను ఈ నెల 20 ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శిస్తారు.

తెలుగుతల్లి,సుమధురం,. తెలుగుబాట, విశ్వభాషలందు తెలుగు వెలుగు,తెలుగ వైభవం, తెలుగు మీడియం, తెలుగు లోగిలి, తెలుగు లెస్స, తెలుగు గడ్డ, తప్పిపోయిన తాళం చెవి , పెద్ద బాలశిక్ష , సంపద , మాతృభాషని మరవద్దు, మన తెలుగు భాష,. మళ్ళీ తల్లి ఒళ్ళోకి , మహా ప్రస్థానం, ఆ చంద్ర తారర్కం, వాడుక భాషకు గొడుగు గిడుగు, తెలుగు వెలుగు, ఉనికి, వికటకవి, చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా. మా తెలుగు తల్లికి మల్లెపూదండ, కాసేపు తెలుగులో మాట్లాడుకుందాం, తెలుగు మాట, తెలుగు లెస్స, వెలుగు జిలుగుల తెలుగు, తెలుగు భాష వైభవం, తాతగారి తెలుగు, శ్వాస, ఊట బావి, మ్యూజియంలో తెలుగు తల్లి, మన మాతృభాష,. మళ్ళీపుట్టాలి,. శుభోదయం, మధులిక ,కృతం, .అమ్మ భాష, మహాశయులు మళ్ళీ పుట్టండి, పాడ్ కాస్ట్, అడుగు జాడలు, కనుమరుగు, తెలుగు వారం, తెలుగు మరిమళం, చిత్రాలు ప్రదర్శనకు ఎంపిక అయ్యాయి.

## రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు ఐదుగురు డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు ప్రభుత్వం ఐదుగురు డైరెక్టర్లను నియమించింది. ఈ సంస్థ ఛైర్మన్‌గా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన దేగల ప్రభాకర్‌ను ఇంతకు ముందే నియమించారు. తాజాగా కోనసీమ జిల్లా గన్నవరం నియోజకవర్గానికి చెందిన బాలభారతి మట్టపర్తి, విజయవాడ సెంట్రల్‌కు చెందిన జలకం రాజారావు, ఆత్మకూరు నుంచి కటారి రమణయ్య, కర్నూలుకు చెందిన మనోజ్‌కుమార్ భీమిశెట్టి, మైదుకూరు నియోజకవర్గానికి చెందిన పండిటి మల్హోత్రాలను డైరెక్టర్లను నియమిస్తూ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

### -పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్ అని ఏపీసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ఆమె అన్నారు. హామీలు అమలు చేశామని అప్పుడే సక్సెస్ సభలు జరపడం హాస్యాస్పదమన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగ బిడ్డలు ఉంటే ఒక్కరికైనా 3 వేల నిరుద్యోగ భృతి ఇచ్చారా? అని ప్రశ్నించారు. 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ.. స్థాపించని పరిశ్రమలతో అగ్రిమెంట్లు చేసుకున్నంత మాత్రానా ఉద్యోగాలు ఇచ్చినట్లా ? అని అన్నారు. ఒక్కరికి భృతి ఇవ్వకుండా, ఒక్క ఉద్యోగం రాకుండా సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యిందని ధ్వజమెత్తారు.

18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వందలు ఆర్థిక సహాయం అనేది సూపర్ సిక్స్ హామీ అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లో ఒక్క మహిళకైనా 15 వందలు ఇచ్చారా అని ఆగ్రహించారు.

# చెరువులు.. పల్లె ప్రగతికి ఆధారాలు

## - ట్రిపుల్ ఆర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** చెరువులు పల్లెల ప్రగతికి ఆధారాలని.. నీటి నిల్వ సామర్థం పెంపు, భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పాదకత అన్నదాతల ఆదాయాల పెంపు వంటి బహుళ ప్రయోజనాలకు చెరువులు చిరునామా అని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్ఆర్ఆర్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్ఆర్ఆర్) పథకానికి సంబంధించి జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు, తాగు నీటి అవసరాలను తీర్చే చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా, భూగర్భ జలాల రీఛార్జ్ జరిగేలా ప్రత్యేక పనులు చేపట్టాల్సిన అవసరముందన్నారు. నీటి వనరుల సుస్థిర నిర్వహణకు సామాజిక భాగస్వామ్యంతో పాటు స్వయం సమృద్ధి వ్యవస్థల మద్దతు అవసరమన్నారు. ట్రిపుల్ ఆర్ పథకం కింద తాజాగా మైలవరం, విజయవాడ రూరల్, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని ఎనిమిది చెరువుల అభివృద్ధికి సంబంధించి రూ. 14.19 కోట్లతో పనులను ప్రతిపాదించడం జరిగిందని.. తాజా సమావేశంలో నిపుణులు సూచించిన అంశాల మేరకు ట్రిపుల్ ఆర్ పథకం లక్ష్యాలు నెరవేరేలా డీపీ ఆర్‌లు ఉండే లా చూ డాల న్నా రు. చెరు వు కట్టల పటిష్టీకరణ, సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటుతో పర్యాటకంగా కూడా అభి వృద్ధికి వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, కమిటీ కన్వీనర్ పి.గంగయ్య, కేంద్ర జల సంఘం నుంచి నామినేట్ అయిన డీడీ కె.శంకర్, సైంటిఫిక్ ఆఫీసర్ టి.వెంకటగిరి,

డ్వామా పీడీ ఎ.రాము, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్, గ్రౌండ్ వాటర్ డీడీ ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హస్త కళల ఉత్సవంలో కొండపల్లి మాదిరి బుట్టబొమ్మను పరిశీలిస్తున్న ఆర్.పి. సిసోడియా

## ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయాల కథను చెబుతోంది: ఆర్.పి. సిసోడియా

**విజయవాడ, సెప్టెంబర్ 10 ,ప్రభాతవార్త ప్రతినిధి:** లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీలు భారతీయ జీవన వారసత్వానికి ప్రతిబింబం. మన కళాకారుల అసాధారణ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా, వారికి గుర్తింపు, మార్కెట్లు, ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలను అందిస్తాయి," అని హస్తకళలు, జౌళి శాఖ (పరిశ్రమలు, వాణిజ్యం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా అన్నారు. విజయవాడ మొగల్ రాజపురం అమ్మ కల్యాణ మండపంలో జరుగుతున్న హస్త కళల ఉత్సవాన్ని బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఈ తరహా వేదికలు భారతీయ హస్తకళల అందం, వైవిధ్యాన్ని మాత్రమే కాకుండా కళాకారులను వినియోగదారులు, రూపకర్తలు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేస్తున్నాయని వివరించారు."ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయం, సహనానికి ప్రతీక. ఈ కళలను రాబోయే తరాలకు కాపాడటం, ప్రోత్సహించడం మన అందరి బాధ్యత" అని సిసోడియా పేర్కొన్నారు. లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీ ప్రదర్శన ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నదన్నారు. కొండపల్లి బొమ్మలు, ఎటికొప్పాక బొమ్మలు, చెక్క చిత్తరువులు, తోలుబొమ్మలు, కలంకారి ముద్రణ వంటి ఐదు ప్రధాన కళల్లో పోటీ నిర్వహించామని, బంగారు, వెండి, కాంస్య పతకాలు, రెండు లక్షల యాభై వేల రూపాయల నగదు బహుమతులు అందిస్తున్నామన్నారు.

# మండుటెండలో అనంతపురం సూపర్ సిక్స్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్

## - ఫలించిన అనంత నేతల కృషి - ఆకట్టుకున్న చంద్రబాబు ప్రసంగం - అభిమానులను నిరాశపరిచిన పవన్ కళ్యాణ్, మూడు పార్టీల బలోపేతానికి సభ ప్లస్ పాయింట్

**అనంతపురం, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త బ్యూరో)** భగభగమనే మండుటెండలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పార్టీలు(టిడిపి, జనసేన, బిజెపి) తొలిసారిగా బుధవారం అశేష జనవాహినితో ఉమ్మడిగా అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో సభ అదరహో అనిపించింది. ఒకవైపు మండుటెండలో ఇబ్బంది పడుతూ మరోవైపు తమ నేతల ప్రసంగాన్ని వినేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు ఎంతో ఇక్కట్ల గురయ్యారు. గత వారము, పది రోజుల నుంచి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు సభ విజయవంతం కోసం , జన సమీకరణ కోసం పడిన ప్రయత్నం ఫలించింది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని ప్రసాద్, రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, నారాయణ తదితర రాష్ట్ర నాయకులు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు వెళ్లి కార్యకర్తలు, నాయకులతో ఆయా ఎమ్మెల్యేలతో కలిసి సభ విజయవంతానికి సమాయత్తం చేశారు . అనంతపురం నగరంలో నేతల ఇళ్లకు మంత్రులు తేనీటి విందు స్వీకరిస్తూ అక్కడే సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో విజయవంతం కోసం సమాలోచన చేస్తూ వచ్చారు.. ఆ విధంగా రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నాయకుల, మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానుల ప్రయత్నం ఫలించింది. సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలకు కార్యకర్తలు, నాయకుల నుంచి సభలో మంచి స్పందన లభించింది. సీఎం చంద్రబాబు నాయుడు దాదాపు సభలో గంటసేపు ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రసంగం పదినిమిషాలు కూడా సాగలేదు. పవన్ కళ్యాణ్ క్లుప్తంగా మాట్లాడడం వల్ల జనసేన అభిమానులను నిరాశపరిచినట్లు అయ్యింది. ఎండ వేడిమి ఎక్కువగా ఉండడం వల్లే తమ నేత పవన్ కళ్యాణ్ తక్కువసేపు మాట్లాడారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ కంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఎక్కువసేపు మాట్లాడారు అని చెప్పొచ్చు.. ఏది ఏమైనా సభ సక్సెస్ అయింది. సభ విజయవంతంతో కూటమ పార్టీల నేతలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని సీఎం చంద్రబాబు సభా వేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్తానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా



విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బంపర్ హిట్ అయ్యింది. అని చెప్పొచ్చు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్ లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్ పైకి వెళ్లి పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహ పరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జైసీబీఎన్, పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది.

## ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ అపూర్వ విజయం :రాష్ట్ర బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్

**విజయవాడ, సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ డి ఎ అభ్యర్థి ఉపరాష్ట్రపతి గా సిపి రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించి అపూర్వమైన విజయం నమోదు చేశారని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. ఈ విజయం బిజెపి మరింత బలపడింది అని మాధవ్ అభిప్రాయపడ్డారు.రాహుల్ అబద్దాల కు చెంపపెట్టు గా మాధవ్ అభివర్ణించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఎం పి లు బాసటగా నిలిచి ఉపరాష్ట్రపతి గా సిపి రాధాకృష్ణన్ కు అద్భుత విజయాన్ని అందించారు. ఇప్పటికైనా అబద్ధాలు మానుకోవాలని రాహుల్ కు మాధవ్ హితవు పలికారు తెలుగు భాషకు జీవం పోసిన మహోన్నత వ్యక్తి విశ్వనాథ సత్యనారాయణ ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసి, శ్రీమద్రామాయణ కల్పవృక్షం ద్వారా జ్ఞానపీఠ అవార్డు అందుకున్న తొలి తెలుగు రచయితగా చరిత్ర సృష్టించిన,

పద్మభూషణ పురస్కార గ్రహీత, కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి జయంతిని పురస్కరించుకొని, తెలుగు భాషకు వారు చేసిన ఎనలేని సేవలను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాను.

వార్త

తమ కళ్ళ మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

-ట్రోయ్‌గార్డెన్

# ఈ చావులను ఆపలేరా?

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కదనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. ఇలా యుద్ధంలో అసువులు బాసినా దానికో లక్ష్యం, అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం పోరాటంలో అసువులు బాసిన మన వీరజవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు, అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు, ఒకరోజో, రెండు రోజులో కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇరవైయేళ్లలో తొంభైఆరు లక్షలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైనప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులను తరలిస్తున్న పద్నాలుగు మంది స్కూలు బస్సు డ్రైవర్లు మరో ఇరవైఆరు మంది ఆటోడ్రైవర్లు పూర్తిగా తాకిన మైకంలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. కేవలం మత్తుపదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం వల్ల దేశవ్యాప్తంగా 2022లో పదివేల ప్రమాదాలు చోటుచేసుకోగా వాటిలో నాలుగువేల రెండువందల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హైదరాబాద్ పరిధిలోనే గత యేడాది దాదాపు ఎనభైవేలకుపైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ యేడాది తొలి నాలుగు నెలల్లోనే పదిహేడువేల కేసులకుపైగా పోలీసులు గుర్తించారు. ఇక జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు అంతే లేకుండాపోతున్నది. కొన్ని సందర్భాల్లో కార్ల వేగం నూట ఇరవై కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లో రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయినవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్పైయేళ్లలోపు వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడినోకోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాథవింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వందో, రెండువందల మందో చనిపోతే భూమి ఆకాశం దద్దరిల్లినట్లు కేకలు వేసే మన నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంత పెద్దఎత్తున మరణించిన, మరణిస్తున్నవారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్న హస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు భాస్తుంటే పట్టించుకోకపోవడం మాత్రం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడు, పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోయింది. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా, గత రెండు,మూడు దశాబ్దాలుగా లక్షలాది మంది అసువులు బాసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. నామమాత్రపు జరిమానాలతో శిక్షలతో సరిపెడుతున్నారు. అప్పుడప్పుడు లైసెన్సులు రద్దు చేస్తున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పురాకపోడం చట్టం లోనే లోపం ఉందేమోననిపిస్తున్నది. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో మద్యం సేవించి వాహనాన్ని నడిపి మరణానికి కారణమైతే ఇరవైయేళ్ల వరకు కఠినకారాగార దండన విధి స్తారు. అమెరికా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో పదిహేనేళ్ల దాకా జైలుశిక్ష వేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణ హోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాన్ని నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

ఎప్పుడూ ఒకరికి ఇవ్వడం నేర్చుకో అంతేకాని తీసుకోవడం కాదు. అలాగే ఒకరికి సేవ చేయడం నేర్చుకో. అంతేకాని ఒకరిపైన పెత్తనం చేయడం కాదు.



రామకృష్ణ పరమహంస

పనిచేసేతత్వమూ, పని పట్ల విశ్వాసమూ విజయానికి మూల కారణాలు.



హెన్రీఫోర్డ్

# ప్రజావాక్కు



### భారత్‌ను దూరం చేసుకుంటోంది

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై చేసిన విరుద్ధ వ్యాఖ్యలు మరోసారి ఆయన అవిశ్వసనీయతను స్పష్టంచేశాయి. ఒక రోజు భారతదేశాన్ని అమెరికా కోల్పోయింది అని చెప్పి, మరుసటి రోజు తిరిగి మనం భారత్‌ను కోల్పోలేదు అని చెప్పడం ఆయన రాజకీయ అయోమయానికి నిదర్శనం. మాటల్లో ఒకటి, పనుల్లో ఇంకొకటి ఉండడం అంతర్జాతీయ సంబంధాల్ని గందరగోళానికి గురిచేస్తుంది. భారత్‌పై విధించిన అధిక సుంకాలు, రష్యా చమురు దిగుమతులపై ఒత్తిడి, పాకిస్థాన్‌తో మధ్యవర్తిత్వం చేశానన్న అనవసర వ్యాఖ్యలు ఇవి అన్నీ అంతర్జాతీయ దౌత్యవైఫల్యాలే తప్పవేరేమీ కావు. నోబెల్ శాంతి బహుమతికి మద్దతుఇవ్వలేదన్న అసంతృప్తితో ప్రతీకారం తీర్చుకోవడం ఒకఅగ్రరాజ్యనాయకుడికితగని వ్యవహారం.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### తిన్నింటి వాసాలు లెక్కించేవారు..

వ్యాపారస్థులు భాగస్వాములని తమవద్ద పని చేసేవారిని రాజకీయ పదవుల్లో ఉన్నవారు తమ సహచర మంత్రులని, మిత్రులని చివరికి రక్తసంబంధీకులని ఒక కంటకని పెడుతూ పరిస్థితులని ఎప్పటికప్పుడు గమనిస్తూ చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈ రంగాల్లో నమ్మించి మోసం చేసే వంచకులు, వెన్నుపోటు దారులు ఎక్కువగా ఉంటారు. పైకి మంచి వారిలాగా నమ్మకస్తుల్లాగా నటిస్తారు. సమయం, అవకాశం చక్కగానే తమ కపట బుద్ధిని బయటపెట్టుకుంటారు. ఇలాంటివారి మూలంగా వ్యాపారస్తులుమోసపోతారు. వ్యాపారంలోనష్టపోతారు. రాజకీయ నాయకులు వెన్నుపోట్లకు గురై పదవులను కోల్పోతారు.

- మిథునం, హైదరాబాద్

### కూలీ డబ్బులు చెల్లించాలి

గత మూడు నెలలుగా ఉపాధి హామీకూలీలా డబ్బులు రాక పల్లెల్లో పనిస్తంభించిపోయే పరిస్థితిఉంది. పారదర్శకత పేరుతో రోజుకు రెండు సార్లు ఫోటో కొట్టాలి అని నిబంధన పెట్టిన ప్రభుత్వం పైసలు 15 రోజుల్లో అందించాలి అని చట్టంలో పేర్కొన్న విషయాన్ని మాత్రం మరిచి పోయింది. డబ్బులు 2లేదా 3నెలలకు వేస్తూ కూలీలా పనికి రావాలన్న ఆసక్తికోల్పోయేలా చేస్తుంది. ఉమ్మడి ఆస్తుల కన్నా వ్యక్తిగత ఆస్తుల సృష్టి జరగడం ముఖ్యం.

- భారత అవినాష్, జనగామ

### ఇ.సి నిజాయితీగా పని చేస్తోందా!

మహారాష్ట్ర శాసన సభఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. అదే ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి ఇందుకు పూర్తి విరుద్ధమైన ఫలితాలను చవి చూసింది. ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఎన్నికలు జరిగే సమయానికి మహాయుతి కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత పెల్లుబికింది. ఫిరాయింపు దారులతో ఏర్పడిన మహాయుతి ప్రభుత్వం మంచి పాలన పారదర్శక పాలన అందించటంలో పూర్తిగా విఫలమై విమర్శల పాలయింది. ఓటమి ఖాయమనుకున్నారు. అలాగే పరిస్థితులన్నీ అనుకూలంగా దండి అధికారంలోకి వస్తుందనుకున్న ప్రతిపక్ష కూటమి ఘోర పరాజయం పాలైంది. అలానే 2023 మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో కూడా ఇలానే జరిగింది.

-శాస్త్రి, హైదరాబాద్

### ఇదంతా దేనికోసం..

నాటి రాచరిక రాజకీయంలో రాజు తల తీసినవాడే రాజు. నేటి రాజకీయంలో పరోక్షంగా అల్లర్లు సృష్టించినవాడే నాయకుడు. విధానం మారినా! విధులు ఒకటే. పల్లెల్లో, పట్టణాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడ చూసినా రాజకీయమే. తమ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ చట్టాన్ని చుట్టంలాచేసుకొని మంచివారి ముసుగులో తమకనుకూల నిర్ణయాలతో రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేవారున్నారు. బయటకుమామూలుగా కనబడినా మంచి పనులు చేసిన మంచిమనుషులూ ఉన్నారు. అంతర్జాతీయంలో అల్లర్లు అరాచకాలతో నేపాల్ పార్లమెంటు దహనం. గతంలో బంగ్లాదేశ్‌లో విద్యార్థుల సమ్మెగా మొదలై ఆదేశ ప్రధానినే తరిమారు. ఇక్కడ కూడా అదేవిధానం వాడారు. రష్యా ఉక్రెయిన్‌లు యుద్ధాలతో దద్దరిల్లుతున్నాయి.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### సానుకూల నిర్ణయం అవసరం

ఏపి రాష్ట్రంలో అధికారిక ప్రభుత్వం ఇస్తున్న వివిధ పెన్షన్లలో పిహెచ్ కు చెందిన వారికి ప్రభుత్వం నోటీసులు పంపారు. దానికి సంజాయిషీతో పాటు సదరం విభాగం వారు ఇచ్చిన శాతం సరైనదని వైద్యాధికార్ల ద్వారా ధ్రువపత్రం పంపవచ్చు. పింఛను ఆగిపోవడంవల్ల ప్రతిజిల్లాలో నోటీసులకు బాధ పడి, వారి అనర్హతకుకారణం తెలుసుకునేందుకు జిల్లా కార్యాలకు తరలివచ్చారు. పింఛను మంజూరుకు 40 శాతం కనిష్టం ఐతే వారుఅర్హులే. వీటినిపరిశీలనకువిభాగంద్వారారూఢి పరచవచ్చు.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అవినీతి రహిత సమాజం స్వప్నమా! సాధ్యమా?

**నిజాయితీ, బాధ్యత, పౌర ధర్మం వంటి నైతిక బీజాలను విద్యాలయంలో నాటితే, అవి భవిష్యత్తులో సమగ్ర వ్యక్తిత్వంగా వికసిస్తాయి. అలాతీర్చిదిద్ద బడిన విద్యార్థులే రేపటి సమాజాన్ని నడిపించే నిజాయితీగల పౌరులుగానూ, నిబద్ధత కలిగిన అధికారులుగానూ, దేశానికి సేవచేసే నాయకులుగానూ అవతరిస్తారు. అవినీతి రహిత సమాజం ఒక కలలా కనిపించినా,ఆ కలను నిజం చేయడం అసాధ్యం కాదు. ఈమార్పు ఒకరి కృషితో కాదు, కోట్లాది ప్రజల చైతన్యంతోనే సాధ్యం అవుతుంది. ప్రతి ఓటరులో నిజాయితీ, ప్రతి పౌరుడిలో బాధ్యత ప్రతిఫలించిన క్షణం నుంచే ఆమార్పు ప్రారంభమవుతుంది. అందరం సమైక్యంగా సంకల్పించి ముందడుగు వేసినప్పుడే అవినీతిరహిత భారతం దూరపు కలలా కాకుండా సాకారమైన వాస్తవంలా నిలుస్తుంది. ప్రతిఒక్కరూ తమ పరిధిలో చిన్నచిన్న అడుగులు వేస్తూ అవినీతిరహిత ఆలోచనతో ముందుకుసాగితే, ఆ చిన్నచిన్న అడుగులే ఒక మహా విప్లవానికి నాందిఅవుతాయి. రాబోయే తరాలకు నైతికతతో కూడిన సమాజాన్ని, సువరిపాలనను అందించగలిగితే, వారు ప్రశాంతంగా గర్వంగా జీవించే అవకాశాన్ని పొందుతారు.**

ననుబోలు రాజశేఖర్

భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గుర్తింపు పొందింది. కానీ ప్రజాస్వామ్యం అంటే కేవలం ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటు వేసుకోవడమే కాదు. పారదర్శకత్వం, న్యాయబద్ధత, అవినీతి రాహిత్యం, ప్రజా సంక్షేమం, సమాజ అభివృద్ధి వంటి లక్ష్యాలతో ప్రభుత్వాలు పరిపాలన జరపడం అనే లోతైన అర్థం ప్రజాస్వామ్యంలో దాగి ఉంది. ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలు నియమ నిబంధనలకు కట్టుబడి నిజాయితీతో విధులు నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్యం మూల సిద్ధాంతాన్ని ప్రభుత్వాలు పాటించినట్లు అవుతుంది. అయితే, దశాబ్దాలుగా మారుతూ వస్తున్న ప్రభుత్వాలు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న వ్యవస్థలు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయన్న వార్తలను వింటున్నాం, దృశ్యాలను కూడా చూస్తున్నాం. ఇది ఒక కఠినమైన వాస్తవం. అందుకే ఈ రాజకీయ సామాజిక పరిస్థితులను పరిశీలిస్తుంటే, దశాబ్దాలుగా ఒక ప్రశ్న మాత్రం మనసును తాకకుండా ఉండదు. అదేమిటంటే, అవినీతిరహిత పరిపాలన నిజంగా ఎప్పటికైనా సాధ్యమవుతుందా? లేక అది ప్రజాస్వామ్యపు శాశ్వత కలగానే మిగిలిపోతుందా? ఎన్నికలు జరిగే తీరే అవినీతికి మూలమా? ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ముఖ్యమైన భాగం. కానీ నేటి వాస్తవంలో, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసే రాజకీయ నాయకులకు ఆ వందల కోట్ల డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? ఆ డబ్బు వారు అవినీతిరహిత మార్గంలో సంపాదించిందేనా?, గెలిచిన తర్వాత ఆ డబ్బును తిరిగి సంపాదించుకునేందుకు అవినీతి మార్గాలను ఆశ్రయించకుండా ఉంటారా?అనేప్రశ్నలు మన ముందుకు వస్తూనే ఉంటాయి. ఈ ప్రశ్నలన్నింటికీ నిష్పక్షపాతంగా సమాధానాలు వెతికితే, అవినీతికి మూలం ఎక్కడుందో మనకు స్పష్టమవుతుంది. వందల కోట్లను ఖర్చు పెడితే గాని గెలవని పరిస్థితులు ఏర్పడుతున్న ఈ రాజకీయ వ్యవస్థలో, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా ఒక విధంగా బాధితులే అని చెప్పవచ్చు. అవినీతి సంపదకి పునాది ఎన్నికల ఖర్చేనా? ఒక వ్యక్తి తన వృత్తిలో నిజాయితీగా కష్టపడి సంపాదించగలిగేది పరిమిత సంఖ్యలో లక్షలు, లేదా కోట్లు మాత్రమే. కానీ రాజకీయాల్లో మాత్రం ఐదు సంవత్సరాల పరిమిత కాలంలోనే వందల, వేల కోట్లను సంపాదించడం సాధారణ విషయం అయిపోయింది. జీవితాంతం కష్టపడినా ఒక మనిషి సంపాదించలేనన్ని కోట్లు,రాజకీయాల్లో ఐదేళ్లలో ఎలా సాధ్యం? దానికి ప్రధాన కారణం ఎన్నికల వ్యవస్థ. మళ్లీ గెలవాలంటే వందల కోట్లు ఖర్చు పెట్టాల్సిందే. ఆ ఖర్చును తిరిగి సంపాదించాలనే రాజకీయనాయకుల లక్ష్యం వలన, ప్రభుత్వ వ్యవస్థలతో పాటు అనేక ప్రైవేటు వ్యవస్థలు కూడా ఈ అవినీతిచక్రంలో భాగస్వాములు అవుతున్నాయి. అంతేకాదు, వందల కోట్ల సంపాదనకు అనేక అవినీతిపరుల, సంఘవిద్రోహశక్తుల సహకారం అవసరం అవుతుంది. అందుకే వారిని పెంచిపోషించే పరిస్థితి రాజకీయ నేతలకు తప్పనిసరి అవుతోంది. ఈ విధంగా ఎన్నికల్లో



ఖర్చు చేసిన వందల కోట్లు తిరిగి సంపాదించాలనే రాజకీయ నాయకుల కోరికే, అన్ని వ్యవస్థలు అవినీతి మయం కావడానికి అసలు మూలకారణం. కొనడానికి అమ్మడానికి ఓటు ఆట వస్తువా? ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే పరిపాలించే ప్రభుత్వమని అంటారు. కానీ నేటి పరిస్థితుల్లో ఎన్నికల గెలుపుకు వందల కోట్ల రూపాయల స్థూల పెట్టుబడి అవసరమవుతున్నది. ఫలితంగా ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఓట్లు కొనుగోలు చేసే రాజకీయ నాయకులకూ, ఆ డబ్బులు ఆశించి అమ్మేప్రజలకూ మధ్య ఒక ఆటవస్తువుగా మారిపోయింది. ఎన్నికల ముందు రోజు డబ్బు, మద్యం, బహుమతులు పంచడం, వాటిని స్వీకరించడం ఒక వింత సంప్రదాయ పండుగగా మారింది. ఈ అపసంప్రదాయం ఒకవైపు నైతిక విలువలను, సమాజ అభివృద్ధిని దెబ్బతీస్తే, మరోవైపు విద్యావంతులైన నిజాయితీ గల నాయకులు ఎన్నికల రంగంలోకి రావడానికి అడ్డంకిగా మారుతోంది. పారదర్శక పరిపాలన అందించవలసిన నాయకులే అవినీతి సంపదకు ఆశపడితే, సామాన్యుల నుంచి ఉన్నతాధికారుల వరకు వారిని అనుసరించడం సహజం. ప్రజలకు మార్గదర్శకులై చైతన్య పరచాల్సిన నాయకులే అవినీతి చేస్తే, సమాజం-దేశం అవినీతి రహితంగా ఎలా ఉంటుంది? అవినీతి సర్వసాధారణ భావనగా మారుతుందా? మెల్లిగా అవినీతి పెద్ద నేరం కాదులే, మనమే కాదు అందరూ చేస్తున్నారు అనే అభిప్రాయం సమాజంలో బలపడుతున్న తరుణంలో, అవినీతి రహిత సమాజం సాధ్యమా? అనే సందేహం కలుగుతుంది. ఇది పూర్తిగా అసాధ్యం కాదు, కానీ చాలా కష్టసాధ్యమైనలక్ష్యం. అవినీతి రహిత పాలన సాధించాలంటే ముందుగాప్రజల్లో డబ్బుకు ఓటు వేయకూడదనే అవగాహన పెరగాలి. అలాగే ప్రజలందరూ మేము ఓటుకు నోటుతీసుకోము అనేస్వచ్ఛంద ప్రతిజ్ఞ చేసుకోవాలి. రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ఖర్చుల లెక్కల్లో పారదర్శకత చూపాలి. అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే న్యాయవ్యవస్థ ఉండాలి. ఈ విధానాలు ఇప్పటికే ఉన్నప్పటికీ వాటిని కఠినంగా అమలు చేసే నిబద్ధతను ఎన్నికల నిర్వహణ సంస్థలు, అవినీతిని అరికట్టే సంస్థలు, న్యాయస్థానాలు తీసుకోవాలి. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యావ్యవస్థ పాత్ర ఏమిటి? అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యావ్యవస్థే మూల స్తంభం అని చెప్పడం అతిశయోక్తి కాదు. చిన్ననాటి నుంచే విద్యార్థుల మనసుల్లో సత్యం-అసత్యం, నీతి-అవినీతి మధ్య తేడాను బోధించినప్పుడు, వారు విలువలతో నిండిన వ్యక్తులుగా ఎదుగుతారు. నిజాయితీ, బాధ్యత, పౌర ధర్మం వంటి నైతిక బీజాలను విద్యాలయంలో నాటితే, అవి భవిష్యత్తులో సమగ్ర వ్యక్తిత్వంగా వికసిస్తాయి. అలాతీర్చిదిద్ద బడిన విద్యార్థులే రేపటి సమాజాన్ని నడిపించే నిజాయితీ గల పౌరులుగానూ, నిబద్ధత కలిగిన అధికారులుగానూ, దేశానికి సేవచేసే నాయకులుగానూ అవతరిస్తారు. అవినీతి రహిత సమాజం ఒక కలలా కనిపించినా, ఆ కలను నిజం చేయడం అసాధ్యం కాదు. ఈమార్పు ఒకరి కృషితో కాదు, కోట్లాది ప్రజల చైతన్యంతోనే సాధ్యం అవుతుంది. ప్రతి ఓటరులో నిజాయితీ, ప్రతి పౌరుడిలో బాధ్యత ప్రతిఫలించిన క్షణం నుంచే ఆ మార్పు ప్రారంభమవుతుంది. అందరం సమైక్యంగా సంకల్పించి ముందడుగు వేసినప్పుడే అవినీతి రహిత భారతం దూరపు కలలా కాకుండా సాకారమైనవాస్తవంలా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో చిన్న చిన్న అడుగులు వేస్తూ అవినీతిరహిత ఆలోచనతో ముందుకు సాగితే, ఆ చిన్నచిన్న అడుగులే ఒక మహా విప్లవానికి నాంది అవుతాయి. రాబోయే తరాలకు నైతికతతో కూడిన సమాజాన్ని,సువరిపాలనను అందించగలిగితే, వారు ప్రశాంతంగా గర్వంగా జీవించే అవకాశాన్ని పొందుతారు. అదే మనం కలిసికట్టుగా నిర్మించాల్సిన నిజమైన భవిష్యత్తు. ●

# శ్లాబ్‌ల కుదింపు మధ్యతరగతికి ఉపశమనమేనా!



డాక్టర్ తిరునహరి శేషు

పరోక్ష పన్నుల వ్యవస్థలో పారదర్శకతను పెంచటానికి, పన్నుఎగవేతదారులను నియంత్రించడానికి వస్తువులు, సేవలు, అమ్మకాలు, వినియోగంపై విధించే ఒక సమగ్రమైన ఏకీకృత అమ్మకం పన్నుని 101 వ రాజ్యాంగ సవరణ ద్వారా జూలై 1, 2015 నుండి భారత ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. జి ఎస్ టి లాంటి పన్నుల వ్యవస్థ అమలులోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల విస్తృతి పెరగటంతో పాటు ప్రభుత్వ ఆదాయం వేల కోట్ల రూపాయల నుండి లక్షల కోట్ల రూపాయలకి పెరిగినది. ప్రస్తుతం ప్రతినెల జిఎస్‌టి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రెండు లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనే విషయాన్ని గమనించాలి. జిఎస్‌టి లాంటి ఏకీకృత పన్నుల వ్యవస్థ అమలలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల కంటే లక్షల కోట్ల రూపాయల ఆదాయం పెంచుకోవటం ద్వారా ప్రభుత్వాలకే ఎక్కువ మేలు జరిగిందనే విమర్శలు కూడా వినపడినాయి. 5, 12, 18, 28 స్లాబ్‌లతో ప్రారంభమైన జిఎస్‌టి పన్నుల వ్యవస్థని 5,18 స్లాబ్‌లకే పరిమితం చేసి 12, 28 స్లాబ్‌లను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిఎస్‌టిని రెండు స్లాబ్‌లకే కుదించాలనే నిర్ణయం వలన సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలకి మేలు జరుగుతుందని, 175 రకాల వస్తు, సేవల ధరలు తగ్గుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెబుతున్నారు. చపాతి, పిజ్జా బ్రెడ్, చనా, పరోటా, పన్నీరు లాంటి నిత్యావసర వస్తువుల పైన నోట్‌బుక్స్, పెన్సిల్స్ జీవిత బీమా, వ్యక్తిగత ఆరోగ్య భీమా లాంటి వస్తువులు, సేవలపై జీరో జిఎస్‌టి వలన సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకి ఉపశమనం కలుగుతుంది. వెన్న, నెయ్యి, చెప్పులు,సైకిళ్లు, కాఫీ, హ్యాండీ క్రాఫ్ట్స్, కార్పెట్స్, డయాబెటిక్ ఫుడ్, డయాగ్నస్టిక్ కిట్స్ లాంటి 99 శాతం వస్తువులను 12 శాతం స్లాబ్ నుండి ఐదు శాతం స్లాబ్‌కి మార్చటం వలన అనేక రకాల వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయి. హెయిర్ ఆయిల్, టూత్‌పేస్ట్, టూత్ బ్రష్, షాంపూ, చాక్లెట్స్, ఐస్ క్రీమ్స్, సేవింగ్ క్రీమ్, లాంటి వస్తువుల ధరలు డీజిల్





కార్లు, త్రీ వీలర్స్, మోటార్ సైకిళ్లు లాంటి వాహనాల ధరలు టీవీలు, ఏసీలు,వాషింగ్ మిషన్ లాంటి గృహోపకరణాల ధరలు ట్రాక్టర్ విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, సాగు యంత్రాలు లాంటి రైతాంగం ఉపయోగించే పరికరాల ధరలు కూడా తగ్గనున్నాయి. జీఎస్‌టి స్లాబ్‌ల కుదింపు వలన ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడకుండా జాగ్రత్తలు తీసుకునే క్రమంలో ప్రత్యేక వస్తువులు, లాప్ సైడెడ్ ప్రొడక్షన్, విలాస వస్తువులైన ఖరీదైన వాహనాలు, సిగరెట్స్, సిగార్, కూల్ డ్రింక్స్, టొబాకో, పాన్ మసాలా, కేఫినేటెడ్ బివరేజస్ లాంటి వస్తువులపై 40శాతం జిఎస్‌టి పన్నుని ప్రతిపాదించారు. అన్ని రకాల వస్తు, సేవల పైన జిఎస్‌టి వేయటం వలన ఉత్పన్నమైన పన్నుల భారం నుండి ఉపశమనం కలిగించాలని గతంలో వినియోగదారులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోని ప్రభుత్వం వినియోగదారులపై మరింత పన్ను భారాన్ని మోపిందే కానీ ఎప్పుడూ తగ్గించలేదు. కానీ హఠాత్తుగా ప్రభుత్వం ఇప్పుడే ఎందుకు జిఎస్‌టి స్లాబ్‌లను తగ్గించింది అనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. భారతదేశ ఎగుమతులపై ట్రంప్50శాతం సుంకాలు విధించటం వలన విదేశీ ఎగుమతులు, వినియోగం తగ్గే ప్రమాదం ఏర్పడింది. కాబట్టి ఈసమస్య నుండి బయటపడటానికి స్వదేశీ వినియోగాన్ని, డిమాండ్‌ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి స్లాబ్‌లను కుదించడమే కాదు కొన్ని వస్తువులను జిఎస్‌టి పరిధి నుండి కూడా మినహాయించిందని చెప్పాలి. జిఎస్‌టి లోని రెండు స్లాబ్‌లను రద్దు చేయటం వలన దరిదాపు కేంద్ర ప్రభుత్వానికి నెలకి 48 వేల కోట్ల రూపాయల పన్ను ఆదాయం తగ్గుతుంది. అంటే వినియోగదారుల వద్ద ప్రోగు పడిపోయిన ఆ ఆదాయంతో వినియోగం పెంచాలని ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తుంది. మారిన అభివృద్ధి వ్యూహంలో భాగంగా ఒకనాడు పొదుపులను ప్రోత్సహించిన ప్రభుత్వాలు నేడువినియోగాన్నిప్రోత్సహిస్తున్నాయి కాబట్టి ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాల వలన ఎదురయ్యే సమస్యలను అధిగమించటం దేశీయ వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం జిఎస్‌టి స్లాబ్‌లను కుదించిందనే అభిప్రాయాలు కలుగుతున్నాయి. ఏది ఏమైనా జిఎస్‌టిస్లాబ్‌లను కుదించాలనే ప్రభుత్వ నిర్ణయం వలన వినియోగదారులపై పన్ను భారం తగ్గటమే కాదు ధరలు తగ్గి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి వస్తు, సేవల డిమాండ్ కూడా పెరిగి తద్వారా పెట్టుబడులు పెరుగుతాయని ట్రంప్ ప్రతీకార సుంకాల వలన ఉత్పన్నమయ్యే సమస్యలను అధిగమించవచ్చని ప్రభుత్వం ఆశిస్తుంది. ●

# హైడ్రోజన్ రైలుకు గ్రీన్ సిగ్నల్ వచ్చేనా?


డి జె మోహన రావు

భారత రైల్వే వ్యవస్థలో త్వరలో ఒక విప్లవాత్మక మార్పు రాబోతోంది. మొదట బొగ్గుతో నడిచే ఆవిరి ఇంజిన్ల స్థానంలో డీజిల్ లోకోమోటివ్‌లు వచ్చాయి. ఆపై పెరుగుతున్న ఇంధన ఖర్చుల వల్ల విద్యుదీకరణకు ప్రాధాన్యత పెరిగింది. ఇప్పుడు, గ్రీన్ ఎనర్జీ వైపు దృష్టి సారించి హైడ్రోజన్ రైళ్ల శకానికి నాంది పలకబోతోంది. ఈమార్పు కేవలం సాంకేతిక పురోగతిని మాత్రమే కాకుండా, దేశస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను కూడా ప్రతిబింబిస్తుంది. ఈ దిశగా మన దేశం తన మొదటి హైడ్రోజన్ రైలును ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. దేశ మొదటి హైడ్రోజన్ శక్తితో నడిచే కోచ్ (డ్రైవింగ్ పవర్ కార్) చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో విజయవంతంగా పరీక్షించబడింది. ఈ రైళ్లు దేశవ్యాప్తంగా విద్యుత్ సౌకర్యం లేని కొండమార్గాల్లో నడపడానికి ఉద్దేశించబడ్డాయి. పర్యావరణ అనుకూల రవాణా దిశగా ఇది ఒక చరిత్రాత్మక అడుగు. 2030నాటికి నికర సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించాలనే దేశ లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన భాగం. ఇది కేవలం ఒక సాంకేతిక పురోగతి మాత్రమే కాదు, భవిష్యత్తుకు శక్తినిచ్చే భారత విధానంలో ఓ మౌలిక మార్పు. 'రైల్వేస్ కోసం హైడ్రోజన్' అనే పేరుతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ దేశంలో విస్తారమైన రైల్వే వ్యవస్థను మార్చడానికి సిద్ధంగా ఉంది. హర్యానాలో జరిపిన ఒక పైలట్ ప్రాజెక్ట్‌తో ప్రారంభించి, పర్యావరణ అనుకూల ప్రయాణానికి ఇది కొత్త మార్గాన్ని వేసింది. ఈ క్రమంలో హైడ్రోజన్ శక్తితో నడిచే రైళ్లను ఉపయోగించే ఐదవ దేశంగా భారతదేశం జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాల సరసన చేరనుంది. హైడ్రోజన్ రైలు ఆధునిక ఇంజనీరింగ్ అద్భుతం. 'కొరాడియా ఐలింట్' అనేది హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రయాణీకుల రైలు. సాంప్రదాయ రైళ్లకు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. డీజిల్ ఇంజిన్లు ఇంధనం మండించి శక్తిని ఉత్పత్తి చేస్తే, హైడ్రోజన్ రైళ్లు ఫ్యూయల్ సెల్‌లో జరిగే విద్యుత్ రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియలో హైడ్రోజన్ వాయువు, గాలిలోని ఆమ్లజనితో కలిసి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్ రైలు మోటార్లను నడిపిస్తుంది. ఫలితంగా కేవలం నీరు, వేడి మాత్రమే బయటకు వెలువడుతాయి. ఇందులో వాయు కాలుష్యం లేకపోవడం వల్ల ఇది పర్యావరణానికి అత్యంత అనుకూలం. కార్బన్ డై ఆక్సైడ్‌కు బదులుగా నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తుంది. ఇది మొదట జర్మనీలో సెప్టెంబర్ 2022లో




ప్రవేశపెట్టబడింది. నేడు జపాన్, ఫ్రాన్స్ వంటి అనేక దేశాలు ఈ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఆ జాబితాలో తన ముద్ర వేసుకోబోతోంది. మన దేశం రూపొందిస్తున్న రైలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు. 1200 హార్స్‌పవర్ శక్తితో గంటకు 110 కి.మీ వేగంతో 2,600మందికిపైగా ప్రయాణికులను తీసుకెళ్ళగలదు. యూరప్‌లో నడుస్తున్న రైళ్ల శక్తి 600 నుండి 800 హార్స్‌పవర్ వరకు మాత్రమే ఉండగా మన రైలు వాటిని మించి నిలుస్తోంది. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, రీసెర్చ్ డిజైన్ అండ్‌స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ సహకారంతో స్వదేశంలోనే అభివృద్ధి చేస్తున్నారు. 'హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్' చొరవ కింద 35 హైడ్రోజన్ శక్తితో నడిచే రైళ్లను మోహరించాలనే భారతీయ రైల్వేల విస్తృత లక్ష్యంలో ఈ హైడ్రోజన్ కోచ్ భాగం. ఒక రైలుకు సుమారు 80 కోట్లు. అలాగే ఒక్కో రూట్‌కు గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అదనంగా 70 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రాజెక్ట్ ఆధునిక తయారీలో భారతదేశ స్వావలంబనను స్పష్టంగా చూపిస్తూ మన ఇంజినీరింగ్ సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. భారతీయ రైల్వేలు ఇప్పటికే ఉన్న డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్‌ను హైడ్రోజన్ ఇంధన సెల్‌తో తిరిగి అమర్చడానికి ఒక పైలట్‌ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించాయి. గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుతో సహా ఈ ప్రాజెక్ట్ 111.83 కోట్ల వ్యయంతో అమలు చేయబడుతోంది. ఉత్తర రైల్వేలోని జింద్ సోనిపట్ విభాగంలో నడపడానికి ప్రణాళిక కూడా చేయబడింది. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా కూడా ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, ఇంధన కేంద్రాల ఏర్పాటు వంటి రంగాల్లో కొత్త ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణతో స్థానిక ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుంది. పరిశుభ్రమైన రవాణా వలన నగరాల్లో గాలికాలుష్యం తగ్గి, ప్రజా ఆరోగ్యం మెరుగవుతుంది. ఇది దీర్ఘకాలంలో వైద్యఖర్చులను కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా హైడ్రోజన్ రైళ్లు నిశ్శబ్దంగా ఉంటాయి. ఇది ప్రయాణికులకు సున్నితమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. పర్యావరణ ప్రయోజనాలు స్పష్టంగా ఉన్నప్పటికీ హైడ్రోజన్ రైళ్ల భద్రతపై చర్చలు కొనసాగుతున్నాయి. హైడ్రోజన్ అత్యంత మండే స్వభావం కలది. కానీ, ఆధునిక ఇంజినీరింగ్ దాని ప్రమాదాలను తగ్గించడానికి అనేకభద్రతా లక్షణాలను అనుసంధానించింది. మండే ప్రక్రియకు బదులుగా ఎలక్ట్రోకెమికల్ రియాక్షన్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఫ్యూయల్ సెల్స్ వాడకం ఒక ముఖ్యమైన భద్రతా చర్య. అయినప్పటికీ వివిధ వాతావరణాలలో పూర్తి భద్రతను నిర్ధారించడానికి మరింత పరిశోధన జరుగుతోంది. హైడ్రోజన్ రైళ్ల అతిపెద్ద ప్రతికూలత వాటి అధిక ఉత్పత్తి ఖర్చు. అలాగే హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ,ఇంధనం నింపడానికి భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడి అవసరం. ●

# నేపాల్ హింసలో చిక్కుకున్న భారత్ వాలీబాల్ క్రీడాకారిణి



**ఖాట్మండు, సెప్టెంబరు 10:** నేపాల్‌లో జెన్‌జడ్ నిరసనలు హింసకు దారితీశాయి. పొఖారా ప్రాంతంలోని ఓ హోటల్‌పై కూడా నిరసనకారులు దాడి చేశారు. దాంతో ఆ హోటల్‌లో బస చేస్తున్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ సాయం కోసం అర్థించారు. భారత ప్రభుత్వం తనకు సాయం చేయాలని ఓ వీడియోలో మొరపెట్టు కున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'నా పేరు ఉపాసన గిల్. వాలీబాల్ లీగ్ కోసం నేపాల్‌కు వచ్చాను. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెంట పడ్డారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవు. రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తు న్నాయి. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగల బెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు చాలామంది సాయం కోసం ఎదురుచూస్తున్నారు' అని గిల్ ఆ వీడియోలో ఆవేదనచెందారు. ఇప్పటికే నేపాల్‌లో ఉన్న భారతీ యులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. కాగా నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు.

# డెంగ్యూ కేసులు 76% పెరిగే ముప్పు




## ఎన్.పినాస్ అధ్యయన వేదిక వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మానవాళి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని తాజా అధ్యయనం హెచ్చరించింది. వాతావరణ మార్పుల కారణంగా 2050 నాటికి ఆసియా, అమెరికా ఖండాల్లోని అనేక దేశాల్లో డెంగీ కేసుల సంఖ్య ఏకంగా 76 శాతం వరకు పెరిగే ప్రమాదం ఉందని అమెరికా శాస్త్రవేత్తలు తేల్చారు. వాతావరణ మార్పులకూ, డెంగీ వ్యాప్తికీ మధ్య ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని ఈ అధ్యయనం స్పష్టంగా చెప్పింది. వాషింగ్టన్, స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాలతో పాటు అమెరికా జాతీయ ఆర్థిక పరిశోధన బ్యూరోకు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేపట్టారు. వారి విశ్లేషణ ప్రకారం, ఇది కేవలం భవిష్యత్తు ముప్పు మాత్రమే కాదు. ఇప్పటికే 1995 నుంచి 2014 మధ్యకాలంలో నమోదైన డెంగీ కేసుల్లో 18 శాతం పెరుగుదలకు వాతావరణ మార్పులే కారణమని తేలింది. దీనివల్ల ఏటా సగటున 46 లక్షల మంది అదనంగా డెంగీ బారిన పడుతున్నారని అంచనా వేశారు. డెంగీ వైరస్‌ను వ్యాపింపజేసే దోమలు వృద్ధి చెందడానికి, వ్యాధి వ్యాప్తికి సుమారు 27.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అత్యంత అనుకూలంగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. ప్రస్తుతం చల్లగా ఉన్న ప్రాంతాలు వేడెక్కుతున్న కొద్దీ అక్కడ డెంగీ వ్యాప్తి ఒక్కసారిగా పెరిగే ప్రమాదం ఉంది. మెక్సికో, పెరూ, బ్రెజిల్ వంటి దేశాల్లోని అధిక జనాభా కలిగిన చల్లని ప్రాంతాల్లో కేసుల సంఖ్య భారీగా పెరగవచ్చని అంచనా వేశారు. ఉష్ణోగ్రత ప్రభావం మేం ఊహించిన దానికంటే చాలా ఎక్కువగా ఉంది. ఉష్ణోగ్రతలో చిన్న మార్పు కూడా డెంగీ వ్యాప్తిపై పెద్ద ప్రభావాన్ని చూపుతుంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని మనం ఇప్పటికే చూస్తున్నామని శాస్త్రవేత్తల బృందానికి నేతృత్వం వహించిన వాషింగ్టన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరిస్సా చైల్డ్స్ తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల స్థాయిని బట్టి 2050 నాటికి డెంగీ కేసులు 49 నుంచి 76 శాతం వరకు పెరగవచ్చని ఈ అధ్యయనం హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో కేసుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం కూడా ఉందని, దీనివల్ల దాదాపు 26 కోట్ల మంది ప్రజలు ప్రమాదంలో పడతారని పేర్కొంది. వాతావరణ మార్పులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం, దోమల నియంత్రణ, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, కొత్త డెంగీ వ్యాక్సిన్లను అందుబాటులోకి తేవడం వంటి చర్యల ద్వారా ఈ ముప్పును తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ అధ్యయన వివరాలు ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.



## విశ్రాంతి లేకుండా ఎన్నికల కోసం పనిచేయాలి

### పార్టీ కేడర్‌తో సిఎం స్టాలిన్

**చెన్నై, సెప్టెంబరు 10:** అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేవరకూ 'విశ్రాంతి' అనే మాట మరిచి, పార్టీ కోసం ముమ్మరంగా ప్రచారం చేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కార్యదర్శులకు డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన పిలుపునిచ్చారు. తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కార్యదర్శులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ పదేళ్ల అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో పాతాళానికి చేరుకున్న ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో ద్రావిడ తరహా డీఎంకే ప్రభుత్వం విజయం సాధించిందని, గడిచిన నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 11.19 శాతానికి పెరిగిందని, రాష్ట్రాన్ని పారిశ్రామికపరంగా అభివృద్ధి చేసే దిశగా ఇటీవల తాను జరిపిన జర్మనీ, ఇంగ్లండ్ దేశాల పర్యటలో భారీగా పారిశ్రామిక పెట్టుబడులను సమీకరించానని చెప్పారు. విదేశీ పర్యటనలో రూ.15,516 కోట్ల పెట్టుబడులు సమీకరించడంతో పర్యటన 'సూపర్ హిట్' అయ్యిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ట్రిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యాన్ని త్వరగా చేరుకోవాలంటే పెట్టుబడుల సమీకరణ, విదేశీ పర్యటనలు చాలవని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగానే జూలై 3న 'ఏకతాటిపై తమిళనాడు' అనే ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ జిల్లా కార్యదర్శులు, నగర, పట్టణ శాఖ కార్యదర్శులే కాకుండా పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ ఇన్‌ఛార్జులు 'విశ్రాంతి' అనే మాటే మరచిపోవాలని, నిద్రాహారాలు కూడా పట్టించుకోకుండా పార్టీ అభ్యర్థులు, కూటమి అభ్యర్థుల విజయం కోసం తీవ్రంగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 15న అన్నాదురై జయంతి సందర్భంగా 68 వేల పోలింగ్ కేంద్రాల ఇన్‌ఛార్జులు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, కూటమి అభ్యర్థుల విజయానికి పాటుపడతామని శపథం చేయాలన్నారు. అన్నాదురై జయంతి వేడుకలు తర్వాత సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

# మీడియా మీట్‌లోనే కుప్పకూలిన ఆరోగ్యమంత్రి

**స్టాక్‌హోమ్, సెప్టెంబరు 10:** స్వీడన్ కొత్త ఆరోగ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎలిసబెత్ లాన్ ఆ పదవిలో చేరిన కొద్ది గంటల్లోనే అనారోగ్యానికి గురయ్యారు. ముఖ్యంగా మీడియా సమావేశంలో స్టేజ్ మీదే కుప్పకూలిపోయారు. 48 ఏళ్ల వయస్సు కల్గిన ఆమె స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్, క్రిస్టియన్ డెమోక్రాట్స్ పార్టీ నాయకురాలు ఎబ్బా బుష్‌తో కలిసి పాత్రికేయుల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ముఖ్యంగా ఆ వీడియోల్లో లాన్ ఒక అధికారి మాట్లాడుతున్న మాటలను శ్రద్ధగా వింటూ ఒక్కసారిగా ముందుకు పడిపోయారు. తన ముందుకు మైక్ స్టాండ్ ఉండగా దాని మీద నుంచే కింద పడ్డారు. ఈ విషయం గుర్తించిన ఎబ్బా బుష్ వెంటనే లాన్ వద్దకు పరుగెత్తి ఆమెను వెనక్కి తిప్పడానికి సహాయం చేశారు. ఆలోపే ఇతర అధికారులు, పాత్రికేయులు ఆమె చుట్టూ చేరి సహాయం అందించడానికి ప్రయత్నించారు. కానీ అప్పటికే లాన్ స్పృహ కోల్పోయి ఉండగా వెంటనే సిబ్బంది అమె ముఖంపై నీళ్లు చల్లారు. ఆ తర్వాత కాసేపటికే ఆమెకు స్పృహ రాగా తనకేమీ కాలేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ఘటన జరిగిన కాసేపటికే ఎలిసబెత్ లాన్ తిరిగి మీడియా సమావేశానికి వచ్చారు. తనకేమీ కాలేదని, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గినప్పుడు తనకిలా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే కళ్లు తిరిగి పడిపోవడం వల్ల తనకు ఎలాంటి గాయాలు కూడా కాలేదని ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నాని స్పష్టం చేశారు. ప్రశ్నలుసమాధానాల సెషన్‌ను కూడా రద్దు చేశారు. మాజీ మంత్రి అక్కో అంకర్‌బెర్గ్ జోహాన్సన్ రాజీనామా చేయగా లాన్ ఆరోగ్య మంత్రిగా నియమితులు అయ్యారు. జోహాన్సన్ మూడు సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. 1986లో స్వీడిష్ క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీతో తన వృత్తిని ప్రారంభించారు. ఎలిసబెత్ లాన్ క్రిస్టియన్ డెమోక్రాట్స్ పార్టీలో చాలా కాలం నుంచి సభ్యురాలిగా ఉన్నారు. ఆమె ఇంతకు ముందు 2019 నుంచి గోటెన్‌బర్గ్‌లో మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. అలాగే ఆమె శాంతి, అభివృద్ధి అధ్యయనాలు, రాజకీయ శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ చేశారు. అంతేకాకుండా ఆమె



క్యాబినెట్ ఆఫీస్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా కూడా పని చేసి..ఆరోగ్య సంరక్షణ బాధ్యత విచారణలో పాల్గొన్నారు. ఈ సంఘటనలు ప్రజారోగ్య సంరక్షణపై, అలాగే ప్రజా నాయకుల ఒత్తిడితో కూడిన పని వాతావరణంపై చర్చకు దారితీస్తున్నాయి.

ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజా నాయకులకు పని ఒత్తిడి తగ్గించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రభుత్వాలు మరింత శ్రద్ధ వహించాలని అంటున్నారు.

# భారత్, చైనాలపై 100% సుంకాలు వేయండి

## ఇయూ దేశాలపై ట్రంప్ ఒత్తిడి



**వాషింగ్టన్, సెప్టెంబరు 10:** భారత్, చైనాలపై నూరుశాతంసుంకాలు విధించాలని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ యూరోపియన్ కూటమి దేశాలను డిమాండ్‌చేస్తున్నారు. దీనివల్ల రష్యా ఉక్రైన్‌పై చేస్తున్న యుద్ధాన్ని నివారించగలుగుతామని చెపుతున్నారు. ఈ రెండుదేశాల దిగుమతులపై 100శాతం సుంకాలు వేయాలని ఈయూను కోరారు. రష్యాపై ఆంక్షలు విదించే అంశానికి సంబంధించి సీనియర్ అమెరికన్ ఈయూ అధికారులు వాషింగ్టన్‌లో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఈయూ అధికారులతో ట్రంప్ కాన్ఫరెన్స్ కాల్‌లో మాట్లాడి రష్యాపై ఆర్థిక ఒత్తిడి తెచ్చేందుకు భారత్, రష్యాలపై 100శాతం సుంకాలు వేయాలని కోరారు. చమురు కొనుగోలు చేయడం నిలిపివేస్తామనేవరకూ ఈ ట్యారిఫ్‌లను కొనసాగించాలన్నారు. మేం ఇలాచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ యూరోపియన్ భాగస్వాములతోకలిసి ముందుకు వస్తేనే దీన్ని అమలుచేయగలుగుతామని యుఎస్ అధికారి ఒకరు అన్నారు. అమెరికా సూచనలు అమలుచేసేందుకు తాము సిద్ధమేనని ఈయూ అధికారులు చెప్పినట్లు అమెరికా అధికారులు ప్రస్తావిస్తున్నారు. ఉక్రెయిన్‌లో సత్వరమే శాంతిని నెలకొల్పాలనిఈయూ కూడా భావిస్తోందని, ఈక్రమంలో రష్యాపై ఒత్తిడి అనివార్యమని ట్రంప్ అన్నారు. అయితే భారత్ చైనాలపై ఆంక్షలు విధిస్తే ఎదురయ్యే పరిణామాలపై వారు చర్చలుజరుపుతూన్నరు. రష్యానుంచి చమురు కొనుగోలుచేస్తుండటంపై భారత్, చైనాలపై ట్రంప్ కొన్నిరోజులుగా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్‌పై 50శాతం సుంకాలు విధించారు. ఎస్సీఓ సదస్సుకు భారత ప్రధానిమోడీచైనాలోపర్యటించిన సందర్భంగా చైనా, రష్యా, భారత్ అగ్రనేతల ముచ్చట్లు ట్రంప్‌తో పాటు అమెరికన్లను కూడా కలవరపరిచాయి. భారత్‌తో నెలకొన్న వాణిజ్య అడ్డంకులు తొలగించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలో పోస్టుపెట్టారు. ప్రధానిమోడీతో చర్చించేందుకు తాను ఎదురుచూస్తున్నానని ఆ పోస్టులో పేర్కొన్నారు.

# ఫ్రాన్స్‌లో వెల్లువెత్తిన నిరసనలు

## బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహం




**ప్యారిస్, సెప్టెంబరు 10:** రాజకీయ అనిశ్చితి నెలకొన్న ఫ్రాన్స్‌లో తాజాగా భారీ ఎత్తున నిరసనలు చెల రేగాయి. ఫ్రాన్స్ ప్రభుత్వం తెచ్చిన బడ్జెట్ ప్రతిపాద నలను వ్యతిరేకంగా వేలాది మంది నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. బ్లాక్ ఎవ్రీథింగ్ పేరుతో పెద్ద ఎత్తున వీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆర్థిక, రాజకీయ సంక్షోభం, సమాజంలో నెలకొన్న అశాంతి కారణంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా లక్షలాది మంది స్థానికులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పారిస్ సహా ప్రధాన నగరాల్లో నిరసనకారులు రోడ్లను దిగ్బంధించారు. వాహనాలకు నిప్పు పెట్టారు. పశ్చిమ నగరమైన రెన్నెస్‌లో నిరసనకారులు ఓ బస్సును తగలబెట్టారు. రంగంలోకి దిగిన అధికారులు ఆందోళనకారులను అడ్డుకునేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటి వరకూ దాదాపు 200 మందిని అరెస్ట్ చేసినట్లు అంతర్గత మంత్రి బ్రూనో రిటైల్లూ ప్రకటించారు. అంతేకాదు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలను మోహరించినట్లు చెప్పారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మరోవైపు ఫ్రాన్స్ నూతన ప్రధానిగా సెబాస్టియన్ లెకోర్నూ నియమితులైన విషయం తెలిసిందే. విశ్వాసపరీక్షలో ప్రధాని బేరో ఓటమిపాలవటంతో రక్షణమంత్రిని కొత్త ప్రధానిగా ఎంపికచేశారు. ఏడాది వ్యవధిలో ఫ్రాన్స్‌లో ప్రధానిగా బాధ్యత చేపట్టిన నాలుగో వ్యక్తిగా లెకోర్నూ నిలిచారు. అంతకుముందు బేరో ప్రతిపాదించిన విశ్వాస పరీక్షలో ఆయనకు వ్యతిరేకంగా 364 ఓట్లు, అనుకూలంగా 194 ఓట్లు వచ్చాయి.

# సహస్ర సీమాదళ్ భద్రతలో నేపాల్ సరిహద్దులు

**డెహ్రాడూన్, సెప్టెంబరు 10:** నేపాల్‌లో చెలరేగుతున్న జన్‌జడ్ నిరసనలను నిశితంగా పరిశీలిస్తున్న భారత్ అప్రమత్తమైంది నేపాల్‌లోని అశాంతిని ఆసరాగా చేసుకుని సంఘ విద్రోహ శక్తులు భారత భూభాగంలోకి ప్రవేశించి, సరిహద్దు రాష్ట్రాల్లో హింసను ప్రేరేపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. నేపాల్ సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పోలీసులతో పాటు సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలను అప్రమత్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షి స్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లోని లఖింపూర్ ఖేరి జిల్లాలోని గౌరిఫంటా సరిహద్దు వద్ద భద్రతా దళాలు పోలీసు పోర్టును ఏర్పాటు చేశారు. నేపాలీ పౌరులను భారత భూభాగంలోకి అనుమ తించడం లేదు. అయితే, పొరుగు దేశంలోని భారతీయుల్ని మాత్రం స్వదేశంలోకి అనుమతిస్తున్నారు. అదేవిధంగా నేపాల్ కూడా భారతీయుల్ని తమ భూభాగంలోకి అనుమతించడం లేదు. సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు మూగబోయాయి.

# సంక్షిప్తంగా..

## సంవత్సరంలో 15 రోజులు మాత్రమే పనిచేసే రైల్వేస్టేషన్



**పాట్నా, సెప్టెంబర్ 10:** భారత్‌లో దాదాపు 7,500 రైల్వే స్టేషన్లు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వీటిలో బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాలో అనుగ్రహ నారాయణ్‌రోడ్ ఘాట్ స్టేషన్ మాత్రం చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇది సంవత్సరంలో 15 రోజులే పని చేస్తుంది. అది కూడా పితృపక్షంలో ప్రజలు తమ పితృదేవతలను పూజించుకోవడానికి కావడం విశేషం. ఈ ఏడాది పితృపక్షం సెప్టెంబర్7న మొదలైంది. దీంతో అనుగ్రహ నారాయణ్‌రోడ్ ఘాట్‌స్టేషన్ సమీపంలోని పున్‌పున్ నదీ తీరంలో రెండు వారాలపాటు పిండ ప్రదానాలు జరగనున్నాయి. పున్‌పున్ నదికి ఆదిగంగ పున్‌పున్ అనే పేరు కూడా ఉంది. ఇది గంగా నది కంటే ప్రాచీనమైందని భావిస్తారు. ఈ 15 రోజులు ఈ ప్రాంతానికి దేశంలోని ప్రజలే కాకుండా విదేశాల నుంచి కూడా తరలివస్తారు. అందుకే ఇక్కడ ఈ నెల 21 వరకు రైళ్లు ఆగుతాయని అధికారులు తెలిపారు.

## పోలెండ్ ఎయిర్‌స్పేస్‌లోకి రష్యా డ్రోన్లు

**వార్సా, సెప్టెంబరు 10:** తమ వైమానిక క్షేత్రంలోకి ఎంటర్ అయిన రష్యా డ్రోన్లను కూల్చివేసినట్లు పోలాండ్ ప్రకటించింది. మంగళవారం రాత్రి సుమారు 19 రష్యా డ్రోన్లు పోలాండ్ ఎయిర్‌స్పేస్‌లోకి ప్రవేశించాయి. అయితే దాంట్లో నాలుగు డ్రోన్లను పోలాండ్ కూల్చినట్లు స్పష్టం అవుతున్నది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత మళ్లీ యుద్ధం చేసేందుకు పోలాండ్‌ను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని ఆ దేశ ప్రధాని డోనాల్డ్ టస్క్ తెలిపారు. పోలాండ్, నాటోకు చెందిన విమానం ద్వారా ఆ డ్రోన్లను కూల్చివేశారు. ఓ నాటో దేశం వైమానిక క్షేత్రంలో రష్యా డ్రోన్లను కూల్చడం ఇదే తొలిసారి. ఏడు డ్రోన్ల శకలాలు, గుర్తు తెలియని వస్తువులను పసికట్టామని పోలాండ్ హోంశాఖ మంత్రి వెల్లడించారు. అయితే నాటో దేశంలోకి కావాలనే డ్రోన్లను ఎంటర్ చేయించారేమో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పోలాండ్ ఎయిర్‌స్పేస్‌లోకి డ్రోన్లు వెళ్లినట్లు వచ్చిన వార్తలను రష్యా దౌత్యవేత్త ఖండించారు. పోలాండ్‌లోని వార్సాకు రావాల్సిన విమానాలను ఆలస్యం చేశారు.

## ఆప్ ఎమ్మెల్యే అరెస్టుపై వెల్లువెత్తిన నిరసన



**శ్రీనగర్, సెప్టెంబరు 10:** దోడాకు చెందిన ఏకైక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ ఆ జిల్లా మేజిస్ట్రేట్ హర్వీందర్ సింగ్ మధ్య వివాదం తలెత్తింది. గ్రామస్తుడికి అద్దె చెల్లించని ఆ ఎమ్మెల్యే ప్రజా దుర్వినియోగానికి పాల్పడ్డారని, అన్‌పార్లమెంటరీ భాష ఉపయోగించారని మేజిస్ట్రేట్ ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్‌పై కఠినమైన ప్రజా భద్రతా చట్టం (పీఎస్ఏ) కింద కేసు నమోదుకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ చట్టం కింద విచారణ లేదా ప్రాసిక్యూషన్ లేకుండా ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రెండేళ్లపాటు జైలులో ఉంచవచ్చు. కాగా, ఆప్ ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ అరెస్ట్‌పై దోడా జిల్లాలో నిరసనలు వెల్లువెత్తాయి. ఆయనను విడుదల చేయాలంటూ ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. జనాన్ని చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ ఘర్షణల్లో ఒక పోలీసు అధికారితో సహా పలువురు గాయపడ్డారు. నిరసనలు మరిన్ని ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో దోడా జిల్లాలో కర్ఫ్యూ వంటి ఆంక్షలు విధించారు.

## సుప్రీంను ఆశ్రయించిన ఉమర్ ఖలీద్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** దేశ రాజధాని ఢిల్లీ లో 2020లో చోటుచేసుకున్న అల్లర్ల కేసు లో నిందితుడిగా ఉన్న ఉమర్ ఖలీద్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఢిల్లీ హైకోర్టు తనకు బెయిల్ నిరాకరించడాన్ని అతను సుప్రీంకోర్టు లో ఛాలెంజ్ చేశాడు. ఢిల్లీ హైకోర్టు ఈ నెల 2న ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితులుగా ఉన్న ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్ సహా 9 మంది బెయిల్ పిటిషన్‌లను తోసిపుచ్చింది. బెయిల్ పిటిషన్‌లు తిరస్కరణకు గురైన వారిలో ఖలీద్, షర్జీల్‌తోపాటు మహ్మద్ సలీమ్ ఖాన్, షిఫా ఉర్ రెహ్మాన్, అథర్ ఖాన్, మీరన్ హైదర్, అబ్దుల్ ఖాలిద్ సైఫీ, గుల్ఫిషా ఫాతిమా, షాదాబ్ అహ్మద్ ఉన్నారు. వారిలో షర్జీల్ ఇమామ్, ఫాతిమా గత వారమే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇప్పుడు ఉమర్ ఖలీద్ సుప్రీంకు వెళ్లాడు. ఢిల్లీ హైకోర్టు తన బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చడాన్ని సవాల్ చేశాడు. 2020 ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీలో సీఏఏ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ ఘటనలో దాదాపు 53 మంది దుర్మరణం పాలయ్యారు.

# కెనడాకంటే జర్మనీ వైపు ఫోకస్ పెంచిన భారతీయ విద్యార్థులు

## వీసా నిబంధనలు కఠినతరం కావడమే కారణం

**టొరంటో, సెప్టెంబరు 10:** దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధమైన అత్యంత నిర్బంధ వీసా విధానాలను కెనడా ప్రస్తుతం అమలు చేస్తోంది. దీంతో 2025 విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు దాదాపు 80 శాతం మంది భారతీయ విద్యార్థుల దరఖాస్తులను తిరస్కరించింది. కెనడా తిరస్కరణలతో ప్రధానంగా ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని దేశాల విద్యార్థులపై ప్రభావం పడింది. దీంతో వారు ఇతర దేశాల్లోని ప్రముఖ యూనివర్సిటీలు, కాలేజీల్లో చేరడం మొదలుపెట్టారు. అక్కడ విదేశీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిగత భద్రత లభిస్తుంది. 2023 నుంచి కెనడా ప్రభుత్వం కఠినమైన స్టూడెంట్ వీసా నిబంధనలు, అడ్మిషన్ విధి విధానాలను అమల్లోకి తెచ్చింది. అయినప్పటికీ ఏటా ఎంతోమంది భారతీయ విద్యార్థులు కెనడా వీసాల కోసం అప్లై చేస్తున్నారు. అక్కడి యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందాలనే లక్ష్యంతో భాషా పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. ఇందుకోసం వివిధ ప్రిపరేషన్ కోర్సులు చేస్తున్నారు. ఈక్రమంలో ఎంతో డబ్బును ఖర్చు చేస్తున్నారు. అయినా కెనడా విద్యాసంస్థల్లో ప్రవేశాలు రాకపోవడంతో ఎంతోమంది భారతీయ విద్యార్థులు ఇతర దేశాల విద్యాసంస్థలను అన్వేషిస్తున్నారు. కెనడా యూనివర్సిటీల్లో చేరాలని భావించే విదేశీ విద్యార్థులు చూపించాల్సిన బ్యాంకు బ్యాలెన్స్ మొత్తాన్ని పెంచారు. ఇప్పుడు భారతీయ విద్యార్థులు ఇందుకోసం ఏకంగా రూ.12.73 లక్షలు చూపించాల్సి వస్తోంది. కఠినమైన భాషా పరీక్షలను సైతం రాయాల్సి వస్తోంది. భారతీయ విద్యార్థులు చదువుకుంటూ, పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకునే మార్గాలపైనా పరిమితులను విధించారు. భారత్, చైనా వంటి దేశాల విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే 'స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్' వ్యవస్థను సైతం కెనడా మూసివేసింది. 2024లో ఉన్నత విద్య కోసం భారతీయ విద్యార్థులు ఆసక్తి చూపిన గమ్యస్థానంగా జర్మనీనిలుస్తోంది. భారతీయ విద్యార్థుల్లో 31శాతం మంది జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసించడానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. కెనడాలో చదవాలని కోరుకునే మనదేశ స్టూడెంట్స్ సంఖ్య రెండేళ్ల వ్యవధిలో 18 శాతం నుంచి 9 శాతానికి తగ్గిపోయింది విదేశీ విద్యార్థుల ట్యూషన్ ఫీజులపైనే ఆధారపడి నడుస్తున్న కెనడాలోని విశ్వవిద్యాలయాలు, కాలేజీల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. కొన్నింటిని పెద్ద యూనివర్సిటీల్లో విలీనం చేస్తున్నారు. ఇంకొన్ని మూసివేత ముప్పును ఎదుర్కొంటున్నాయి. అక్కడి ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. జర్మనీ యూనివర్సిటీలు, కాలేజీలకు సరిపడా ప్రభుత్వ నిధులు అందుతున్నాయి. విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను జర్మనీ సర్కారు ప్రోత్సహిస్తోంది. ఆంగ్ల భాష వచ్చిన భారతీయ విద్యార్థులకు సులభంగా ప్రవేశాలు కల్పిస్తున్నారు.



# 'పిండ ప్రదానం'పైనా బీహార్ ఎన్నికల రాజకీయాలు!

**గయా, సెప్టెంబర్ 10 :** బీహార్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పితృదేవతలకి సమర్పించే పిండ ప్రదానం మీద కూడా రాజకీయాలు నడుస్తున్నాయి. ఇదే అంశాన్ని విమర్శనాస్త్రంగా చేసుకుని బీహార్‌లోని రాష్ట్రీయ జనతా దళ్ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలకు దిగారు. ప్రధాని మోదీ గయాలో తన మాతృమూర్తికి చేయదల్చిన 'పిండ ప్రదానం' కార్యక్రమం మీద లాలూ యాదవ్ విమర్శలు గుప్పించారు. జనతా దళ్‌యునైటెడ్ అధ్యక్షుడు నీతీష్ కుమార్ రాజకీయ జీవితానికి 'పిండ ప్రదానం' చేయడానికి ఉద్దేశించిందంటూ లాలూ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు బీహార్ రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. కాగా, ప్రధాని నరేంద్రమోదీ తన పుట్టిన రోజైన సెప్టెంబర్ 17వ తేదీన తల్లి దివంగత మీరాబెన్‌కి గయాలో పిండప్రదానం చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే లాలూ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక వీడియో షేర్ చేస్తూ, మోదీపై ఓట్ చోరీ ఆరోపణలు చేశారు. గయాలో మోదీ 13,000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, రెండు రైళ్లను జెండా ఊపి ప్రారంభించడం ఓట్ చోరీలో భాగమేనని లాలూ యాదవ్ ఆరోపించారు. మోదీ రాష్ట్రంలో ఎన్నికల ముందు రాజకీయ లబ్ధి పొందేందుకు పలు రకాలుగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తల్లికి గయాలో పిండ ప్రదానం కూడా ఇలాంటిదేనన్నారు.

పిండ ప్రదానం అనే హిందూ సంప్రదాయాన్ని రాజకీయ కోణంలో ఉపయోగించడం ద్వారా మోదీ, బీహార్ లో కొత్త రాజకీయాలు చేస్తున్నారని లాలూ ప్రసాద్ యాదవ్ ఎద్దేవా చేశారు. నితీష్ కుమార్‌ను బీజేపీ, తన నీడలోకి లాగేసుకుందని కూడా లాలూ యాదవ్ అన్నారు.

11-9Pg6exHMNWJQE.qxd:11-9Pg6exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1



# 15 నెలలు -15 వైఫల్యాలు!

## జగన్ చేసిన తప్పులు పునరావృతం : బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్

**ప్రభాతవార్త ప్రతినిధి,పుంగనూరు,సెప్టెంబర్ 10** కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 15 అతిపెద్ద వైఫల్యాలు ఉన్నాయని.. వాటిని కప్పిపుచ్చుకోడానికి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అబద్ధపు సభ నిర్వహించారని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ దుయ్యబట్టారు. బుధవారం ఆయన పుంగనూరులో విలేకరులతో మాట్లాడుతూ అనంతపురంలో కూటమి నిర్వహించిన సభపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ 15 నెలల కూటమి పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేరని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని జగన్ పెనంపై పెడితే, ఈ కూటమి పెనం నుండి పొయ్యిలో పడేసిందని విమర్శించారు. ఈ సభ అబద్ధాలతో కూడిన సెన్స్ డబ్బా సభ అంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. నిరుద్యోగం తీవ్రమైందని, జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదనీ, అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు లెక్కన ఈ 15 నెలల్లో కనీసం 5 లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంది, కానీ కనీసం 50 వేల ఉద్యోగాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. వ్యవసాయ సంక్షోభం ముదిరిపోయిందని, వ్యవసాయం చేసే ఏ రైతు సంతోషముగా లేరని, గడిచిన 15 నెలల్లో అనేక పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మామిడి, కోకో, ఉల్లి, టమాటా రైతులు రోడ్డెక్కిన సంగతి మార్చి పోయారా..? అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారని, లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర సహా, ఎన్నికల ప్రచార సభల్లో కూడా హామీలిచ్చారని, కానీ ఈ 15 నెలల కాలంలో ఎక్కడా ఆ ప్రస్తావన లేక పోగా, బీసీలపై దాడులు జరుగుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కూటమి 15 నెలల పాలనలో 150 మందికి పైగా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగాయని, కర్నూలు జిల్లా మచ్చుమర్రి మొదలుఎన్నో ఘటనల్లో ఇంకా బాధితులకు న్యాయం జరగ లేదని, సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఆడబిడ్డ నిధి కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ అంటే మీరు హామీ ఇచ్చినట్టు ఆరు పథకాలు అమలు చేయాలనీ, నాలుగు మాత్రమే అసంపూర్తిగానే చేశారని, మరి సూపర్ హిట్టు అని ఎలా అంటారనిప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 10 లక్షల కోట్లు అప్పులు చేసారంటూ విస్తృతంగా ప్రచారం చేసిన కూటమి, ఈ 15 నెలల కాలంలో లక్షన్నర కోట్లకు పైగా అప్పులు చేశారని, ఇది ఘోరమైన వైఫల్యం కాదాని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఇదిగో పరిశ్రమలు, అదిగో పరిశ్రమలు అంటున్నారనీ, కానీ ఈ 15 నెలల్లో ఒక్కటి కూడా సరైన పరిశ్రమ రాలేదు, పరిశ్రమలు, పెట్టుబడులు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో డిసిఎం పవన్ ఫోటోను తొలగించాలంటూ హైకోర్టులో పిల్ కొట్టేసిన న్యాయస్థానం

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** చట్టబద్ధమైన అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలతో హైకోర్టులో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్) దాఖలైంది. చట్టబద్ధమైన అనుమతి లేకుండా ఇటువంటి చర్యలు జరుగుతున్నాయని ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)లో పేర్కొన్నారు. ఈ పిల్‌ను విజయవాడకు చెందినన్యల్వే విశ్రాంత ఉద్యోగి, వై. కొండలరావు దాఖలు చేశారు. ఆయన తన పిటిషన్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలను ప్రదర్శించడంపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్దిష్ట విధానం రూపొందించలేదని స్పష్టం చేశారు. చిత్రపటాల ప్రదర్శన విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట విధానాన్ని తీసుకొచ్చేంత వరకు పవన్ కల్యాణ్ ఫోటోలను తొలగించేలా ఆదేశించాలని కోరారు. ఈ కేసులో సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, సహాయ కార్యదర్శి, సమాచార, పౌరసంబంధాలశాఖ డైరెక్టర్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కూడా వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవి ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ పిల్‌పై బుధవారం విచారణ జరిపింది. ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సిఎం ఫొటో ఏర్పాటుపై నిషేధం ఎక్కడ ఉంది ? అని ఏపి హైకోర్టు ప్రశ్నించింది. ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్ పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. వాదనల సందర్భంగా.. డిప్యూటీ ముఖ్యమంత్రి ఫొటో ఏర్పాటుపై నిషేధం ఎక్కడ ఉందని ధర్మాసనం ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో పిటిషన్ వేశారని పేర్కొంటూ పిల్‌ను డిస్మిస్ చేసింది. సమాజానికి పనికొచ్చే ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలు చేయాలని కోర్టు సూచించింది.

## దగదర్తి విమానాశ్రయానికి సర్కార్ ఓకే

### - రూ.916కోట్లతో మొదటి దశ పనులకు టెండర్లు

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరులోని దగదర్తి విమానాశ్రయం మొదటి దశ పనులను రూ.916 కోట్లతో ప్రభుత్వం చేపట్టనుంది. పీపీపీ విధానంలో దీనిని చేపట్టాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విమాన సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు దగదర్తి దగ్గర గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. జిల్లాలో పారిశ్రామికంగా, పర్యాటకంగా జరిగే కార్యకలాపాలతో విమానాశ్రయం నుంచి ప్రయాణీకులు, సరకు రవాణా బాగా పెరుగుతుందని ఏపీఏడీసీఎల్ అంచనా వేసింది. దీనివల్ల కడప, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల ప్రజలు, పరిశ్రమలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. విమానాశ్రయాన్ని నిర్మించే సంస్థతో 45 ఏళ్ల పాటు అమలులో ఉండేలా రాయితీ ఒప్పందాన్ని ప్రభుత్వం కుదుర్చుకోనుంది. ప్రతి 15 ఏళ్లను ఒక దశ కింద పరిగణించి విమానాశ్రయాన్ని నిర్మించేందుకు చేసిన మూలధన ఖర్చును భవిష్యత్తులో పెరిగే ప్రయాణికుల రద్దీ, కార్గోసేవలకు అనుగుణంగా సర్దుబాటు చేసేలా ప్రతిపాదించింది. మొదటి 15 ఏళ్లలో డిమాండ్ తక్కువగా ఉంటుందని రెండో దశలో డిమాండ్ పెరుగుతుందని, మూడో దశలో గరిష్ఠ స్థాయికి చేరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త విమానాశ్రయం నుంచి ప్రారంభంలో ఎయిర్‌బస్ ఎ320/ఎ321 రకం మీడియం సైజు విమానాలు నడపాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఒక రన్‌వేను నిర్మిస్తారు. రాష్ట్రంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరో 7 కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తునిఅన్నవరం, ఒంగోలులో నూతన ఎయిర్‌పోర్టులను నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు ఎయిర్‌పోర్టుల విస్తరణ, నిర్మాణం, కొత్త విమానాశ్రయాల కట్టడంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు ఇటీవల సమీక్ష నిర్వహించారు.

## విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల రవాణా కట్టడికి కఠిన చర్యలు

### - గంజాయి విక్రయ,రవాణాదారులు పట్టుబడితే యేడాది జైలు

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల రవాణా కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయదారులు పట్టుబడితే కనీసం ఏడాదిపాటు జైలుకు పరిమితమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి, డ్రగ్స్ రవాణా చేస్తూ ఎక్కువ సార్లు పట్టుబడిన వారిని గుర్తించి పిట్ ఎన్డీపీఎస్ (ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లిసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1988) ప్రయోగిస్తున్నారు. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసినా కొన్నాళ్లకే బయటకు వచ్చి మళ్లీ బరితెగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిట్ ఎన్డీపీఎస్ అస్త్రాన్ని తెచ్చారు. తాజాగా మంగళవారం నలుగురు గంజాయి విక్రేతలను డిటెయిన్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికీ 11 మందిని ఈ చట్టం కింద నిర్బంధించారు. ఏడాదిపాటు జైలులోనే: గంజాయి సాగు, మాదకద్రవ్యాల తయారీ, నిల్వ, క్రయవిక్రయాలు, రవాణాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనే వారి కట్టడికి ఈ చట్టాన్ని ప్రయోగిస్తున్నారు. వీటిలో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి విచారణ, శిక్షలతో సంబంధం లేకుండా ముందే నిర్బంధిస్తే వారిని కట్టడి చేయొచ్చనేది భావన అయితే ఉంది. ఈ మేరకు చట్టాన్ని ప్రయోగిస్తూ నిందితులను అదుపులోకి తీసుకుని ఏడాదిపాటు జైలులో ఉంచుతున్నారు. ఇప్పటికే దీని కింద నిర్బంధించిన ఐదుగురితో పాటు మరికొందరిని గుర్తించారు. వారందరి జాబితా సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వానికి ప్రతిపాదించి, పిట్ ఎన్డీపీఎస్ చట్టాన్ని అమలు చేయనున్నారు. మరో రెడ్డిగూడెం మండలం ముచ్చినపల్లి చెందిన వ్యక్తి జీవన్ (22)పై గంజాయి కేసులు ఉన్నాయి. మాచవరం, విస్సన్నపేట ఠాణాల పరిధిలో, ఖమ్మం జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి తీసుకెళ్తూ దొరకగా కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ విచారణలోనే ఉన్నాయి. ఇవేకాక పోక్సో, చోరీ కేసులు అదనంగా నమోదయ్యాయి. కాకినాడ జిల్లా ఏలేశ్వరం వాసి కట్టా శ్రీనుపై రెండు ఎన్డీపీఎస్ కేసులు నమోదు అయ్యాయి. 2016లో రాజమహేంద్రవరంలో 3 కిలోల గంజాయి తరలిస్తూ దొరికాడు. 2017లో రంగారెడ్డి జిల్లాలో 70 కిలోలు తీసుకెళ్తూ దొరికాడు. హయత్‌నగర్ ఠాణాలో కేసు నమోదవగా దీని నుంచి విముక్తుడయ్యాడు. కోనసీమ జిల్లా రామచంద్రాపురం, సింగ్‌నగర్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. ఇవేకాక సింగ్‌నగర్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల చోరీ కేసులు మూడు ఉన్నాయి. జక్కంపూడి వైఎస్సార్ కాలనీవాసి పెంటుపోని దుర్గాప్రసాద్‌పై అనకాపల్లి జిల్లా నర్సీపట్నం స్టేషన్‌లో ఒకటి, విజయవాడ రెండో పట్టణ స్టేషన్‌లో రెండు గంజాయి కేసులు నమోదయ్యాయి.

## తురకపాలెంలో కార్యక్రమాలపై గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 10:** గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామంలో బుధవారం జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం(ఎన్ సీ డీ సీ) ఎన్ సీ డీ సీ సంయుక్త సంచాలకులు డా. హేమలత, డా. ప్రవీణ్ నేతృత్వంలోని నిపుణుల బృందం సందర్శన కొనసాగుతుందని, వ్యాధి కారణాలపై విశ్లేషణ జరుగుందని, నివేదికను త్వరలో ప్రభుత్వానికి అందించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. గుంటూరు మెడికల్ కళాశాలలోని ఎస్ పీ ఎం బృందం మరియు ప్రైవేటు ఆసుపత్రులలోని ఇన్ఫెక్షన్స్ వ్యాధుల నిపుణులు రోగుల కేస్ షీట్ లను పరిశీలిస్తున్నారని, మరణాలకారణాల పై నివేదిక 2 రోజుల్లో అందుబాటులోకి రానున్నందన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు పరీక్షించిన 84 రక్త సాంస్కృతిక (బ్లడ్ కల్చర్) నమూనాల్లో 64 (84 ) నెగటివ్‌గా తేలాయని, మిగిలినఫలితాలు 24 గంటల్లోవస్తాయన్నారు. గ్రామానికి సంబంధించిన దయాగ్నస్టిక్స్ పరీక్షా ఫలితాలను మెడికల్ కళాశాల బృందం సమీక్షిస్తోందని వివరాలు 24 గంటల్లో వెల్లడిస్తారన్నారు. గుంటూరు సమగ్ర ఆసుపత్రి నిపుణులు రక్తనమూనాల పరీక్షలలో అసాధారణ నివేదికలు ఉన్న రోగులకు వీశి సెషన్లు నిర్వహించి, మందులు సూచించటంతో పాటు మరింత స్కాన్లకు మార్గనిర్దేశం చేశారన్నారు. గ్రామంలో వైద్యారోగ్య శాఖ బృందాలు, 56 బలహీనగృహాలను (పడకగదిలో ఉన్నవారు, కదలలేనివారు, మార్జినల్వర్కర్స్, సంచార జీవులు) సందర్శించి ఆరోగ్య అవగాహన కల్పించి, అసరమైన మందులు అందిస్తునారన్నారు. గ్రామవీధుల్లో నిది కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, సురక్షిత ఆహార అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారన్నారు. వైద్యరోగ్య శాఖ రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ చైర్ పర్సన్ డా. ఎ. సిరి, ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాలపై విచారణ ఆరోగ్య పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు.

## నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ కోర్సు ఆధారంగా రూ.36,000 నుంచి రూ.64,000 వరకు వేతనం

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉజ్వల భవిష్యత్తు చూపించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ డెవలప్‌మెంట్ ఇన్ ఏపీ), డీడీయూ జీకేవై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన) ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు.

ఇంటర్, డిగ్రీ, బీటెక్‌లో ఎన్ని మార్కులొచ్చినా ఉద్యోగం రావాలంటే ప్రతి విద్యార్థికి కనీస నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి. ప్రైవేటు సంస్థల్లో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నా ఫీజు చెల్లించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. ఏపీలో రాష్ట్ర ఉద్యోగ కల్పన, వ్యవస్థాపకాభివృద్ధి (సీడాప్) విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. ప్రొడక్షన్ ఇంజినీర్ మల్టీ స్కిల్ టెక్నీషియన్ వేర్‌హౌస్ సూపర్‌వైజర్ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (నాన్ వాయిస్) రెస్టారెంట్ కెప్టెన్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్ స్పెషలిస్ట్ ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ అండ్ పెరిఫెరల్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. డొమైన్ కంప్యూటర్ ఇంటర్వ్యూ సాఫ్ట్ స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లిష్‌లను నేర్పిస్తారు., ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఏపీ ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడాప్) ఛైర్మన్ దీపక్‌రెడ్డి తెలిపారు. యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. యువతకు ఉపాధిని కల్పించడమే తమ లక్ష్యంగా దాదాపు 24 సెక్టార్స్ లో శిక్షణ కోసం ఐఎస్ బీతో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వన్ ఫ్యామిలీవన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదం సాకారం చేసేందుకు ఐఎస్ బీతో కొన్ని కోర్సులకు ఎంవోయూ చేసుకున్నామని అన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీతోనూ గతంలో ఒప్పందం చేసుకున్నామనీ, శిక్షణలో 40 శాతం ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో రానున్న మూడు సంవత్సరాల్లో దాదాపు 22,000 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సీడాప్ ఒక నోడల్ ఏజెన్సీగా ఉండేలా సీఎం చంద్రబాబు దిశానిర్దేశంలో పని చేస్తుందని ఈ సందర్భంగా ఛైర్మన్ దీపక్‌రెడ్డి వివరించారు.

శిక్షణ పొందే యువతీ, యువకులకు ప్రత్యేక వసతి సదుపాయం ఉంది. రెండు జతల ఏకరూప దుస్తులు, బూట్లు, తదితరాలు అందిస్తారు. వివిధ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు.



కళాశాల ఆవరణలో పరిశీలిస్తున్న జేయన్‌టియు ప్రతినిధి

## స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలించిన జెఎన్‌టియు ప్రతినిధి

### ఈ యేడాది నుంచి తరగతులు ప్రారంభానికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** సుమారు 20 సంవత్సరాల పాటు దేవాదాయశాఖ అధ్వర్యంలో నిర్వహించిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ఏడు సంవత్సరాల నుంచి మూత పడింది. ఈ కళాశాలను పునఃప్రారంభించటానికి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఉన్నత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌తో పలు మార్లు చర్చించి అనుమతి సాధించారు. బుధవారం అనంతపురంనుంచి జేయన్‌టియు నుంచి ప్రతినిధి ఇక్కడి కళాశాలలో తరగతులు ప్రారంభించటానికి అనుకూల పరిస్థితులను పరిశీలించారు. రెండవ విడత కౌన్సెలింగ్‌లో చేరటానికి అవకాశం కల్పించారు. సోమవారం నుంచి మూడవ విడత కౌన్సెలింగ్ ప్రారంభం అయ్యాయి. ఈనేపద్యంలో కొంత కాలంగా ప్రభుత్వం జేయన్‌టియుల మధ్య ప్రతిష్టంభన చోటు చేసుకుంది. ప్రభుత్వం మూడేళ్ళపాటు ఏడాదికి రూ.40కోట్లు చొప్పున రూ.120కోట్లు భరించుటకు నిర్ణయించింది. ఈ మేరకు ఒప్పందం కుదిరింది కానీ అధికారికంగా రాతమూలకంగా ఉత్తర్వులు వెలువడలేదని జేయన్‌టియు మౌనం వహించింది. దాంతో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చారు. శ్రీకాళహస్తిలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో క్లాసులను ప్రారంభించుటకు ఉన్న సదుపాయాల్ని బుధవారం జేయన్‌టియు ప్రతినిధిగా కలికిరి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావును నియమించారు. ఆయన ఇక్కడ స్కిట్‌కళాశాలలో చేరే విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలున్నాయి? ఎలాంటి ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉందో తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంసెట్ మూడో కౌన్సెలింగ్ చేపట్టిందని జేయన్‌టియు పరిధిలోని నాలుగు కళాశాలల్లోనూ ఉన్నత విద్యాప్రమాణాలు, మెరుగైన ఉన్నత విద్యాప్రమాణాలు మెరుగైన వసతి సదుపాయాలుంటాయో ఇక్కడి కళాశాలలో కూడా అలాంటి ప్రమాణాలను పాటించటం జరుగుతుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి అపోహాలు వద్దన్నారు. అంతేకాక శ్రీకాళహస్తిలోని కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలు ఉన్నాయి? మొదటి సంవత్సరం విద్యాబోధనకు అవసరమైన కంప్యూటర్లు, ప్రయోగశాలలు, గ్రంథాలయం సదుపాయాలను పరిశీలించామన్నారు. అలాగే ఇక్కడ టీచింగ్‌కు సంబంధించి చర్చించారు. గతంలో ఇక్కడ జేయన్‌టియు రిజిస్ట్రార్ పర్యటించినపుడు సూచించిన మేరకు ఏర్పాట్లు జరిగాయా? లేదా? అని పరిశీలించినట్లు తెలిపారు. ఇక్కడ హాస్టల్స్‌ను బాలురు, బాలికలకు వేర్వేరుగా ఏర్పాట్లను పరిశీలించారు. మూడవ కౌన్సెలింగ్‌లో విద్యార్థులు జేయన్‌టియు నాల్గవ కళాశాల స్కిట్‌లో వెబ్ ఆప్షన్లలో నమోదు చేసుకోవచ్చునని వివరించారు. ఆయనకు ఇక్కడ ఏర్పాట్లును పర్యవేక్షకులు సుధాకర్ వివరించారు. ట్యూషన్ ఫీజు రిఎంబర్స్‌మెంట్ పూర్తిగా ఉందన్నారు. ఇక్కడి కళాశాల జేయన్‌టి ఎస్‌కెఎసస్ ఎఫ్‌కోడ్‌గా ఉందని వివరించారు.

## త్వరలో హుబ్లీ-గుంతకల్లు మధ్య మెమో రైలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 10,ప్రభాతవార్త** అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా గుంతకల్లు-హుబ్లీ-గుంతకల్లు మధ్య తిరిగే పాసింజర్ రైలు త్వరలో అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెమో రైలు బోగీలతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 56911/12పాసింజర్ రైలు సర్వీసులకు రైల్వే శాఖ 18ఐసిఎఫ్ కన్వెన్షనల్ బోగీలతో కూడిన ఫార్మేషన్‌తో నడుపుతుంది. ఈ రైలుకు రానున్న రోజుల్లో విద్యుత్ ప్రధాన రైలు మార్గంలో నడిపేందుకు సౌకర్యంగా మల్టిపుల్ యూనిట్ రైలు సర్వీసులను అందుబాటులో తెచ్చారు. అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ మెమో రైలు బోగీలతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## సత్యసాయి శతజయంతి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన రైల్వే

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 10,ప్రభాతవార్త** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు నవంబరు 23న జరుగనున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే యాత్రికుల సౌకర్యార్థం 9 రైలు సర్వీసులకు నవంబరు 17నుంచి 30వరకు సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)లో తాత్కాలికంగా అదనపు హాల్టింగ్(స్టాపింగ్) సదుపాయం కల్పించడంతో పాటు మరో 25రైలు సర్వీసులకు నవంబరు 15నుంచి 30వరకు తాత్కాలికంగా పెనుకొండ, సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి), ధర్మవరంల మీదుగా మళ్లించారు.



## మియాపూర్‌లో సిఎంఆర్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

**హైదరాబాదు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బుధవారం మియాపూర్‌లో అధునాతన షాపింగ్ మాల్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతులుమీదుగా ఈ షాఫింగ్ మాల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ వ్యవస్థాపకులు, చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత నాలుగు దశాబ్దాలుగా ఏపీ, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలలో 40కు పైగా శాఖలను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని ఆయన వివరించారు. సీఎంఆర్ షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా వుంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్‌ను కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం.ఆర్. ప్రత్యేకత అని వివరించారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సీఎంఆర్ అందిస్తోందన్నారు. హైదరాబాద్లో మొట్టమొదటి సి.ఎం.ఆర్. జ్యూయలరీ సంస్థను మూడు అంతస్తులలో ఆరంభించి అత్యాధునిక డిజైన్లతో విస్తృతశ్రేణి బంగారు ఆభరణాలు అందిస్తున్నారు, ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణాలపై ఫ్లాట్ 9 శాతం తరుగు, 1 కేజీ సిల్వర్ కొనుగోలుపై రూ.12,500 తగ్గింపు. ఇస్తున్నట్లు మావూరి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్, బుల్లిరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మృణాల్ ఠాకూర్ జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్ని రకాల వస్త్రాలను పరిశీలించి, ఇక్కడ అన్ని రకాల వస్త్రాలు నాణ్యత చాలా బాగుందని, సరసమైన ధరలకు లభిస్తున్నాయన్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు దాసరి శ్రీనివాసులు, ఉమా మల్లేశ్వరరావు, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్.డి.పి.టి.) చైర్మన్ శ్రీకాంత్, కార్పొరేటర్ మాధవరం జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేదోక్తంగా సంకటహార చతుర్థి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ గణేశునికి సంకటహార చతుర్థి వేడుకలను బుధవారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూర్ణాహుతిలో ఇఒ వికె శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు. - దుర్గమ్మవారి సేవలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరి: దుర్గమ్మ వారిని బుధవారం రాష్ట్ర దేవదాయ శాఖ నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను ఇఒ అందించారు. వేదపండితల వేదాశీర్వచనాలు పలికారు. -దసరా ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరం: రాబోయే దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. ఇఒ వికె శీనా నాయక్ పనులు వేగం గా నిర్వ హించి నటానికి గాను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ అక్కడే పలు సూచనలు ఆదేశాలు జారీ చేస్తున్నారు.




హరిజవహర్‌లాల్ దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ



సుజనాచౌదరికి దసరా ఆహ్వానం అందిస్తున్న ఇఓ

-సుజనా చౌదరికి ఆహ్వానం: రాబోయే దసరా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను విజయవాడ ఎమ్మెల్యే సుజనా చౌదరికి ఇఒ వికె శీనా నాయక్, దేవాలయ అధికారులు, వేదపండితులు బుధవారం నాడు అందించారు.

## నేపాల్ జైళ్లనుంచి ఏడువేలమంది ఖైదీల పరార్



**ఖాట్మండు, సెప్టెంబరు 10:** దేశంలో వెల్లువెత్తిన హింసాత్మక సంఘటనలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. మరోపక్క సంఘ విద్రోహశక్తులు కూడా పాలు పంచుకుంటున్నట్లు పాలకులు అనుమానిస్తున్నారు. ఈక్రమంలో నేపాల్‌లోని జైళ్లలో ఉన్న ఏడు వేల మంది ఖైదీలు పరారయ్యారు. నౌబస్తా లోని ఓ బాలసదనంలో భద్రతా బలగాలతో జరిగిన ఘర్షణల్లో ఐదుగురు మైనర్లు మృతిచెందారు. సిబ్బందినుంచి ఆయుధాల్లాక్కుని పరారయ్యే ప్రయత్నం చేసారని, ఈక్రమంలో సిబ్బంది కాల్పుల్లో ప్రాణాలు విడిచినట్లు తేలింది. జైళ్లలో నిప్పుపెట్టి భద్రతా సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి దేశవ్యాప్తం గా జైళ్లనుంచి సుమారు 7వేల మందికిపైగా ఖైదీలు పరారయ్యారు. రాజ్‌బిరాజ్, ఝుంప్కా, డిల్లీ బజార్, చిట్వాన్, నక్కూ, కైలాలి, జాలేశ్వర్ తదితర జైళ్లనుంచి వేలమంది తప్పించుకున్నారు నౌబస్తా బాలసదనం నుంచి 76 మందిమైనర్లు పరారయ్యారు. ఖైదీలనుంచి ప్రాణభయంతో అనేకమందిబాధితులు ఇళ్లు వదిలి వెళ్లిపోతున్నారు. సింధూలిగడీ జైల్లోఖైదీలు నిప్పుపెట్టి అక్కడినుంచి 43 మంది మహిళలు సహా మొత్తం 471మంది పరారయ్యారని అధికారులు తెలిపారు. నవాల్ పరాసీ వెస్ట్‌జిల్లా జైలునుంచి 500 మందికిపైగా తప్పించుకున్నా రు.

ఢిల్లీబజార్ జైలునుంచి పరారయ్యేందుకు యత్నించిన ఖైదీని స్థానికులు పట్టుకుని సైనికులకు అప్పగించారు. ఉత్తరప్రదేశ్‌లోనిసిద్ధార్థనగర్‌జిల్లాలోకి చొరబడేందుకు యత్నించిన ఐదుగురు ఖైదీలను సశస్త్రసీమాబల్ అదుపులోకి తీసుకుంది. ఇదిలాఉంటే మూతపడిన త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు తిరిగి పునరుద్ధరిం చారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం: రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నర్సారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రా నికి సరిపడా యూరియాను సకాలంలో అందించడంలో కేంద్రం విఫలమైందని తెలంగాణ రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు శేర్ నర్సా రెడ్డి విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ రైతులు ఆందోళనలు చేస్తున్నారన్నారు. అయినా కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదని చెప్పారు. యూరియా సరఫరాపై కేంద్రం వివక్ష చూపుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను కేంద్రం విడుదల చేయాలన్నారు.



అపజయాలకు కుంగిపోని వారుండరంటే అతిశయోక్తి కాదేమో. కానీ శ్రీదేవి మాలప్ప పోల్ వీటన్నింటికీ అతీతం. ఎన్ని వైఫల్యాలు ఎదురైనా... తన లక్ష్యాన్ని సాధించడం కోసం అహర్నిశలూ శ్రమించింది. ఇటీవల విడుదలైన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్(ఐఎఫ్ఎస్) ఫలితాల్లో ఆలిండియా 73వ ర్యాంకును దక్కించుకుంది.

ఆమె ఎవరో తెలియాలంటే...

మాది కర్ణాటకలోని బెళగావి జిల్లా కిత్తూరు. అమ్మానాన్నలు మాలప్ప పోల్, భారతి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నేను బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశాను. ప్రకృతిలో మమేకమై, జీవజాతుల్ని దగ్గరనుంచి చూడటం అంటే నాకు చాలా ఇష్టం. కానీ వ్యాపారం, స్వలాభాల కోసం అడవులను నాశనం చేస్తున్నాం. అందుకే పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేయాలి అనుకున్నా. నా సీనియర్‌లు ఐఎఫ్ఎస్‌లో ఉన్నారు. వాళ్ల ప్రేరణతో యూపీఎస్సీ రాయాలనుకున్నా. అలా 2019 నుంచి

# వైఫల్యాల్ని అధిగమించి లక్ష్యం దిశగా..

పరీక్షలకు చదవడం మొదలు పెట్టాను. ఎలాంటి శిక్షణ లేకుండా, స్వతహాగా నోట్స్ సిద్ధం చేసుకునే దాన్ని. ఇలా నాలుగుసార్లు పరీక్ష రాశాను. అన్నీ విఫలయత్నాలే. అలా అని నిరాశ పడలేదు, ప్రయత్నించడమూ మానలేదు. కానీ ఐదోసారి ప్రయత్నించే ముందు ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడాలి అని నిశ్చయించుకున్నా. ఆర్థికంగా నిలదొక్కుకుని నా లక్ష్యం మీద దృష్టి పెడదాం అనుకున్నా. వేరే పనులు చేస్తూ... యూపీఎస్సీ రాయడం అంటే కష్టమే. ఎలానో ఇన్ని సంవత్సరాలు కేటాయించావు... ఒక్క సంవత్సరం ఆగి చూడొచ్చుగా అన్నారంతా. కానీ ఏ పని లేకుండా ఇంట్లోనే ఉండటం ఇష్టం లేదు నాకందుకే ప్రభుత్వ ఉద్యోగాలకి రాస్తూ ఉండేదాన్ని. ఈ క్రమంలోనే 2023లో ఎఫ్‌సిఐ (ఫుడ్ కార్పొరేషన్ ఇండియా) క్వాలిటీ కంట్రోల్ విభాగంలో గ్రేడ్-3 అసిస్టెంట్‌గా కొలువు సాధించాను. నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడలో పోస్టింగ్ వచ్చింది. రెండున్నరేళ్లుగా ఇక్కడే పనిచేస్తున్నా. నా లక్ష్యాన్ని మాత్రం వదలాలి అనుకోలేదు. ఈ ఉద్యోగం నాకు తాత్కాలిక విజయం మాత్రమే. గమ్యాన్ని చేరుకోవడానికి ఉత్తేజం నింపేదిగా దీన్ని భావించా. ఎఫ్‌సీఐలో విధులు నిర్వర్తిస్తూనే యూపీఎస్సీకి సన్నద్ధమయ్యా. పనివేళలు పూర్తయ్యాక చదువుకునేదాన్ని, సెలవు రోజుల్లో ప్రభుత్వ గ్రంథాలయంలో ఎక్కువగా గడిపేదాన్ని. ఈ శ్రమకు ఫలితంగానే... ఐఎఫ్ఎస్ ఉద్యోగాన్ని సొంతం చేసుకున్నా. ఈ ప్రయాణంలో అమ్మానాన్నలు, నా సహోద్యోగులు అందించిన సహాయం మరచిపోలేనిది. మనం అనుకున్నది జరగకపోతే కొన్నిసార్లు డీలా పడిపోతాం. ప్రయత్నాలు ఆపేస్తాం, రూటు మార్చుకుని వేరేవి సాధించాలి అనుకుంటాం. అలాకాకుండా, తాత్కాలికంగా ధ్యాస మళ్లించుకున్నా... లక్ష్యాన్ని మరచిపోకుండా ప్రయత్నిస్తే విజయం తప్పక వరిస్తుంది. ఇందుకు నా జీవితమే ఉదాహరణ.

# పేదరికాన్ని నిర్మూలించడానికి..





**దట్టమైన ప్రాంతం అది. కనీస సౌకర్యాల ఊసే లేదు. ఏళ్ల తరబడి వాళ్లది అదే పరిస్థితి. అది చూసి కదిలిపోయారు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా. తాండవిస్తోన్న పేదరికాన్ని నిర్మూలించడానికీ, అభివృద్ధిబాట లో నడిపించడానికీ 30 కుటుంబాలను దత్తత తీసుకున్నారు.**

తన మనోగతాన్ని చెప్పుకొచ్చారిలా.... అభివృద్ధి అవసరం... అట్టడుగు స్థాయిలో, పేదరికం, సమస్యలతో సతమతం అయ్యే వారికే తెలుస్తుంది. నేనూ అలాంటి చోటు నుంచే వచ్చాను. మాది శ్రీకాకుళం జిల్లా టెక్కలి వాటి కొల్లివలస చుట్టూ కొండలు, గుట్టలతో... రోడ్డు సదుపాయం కూడా సరిగ్గా లేని ప్రాంతం. నాన్న గణియా మాధవరావు, రైతు. అమ్మ దమయంతి. చిన్నప్పట్నుంచి చదువంటే ఇష్టం. కానీ దగ్గర్లో స్కూళ్లు లేవు. టెక్కలి వెళ్లి చదువుకోవాల్సిందే. బస్సుల రాకపోకలూ తక్కువే అందుకే రోజూ దాదాపు 8 కి.మీ నడిచేదాన్ని, చీకటి, భయంతో ఎన్ని అవస్థలో చదువు మీద నాకున్న ఆసక్తి చూసి, అమ్మానాన్నలూ ప్రోత్సహించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా చదువాపకూడదని నేనూ పట్టుదలగా ఉండేదాన్ని. అలా ఏడోతరగతి పూర్తిచేశా. తర్వాత గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది. ఇంటర్ కూడా గురుకుల కళాశాలలోనే చదువుకున్నా. విశాఖపట్నంలోని బీవీకే కాలేజీలో డిగ్రీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ పూర్తిచేశాను. .

**ఆయన ప్రోత్సాహంతోనే...** నా భర్త శ్రీహరి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించేవారు. చక్కగా చదువుతావు, ప్రభుత్వం ఉద్యోగాలకు ప్రయత్నించు అని ఆయనే నన్ను ప్రోత్సహించారు. దానితో పోటీ పరీక్షలకు సిద్ధం కావడం మొదలు పెట్టాను. పలు ఉద్యోగాలకు దరఖాస్తు చేసి, పరీక్షలు రాసేదాన్ని. అలా కోని సహకారశాఖలో ఉద్యోగం వచ్చింది. శిక్షణలో ఉండగానే గ్రూప్1 ఫలితాలు వచ్చాయి. దాంతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి, డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించాను. తర్వాత విజయవాడ, కాకినాడ, గుంటూరు, తూర్పు గోదావరి జిల్లాల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించాను ఎక్కడున్నా నాదైన ప్రణాళికలతో విధులు నిర్వర్తించేదాన్ని. 2016లో ఐఏఎస్‌గా పదోన్నతి పొందాను. గత సంవత్సరం నంద్యాల జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టాను. కెరియర్‌లో రాణించడానికి మా అమ్మానాన్నలు, నా భర్తే కారణం. ఇంటి బాధ్యతలన్నీ వాళ్లే చూసుకున్నా డీలా పడినప్పుడల్లా నాన్న వెన్నుతట్టేవారు. ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నా అని సంతోష పడేలోపే... అమ్మానాన్నలు దూరమయ్యారు.

**నెమిళ్లకుంట అభివృద్ధి లక్ష్యంగా...**

కలెక్టరుగా పోస్టింగ్ వచ్చాక.. నా దృష్టి చెంచు గూడేల మీదకు మళ్లింది. ఇక్కడి వాళ్ల పోషకాహార లోపంతో అనారోగ్యాల బారిన పడటం గమనించాను. వసతుల లేమితో వీళ్ల పడుతున్న కష్టాలు.. చిన్నప్పటి నా గ్రామాన్ని తలపించాయి. అందుకే ఈ ప్రాంతాభివృద్ధికి కృషిచేయాలనుకున్నా. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తీసుకువచ్చిన పి4 కార్యక్రమం నన్ను ఆకర్షించింది. దాంతో నెమిళ్లకుంటలోని 30 బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకున్నా. ప్రతి కుటుంబానికి మౌలిక వసతులు సమకూర్చడంతోపాటూ, ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ఉపాధి కూడా చూపించాలనుకున్నా. ఇప్పుడు అదే పనిలో ఉన్నా. స్థానిక కమ్యూనిటీ హాల్‌కు మరమ్మతులు చేయించి.. దాన్ని యువత, మహిళలకు నైపుణ్యాలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ఉన్నా. ఒక గూడేన్ని అభివృద్ధి చేస్తే.. మిగతా వాటికి ఇదో నమూనాగా మారుతుందని నా అభిప్రాయం. దాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నా.



# చూడముచ్చటగా మినీ హారం

ఫ్యాషన్ ఫ్యాషన్












అమ్మాయిలకు ఆభరణాలంటే ఎంతఇష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎన్న రకాలున్నా కొత్త రకం నగ కోసం వెతుకుతూనే ఉంటారు. అందుకే, తయారీదారులు కూడా ఎప్పటికప్పుడు నయా డిజైన్లతో మార్కెట్‌లోకి వస్తుంటారు. సరికొత్త ట్రెండ్‌లను సృష్టిస్తుంటారు. అలా ఇప్పుడు మినీ హారాలు సందడి చేస్తున్నాయి. ఎన్నో రకాలు ఉండగా.. ఈ మినీ హారమేంటనేగా మీ సందేహం. చోకర్‌లూ, కంటెలు, నెక్లెస్‌లు, కాలర్‌బోన్ పై వరకూ ఉంటే, హారం కాస్త పొడవుగా ఉంటుంది. దాంతో వీటిని ఒకదానికొకటి జతగా ఎంచుకోవడం అలవాటైపోయింది. కానీ, ఇప్పుడు ఈ స్టైల్‌కి భిన్నంగా మినీహారం ఉంటోంది. నెక్లెస్ కంటే పొడవుగా, హారం కంటే పొట్టిగా.. ఈ రెండింటి అవసరాలనూ తీర్చేటట్లుగా డిజైన్ చేస్తున్నారు. ఇవి చీరల మీదకే కాదు, లెహెంగాలు, పట్టు కుర్తీలు.. ఇలా అన్నింటి మీదకూ నప్పేస్తున్నాయి. మీరూ వాటినోసారి చూడండి.









# అల్పాహారంతోనే ఆనందమట !



పిల్లలు పొద్దున్నే కడుపునిండా తిని బడికెళ్లాలని అందరం కోరుకుంటాం. కానీ ఆలస్యంగా నిద్రలేవడమో, సమయానికి వంట పూర్తికాకపోవడమో.. ఇలా పలు కారణాల వల్ల అది అన్ని రోజులూ సాధ్యంకాకపోవచ్చు. పిల్లలు తినలేదని యువదంపతులు బాధపడుతుంటే కొందరు పెద్దవాళ్లు మా చిన్నప్పుడు టిఫిన్ తినే అలవాట్లు లేవు. సూర్యుడు నడినెత్తికొచ్చాకే ఓ ముద్ద తినేవాళ్లం అంటారు. ఇంకొందరేమో అసలు చాలా దేశాల్లో టిఫిన్ తినే అలవాటే లేదు. తెలుసా! అనేస్తారు. ఇలాంటి అపోహలపైనే సరికొత్త పరిశోధన చేశారు ఇంగ్లండు ఆంగ్లియా రస్కిన్ యూనివర్సిటీ, మెక్సికో యూనివర్సిదాద్ ది లాస్ అమెరికాస్ సంస్థల శాస్త్రవేత్తలు, ఇందుకోసం 42 దేశాల్లోని, లక్షన్నర మంది 10-17 ఏళ్ల మధ్య ఉన్న విద్యార్థుల ఆహారపుటలవాట్లనీ వాళ్ల మానసికస్థితుల్నీ పరిశీలించారు. అందర్నీ చూశాక బ్రేక్‌ఫాస్ట్ తినకున్నా అన్ని పనులూ చురుగ్గా చేసే పిల్లలున్నారు. కానీ వాళ్లలో మానసికానందం లేదు. సదా చిరునవ్వు చిందించే తత్వం కనిపించదు. అదే అల్పాహారం తినేవాళ్లలో ఆ ఆనందంపాలు ఎక్కువ. సహనం కూడా మెండుగా ఉంటోంది. బ్రేక్‌ఫాస్ట్ తిననివాళ్లతో పోలిస్తే వీళ్లు మానవ సంబంధాల్లోనూ రాణిస్తున్నారు అని తేల్చారు శాస్త్రవేత్తలు. కాబట్టి, పక్కవాళ్ల మాటలు పట్టించుకోకుండా పిల్లలు అల్పాహారం తినడం తప్పనిసరి చేయమంటున్నారు.

పసి పిల్లలకు అజీర్తిచేసి కడుపు ఉబ్బరంగ బాధపడుతుంటే తమల పాకులను (1 నుంచి 10) వెచ్చచేసి ఉదరం మీద వేస్తే సాఫీగా విరోచనం అవుతుంది.

# చెలి చిట్కా



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**


# వ్యథ అవి అర్థం లేని మాటలు

ప్రశ్న : మా అమ్మాయిని కొందరు వేధిస్తున్నారు. లండన్‌లో ఉద్యోగం చేస్తున్న ఆమెను అప్రతిష్ట పాలు చేయడానికి ఒక అదృశ్య యువకుడు కుట్రపన్నుతున్నాడు. మా అమ్మాయిపై మేనేజ్‌మెంటుకు లేని పోని ఫిర్యాదులు చేసి ప్రమోషన్ రాకుండా అడ్డుకున్నాడు. ఆమె మరొక సంస్థలో ఉద్యోగం కోసంప్రయత్నం చేస్తే అక్కడికి వెళ్ళి చాడీలు చెప్పాడు. ఏడాది నుంచి ఈ సమస్యతో సతమతమైన ఆమె సెలవు పెట్టి వారం క్రితం మా ఇంఇకి వచ్చేసింది. అయినా ఆ యువకుడు మా ఇరుకు పొరుగు వారికి మా అమ్మయిపై లేని పోనివి చెపుతున్నట్లు తెలిసింది అయితే ఆ అబ్బాయి ఇప్పటి వరకు మా అమ్మాయి ఎదురు పడలేదు. కనీసం కనిపించడంలేదు. అతను ఎందుకు ఆమెపై కక్ష కట్టాడో అర్థం కావడం లేదు. ఆమె ఇక్కడికి వచ్చినా మనశ్శాంతితో ఉండలేక పోతున్నది. తన బాధలు చెప్పుకుని ఏడుస్తోంది. బయటికి రావడానికి భయపడి తన గదిలోనే ఉంటోంది. ఆమె పేరున్న కాలేజీలో బి.టెక్ చదివిన తరువాత ఎంబిఎ పూర్తి చేసింది. రాత్రి పగలు కష్టపడి చదివి ర్యాంకు తెచ్చుకున్నది. విదేశాలలో అయితే మరింత ఉన్నత స్థితికి వెళ్ళవచ్చు. అన్న ఉద్దేశ్యంతో లండన్ వెళ్ళి ఉద్యోగం చేస్తోంది. వయస్సు 30 ఏళ్ళు పూర్తయినందున పెళ్ళి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ దశలో ఆమె పరిస్థితి దయనీయంగా మారింది. ఈ సమస్య నుంచి బయటపడే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, విజయవాడ**



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయికి ఎవరూ వేధించడం లేదు. సాధింపులు, కుట్రపన్నడాలు అసలేకాదు. ఆమె తీవ్రమైన మానసిక సమస్యతో బాధపడుతోంది. అనుమానం, భ్రమ, భ్రాంతులకు గురవుతుననది. లేనివి ఉన్నట్లు ఊహించుకుని భయ పడు తోంది. ఇలాంటి సమస్యలకు దీర్ఘకాళిక మానసిక ఒత్తిడి, నిద్రలేమి, హార్మోన్ల అసమతుల్యత లాంటి పలు అంశాలు కారణాలుగా పరిణమిస్తుంటాయి. తనకు ఎవరో హాని చేస్తున్నారని ఆమె భ్రమపడుతోంది. తనకు తెలియ కుండా, ఎదురుపడకుండా కనిపించకుండా ఉన్నాడని భ్రాంతికి గురవుతున్నది. ఆమె చెపుతున్నవన్నీ అర్థంలేని మాటలని గుర్తించండి. వెంటనే మీ ఊరిలోని సైకియాట్రిస్టును సంప్రదించండి. సమస్య తీవ్రంగా ఉంటే కన్నాళ్ళ ఆసుపత్రిలో ఉంచండి. ఈ సమస్య నుంచి బయట పడటానికి దీర్ఘ కాలం మందులు వాడాల్సి ఉంటుంది. డాక్టరు సలహా మేరకు క్రమంగా మందులు వాడండి. ఆరోగ్యం కుదుట పడిన తరువాత డాక్టరు సలహా తీసుకుని పెళ్ళి ప్రయత్నాలు చేయండి. మందులు వాడుతూ రోజు వాకింగ్, వ్యాయామాలు చేయించండి. సమతుల ఆహారం, సరైన నిద్ర పట్లశ్రద్ధ చూపండి. అవసరంఅయితే కౌన్సిలింగ్ చేయించండి.

# పాస్తా రుచిగా..



**కావలసిన పదార్థాలు:** పాస్తా ఒకటిన్నర కప్పు, చిన్నగా తరిగిన అల్లం, వెల్లుల్లి ముక్కలు అర టీస్పూన్ చొప్పున, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చిరెండు చొప్పున, క్యారెట్, క్యాప్సికం ముక్కలు టేబుల్స్పూన్ చొప్పున, ఉప్పు రుచికి సరిపడా, చిన్నగా తరిగిన టొమాటోలురెండు, మిరియాలపొడిపావు టీస్పూన్ పావు, అర టీస్పూన్ చొప్పున, చొప్పున, టొమాటోసాస్ టేబుల్స్పూన్, రెడ్ చిల్లీసాస్ టీస్పూన్, కొత్తమీర తురుము గుప్పెడు.

తయారీ విధానం : గిన్నెలోకి ఐదు కప్పుల నీళ్లు తీసుకుని వేడిచేయాలి. కొద్దిగా ఉప్పు, కాస్త నూనె వేయాలి. ఇలా వేయడం వల్ల పాస్తా అతుక్కోకుండా పొడిపొడిగా ఉంటుంది. నీళ్లు మరుగుతున్నప్పుడు గోధుమ పాస్తా వేసి మెత్తగా ఉడికించాలి. నీళ్ల లేకుండా వడకట్టుకుని ప్లేటులో వేసుకోవాలి. కడాయిలో నూనె పోసి అల్లం, వెల్లుల్లి తరుగు, తర్వాత, పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్, క్యాప్సికం, టొమాటో ముక్కలు వేసుకుని వేయించాలి. మూడు వంతులు వేగిన తర్వాత మిరియాలపొడి, కారం, గరం మసాలా, ధనియాల పొడులను వేయాలి.. తర్వాత టొమాటో సాస్, రెడ్ చిల్లీసాస్, తగినంత ఉప్పు కలపాలి. తక్కువ మంట మీద మరికాసేపు వేయించి పాస్తా వేయాలి. ఇప్పుడు మంట పెంచి పాస్తాను కలుపుతూ ఉడికించాలి. చివరగా కొత్తిమీర తురుము చల్లి దించేస్తే వేడివేడి మసాలా పాస్తా సిద్ధం.

# భక్తుని కోరిక



ఆధ్యాత్మికం



**సాయిబాబా మహా సమాధి** చెందక పూర్వము తనకును, నాందేడ్ మౌలానాకును అభేదమని నాందేడ్‌కు చెందిన తరంజీ వాడియాకు నిదర్శన పూర్వకముగా తెలిపారు. సాయిమహా సమాధి చెందారు. అయితే సాయికి ఇతర సత్పురుషులకును అభేదము అట్లేయుండునా? భిన్నముగా ఉండునా? అన్న ప్రశ్న ఉదయించును. దీనిని తనకు జరిగిన అనుభవ పూర్వకముగా రేగే జూన్ 11, 1936న వెల్లడించాడు. ఈ సంఘటన 1928వ సంవత్సరములో రేగేకు జరిగినది.

రేగే తీర్థ యాత్రలు చేయుచూ దక్షిణేశ్వరమునకు వెళ్లాడు. అది రామకృష్ణ ధ్యాస భూమి. ఆయన పరమహంసగా రూపొందిన స్థలము. రేగేకు అక్కడున్న రాంలాలా విగ్రహాన్ని చూద్దామని కోరిక మిక్కుటముగా నున్నది. రాంలాలా లేదా బాల రామచంద్రుడు అనేది ముద్దులొలుకు నొక చిన్న లోహ మిగ్రహము. జటాధారి అనువారు రాంలాలాను పసిబిడ్డ వలె సాకుతూ రామ దర్శనాన్ని పొందిన భాగ్యశాలి. ఆ జటాధారి ఆ రాంలాలాను రామకృష్ణులకు అప్పగించారు. ఇక రామకృష్ణులకు రాంలాలా తోటే లోకము. ఉపాసనా దైవమును. ఒక రోజు రూంలాలా ఏదో తినాలని మొండికేశాడు. రామకృష్ణులు పొట్టుతీయని అటుకులను ఇచ్చాడు. ఆ అటుకులు తిని రాంలాలా నాలుక గీరుకు పోయింది. అది చూచి రామకృష్ణులు పడిన బాధ వర్ణనాతీతం. అయో! తల్లి కౌసల్య వెన్న, మీగడలను పెట్టే నీ నోటిలోనికి మోటు పదార్థాన్ని పెట్టాను గదా! తండ్రీ ! అని రామకృష్ణులు విల విలలాడి పోయాడు. రాంలాలా ఒక చిన్న లోహ విగ్రహమా? చూచు వారలకదియే. కాని సజీవ చిన్ని రాముడే రామకృష్ణులకు, అట్టి రాంలాలాను తనివితీరా చూద్దామని రేగే కోరిక. రాంలాలా విగ్రహమును చూపమని గైడును కోరగా ఒక పెద్ద విగ్రహమును చూపి అదే రాంలాలా అని వాదించెను. రేగే మనస్సు బాధ పడెను. అంతలోని ఒక పూజారి వచ్చి దక్కను ప్రాంతము నుండి వచ్చినది ఎవరు? అని అడిగి రేగేకు రాంలాలాను చూపెను. తనకు అంతకు ముందు రాత్రి స్వప్నములో దక్కను ప్రాంతము నుండి వచ్చినతనికి అన్నీ దగ్గర ఉండి చూపమని ఆదేశము వచ్చినదని తెలిపి రేగేకు అన్నీ దగ్గర ఉండి చూపించెను. స్వప్నములో ఆదేశించినది రామకృష్ణ పరమహంసా? కావచ్చును. సాయిబాబానా?కావచ్చును. ఎవరైనను ఒకటియే గదా! భక్తుని కోరిక మహనీయులకు సంతసము గదా!

**- యం.పి.సాయినాథ్**

# పాక్‌కు ఘోర అవమానాలు

## మూడింటిలో దారుణ ఓటమి

### భారత్, పాక్ మధ్య ఓల్టేజ్ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** ఈ నెల 14న 2025 ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. క్రికెట్ చరిత్రలో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్రమైన పోటీ కొన్ని ఉత్తేజకరమైన మ్యాచ్‌లను అందించింది. అయితే, కొన్నిసార్లు పాకిస్థాన్ తమ చిరకాల ప్రత్యర్థితో ఆడినప్పుడు దారుణమైన ఓటములను ఎదుర్కొంది. ఈ ఓటములు కేవలం మ్యాచ్‌లు ఓడిపోవడం మాత్రమే కాదు. అవి దేశానికి అవమానకరమైన సందర్భాలుగా మిగిలిపోయాయి. ఈ పరాజయాలు భారీ ఓటములుగా, ఊహించని షాక్‌లుగా గుర్తిండిపోయాయి. 1980లలో పాకిస్తాన్ జట్టు చాలా బలంగా ఉండేది. 1985లో షార్జాలో భారత్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో వారి బౌలింగ్ అద్భుతంగా కనిపించింది. రవి శాస్త్రి, సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు పెద్దగా రాణించకపోయినప్పటికీ, అప్పటి కెప్టెన్ కపిల్ దేవ్, మొహమ్మద్ అజారుద్దీన్ జట్టును 125 పరుగుల గౌరవప్రదమైన స్కోర్‌కు చేర్చారు. ఈ లక్ష్యం పాకిస్తాన్‌కు చాలా సులభం అని అందరూ అనుకున్నారు. కానీ, పాకిస్తాన్ బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కేవలం 87 పరుగులకే ఆలౌట్ అయ్యి, భారీ ఓటమిని చవిచూశారు. అలాగే గత ఏషియా కప్‌లో కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్ పాకిస్తాన్ అభిమానులకు పీడకలగా మిగిలిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ అద్భుతమైన సెంచరీల సాయంతో 356 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఈ లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ కేవలం 32 ఓవర్లలో 128 పరుగులకే ఆలౌట్ అయ్యింది. భారత్ చేతిలో 228 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇది పాకిస్తాన్‌కు భారత్ చేతిలో ఎదురైన అతి పెద్ద పరాజయాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఇక భారత్ చేతిలో పాకిస్తాన్‌కు ఎదురైన మరో అవమానకరమైన ఓటమి ఇది. కరాచీలో పాకిస్తాన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ముందుగా బ్యాటింగ్ చేసి 286 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. సొంత గడ్డపై విజయం సాధిస్తారని ఆశించినా కానీ, భారత్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి, 46.5 ఓవర్లలో 287 పరుగులు చేసి సులభంగా విజయం సాధించింది. ఇది కూడా పాకిస్తాన్‌కు పెద్ద అవమానంగా మిగిలిపోయింది.






# సత్తా చాటిన భారత్

కొరియా 4-2 తేడాతో ఓటమి

ఆట

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025, తొలి సూపర్ 4 పోరులో కొరియాను ఓడించి భారత్ సత్తా చాటింది. హాంగ్జౌలో బుధవారం జరిగిన తొలి సూపర్ 4 మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు దక్షిణ కొరియాను 4-2 తేడాతో ఓడించింది. భారత్ తరపున వైష్ణవి ఫాల్కే, సంగీతా కుమారి, లాల్రెమ్సియామి, రుతుజా పిసల్ గోల్స్ చేయగా, కిమ్ యుజిన్ కొరియా తరపున రెండు గోల్స్ పెనాల్టీ కార్నర్ల ద్వారా సాధించారు. మ్యాచ్ ప్రారంభమైన రెండు నిమిషాల్లోనే పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుని భారత్ శుభారంభం చేసింది. ఉదిత కొట్టిన స్టింగ్ స్ట్రైక్‌ను కొరియా గోల్ కీపర్ సియోయోన్ లీ అడ్డుకున్న తర్వాత సెట్‌పీస్ నుండి ఇంజెక్టర్ వైష్ణవి విఠల్ ఫాల్కే (2వ నిముషం) రీబౌండ్‌లో బంతిని గోల్‌గా చేసి భారత్‌కు తొలి ఆధిక్యాన్ని అందించింది. రెండవ క్వార్టర్‌లో భారత్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. నాలుగు నిమిషాల కంటే తక్కువ సమయంలో పెనాల్టీ కార్నర్‌ను సంపాదిం చింది. కానీ భారత గోల్ కీపర్ బిచు దేవి ఖరీబమ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సేవ్‌ను చేయడం తో మొదటి అర్ధభాగం ముగిసే సమయానికి 1-0 ఆధిక్యంలో ఉంది. రుతుజా దాదాసో పిసల్ దీ ఏరియా లోపల ముగ్గురు డిఫెండర్లను డ్రిబుల్ చేసి సంగీతా కుమారి (33)కి పాస్ ఇచ్చారు. అయితే, యుజిన్ కిమ్ (33) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడంతో కొరియా ఒకదాన్ని వెనక్కి తీసుకుంది. అయినా భారత్ దాడి కొనసాగించి 40వ నిమిషంలో లాల్రెమ్సియామి క్లినికల్ చేసిన ప్రయత్నంతో 3వ క్వార్టర్ ముగిసే సమయానికి భారత్3-1తో నియంత్రణలో ఉంది. నాల్గవ క్వార్టర్‌లో యుజిన్ కిమ్ (53) ఆటలో తనరెండవ గోల్‌ను కొట్టి, మరోసారి పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చింది. రుతుజా మొదటి సూపర్ 4పూల్ ఎన్‌కౌంటర్‌లో 4-2తేడాతో ఆధిక్య విజ యాన్ని సాధించింది.

## వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్:
# కాంస్య పతక పోరులో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025, మహిళల రికర్వ్ జట్టులో భారత్ ఓటమిని ఎదుర్కొంది. కాంస్య పతక పోరులో ఒలింపిక్ ఛాంపియన్ దక్షిణ కొరియాతో భారత్ పోరాడినా ఫలితం లేకుండా పోయింది. బుధవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల రికర్వ్ జట్టు దీపికా కుమారి, అంకితా భకత్, గాథా ఖడ్కే దక్షిణ కొరియా చేతిలో 3-5 తేడాతో ఓడిపోయారు, చివరి సిరీస్‌లో షూటాఫ్‌కు 58 పరుగులు అవసరమైనప్పుడు 56 పరుగులు చేశారు. తన తొలి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో గాథా తన తొలి రెండు షాట్‌లలో 6, 8 పరుగులు చేయడంతో భారత్ మ్యాచ్‌ను పేలవంగా ప్రారంభించింది. ఈ స్కోర్‌లను కొరియా సద్వినియోగం చేసుకుని తొలి సెట్‌ను 54-51తో గెలుచుకుంది. కానీ, తరువాతి రెండు సెట్లలో భారత్ బలంగా పుంజుకుని వరుసగా రెండు సెట్లను 57 పరుగులు సాధించి, ఒక సెట్‌ను గెలిచి, మరొక సెట్‌ను సమం చేయడం ద్వారా మ్యాచ్ స్కోరును 3-3తో సమం చేసింది. చివరి సెట్‌లో, కొరియా తన ప్రతిభను ప్రదర్శించింది, మ్యాచ్‌లో అత్యధిక స్కోరు అయిన 58ని నమోదు చేసింది. చివరికి 2 పాయింట్ల తేడాతో భారత్ ఓడిపోయింది. దీనితో, భారత్ రికర్వ్ జట్టు 4వ స్థానంలో నిలిచింది. మరియు 2015 ఎడిషన్‌లో రజతం తర్వాత భారత్ ఆర్చర్ల తొలి రికర్వ్ మహిళల జట్టు పతకాన్ని జోడించడంలో విఫలమైంది.



## ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో
# భారత్ గెలుపు
### అర్హత రేసు నుంచి 6-0తో బ్రూనై నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో 6-0 తేడాతో బ్రూనైను భారత్ ఓడించింది. తదుపరి అర్హత రేసు నుంచి నిష్క్రమించింది. ఖతార్‌లోని దోహాలోని సుహీమ్ బిన్ హమద్ స్టేడియంలో జరిగిన క్వాలిఫయర్స్‌లో గ్రూప్ బీలో భారత అండర్ 23 పురుషుల జాతీయ జట్టు తమ చివరి మ్యాచ్‌లో 6-0 తేడాతో బ్రూనై దారుస్సలామ్‌ను ఓడించింది. బ్లూ కోల్ట్స్ బహ్రెయిన్‌ను 2-0తో ఓడించి, ఆతిథ్య ఖతార్ చేతిలో 1-2తో ఓడిపోయి, బ్రూనై దారుస్సలాంపై విజయం సాధించింది. గ్రూప్ దశలో రెండవ స్థానాన్ని దక్కించుకున్నా కానీ తొలి ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. మిడ్‌ఫీల్డర్ విబిన్ మోహనన్ (5వ నిముషం, 7, 62) హ్యాట్రిక్ సాధించగా, మహమ్మద్ ఐమెన్ (87, 90+7) రెండు గోల్స్, ఆయుష్ ఛెత్రి (41) ఒక గోల్ చేశాడు. భారత్ తన తొలి గోల్‌తో శుభారంభం చేసింది. ఐదవ నిమిషంలోనే విబిన్ టాకిల్ కొట్టి తన జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. రెండు నిమిషాల తర్వాత మిడ్‌ఫీల్డర్ మళ్ళీ గోల్ చేశాడు. మూసా 32వ నిమిషంలోనే సెంటర్ ఫార్వర్డ్ పార్థిబ్ గొగోయ్‌ను పోటీలోకి ప్రవేశపెట్టడంతో మరింత దాడి చేసే అవకాశం లభించింది. తొమ్మిది నిమిషాల తర్వాత, ఆయుష్ మూడవ గోల్ చేశాడు. నాల్గవ గోల్ చేయడానికి 15 నిమిషాల కంటే కొంచెం ఎక్కువ సమయం పట్టింది. ఐమెన్ కూడా బ్రూనై గోల్‌మోత్‌ను ఢీకొట్టి 83వ నిమిషంలో గోల్‌లోకి దూసుకెళ్లాడు. ఐమెన్ మరో రెండు అద్భుతమైన గోల్స్ చేసి జట్టును ఆరు గోల్స్‌గా మార్చాడు. ఈ రెండూ ఆటలో చివరి దశలో ఉన్న లాంగ్ రేంజర్లే, బ్లూ కోల్ట్స్ ఆధిక్యాన్ని 6-0 గా నిలిపాయి.



## హాంకాంగ్ ఓపెన్‌లో..
# లక్ష్యసేన్ ముందుకు
### పివి సింధు, ధ్రువ్-తనీషా ఓటమి



న్యూఢిల్లీ: హాంకాంగ్ ఓపెన్ 2025లో లక్ష్య సేన్ ముందుకు దూసుకుపోగా, పివి సింధు, ధ్రువ్‌తనీషా ఓటమితో ముందస్తుగానే టోరీనసుండ్బి నిష్క్రమించారు. బుధవారం జరిగిన హాంకాంగ్ ఓపెన్‌లో భారత్‌కు చెందిన లక్ష్య సేన్ 22-20, 16-21, 21-15 తేడాతో వాంగ్ త్జు వీని ఓడించి ఆర్16 కి చేరుకున్నాడు. అయితే, పివి సింధు తొలి రౌండ్‌లోనే ఘోర పరాజయంతో నిష్క్రమించింది. డెన్మార్క్‌కు చెందిన లైన్ క్రిస్టోఫర్‌సన్ చేతిలో గట్టి పోటీని ఎదుర్కొని ఓడిపోయింది. సింధు తొలి గేమ్‌ను 21-15తో కైవసం చేసుకుని, తదుపరి గంటలోపు 16-21, 19-21 తేడాతో ఓడిపోయింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కు మరింత నిరాశ ఎదురైంది, ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో తొలి మ్యాచ్‌లో తైవాన్‌కు చెందిన చెన్ చెంగ్‌కువాన్-హ్సు యా చింగ్ చేతిలో 16-21, 11-21 తేడాతో ఓడిపోయారు. ఇక క్వాలిఫయర్స్‌లో కిరణ్ జార్జ్ 21-18, 21-14 తేడాతో ఎస్. శంకర్ ముత్తుసామి సుబ్రమణియన్‌ను ఓడించి ప్రధాన డ్రాలో స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఇక తరుణ్ మన్నెపల్లి తన తొలి క్వాలిఫయర్‌లో సంచలనం సృష్టించాడు, మాజీ ప్రపంచ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్‌ను 28-26, 21-13 తేడాతో ఓడించాడు, ఆ తర్వాత మూడు గేమ్‌లలో మలేషియాకు చెందిన జస్టిన్ హో చేతిలో ఓడిపోయాడు. దీంతో శ్రీకాంత్, మన్నెపల్లి క్వాలిఫయర్స్‌లో నిష్క్రమించారు.

# ఇక ఐఫోన్17 తయారీ భారత్‌లోనే!

**ముంబయి, సెప్టెంబరు 10:** టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ 17 సిరీస్‌ను పూర్తిగా భారత్‌లోనే తయారు చేయాలని నిర్ణయించింది. ఈ పరిణామం కేంద్ర ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియాకు ఊతమివ్వడమే ప్రీమియం పరికరాల తయారీ కేంద్రంగా భారత్‌ను నిలబెడుతుంది. భారత్‌లో ఐఫోన్ల తయారీని విస్తరించడం ద్వారా యాపిల్ అనేక ప్రయోజనాలు పొందనుంది. పూర్తిగా తయారైన ఫోన్లను దిగుమతి చేసుకుంటే విధించే 20 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ భారం నుంచి కంపెనీ తప్పించుకోగలుగుతుంది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని తన భాగస్వాములైన ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ద్వారా ఈ ఉత్పత్తి ప్రక్రియను చేపట్టనుంది. గ్రాంట్ థార్న్‌టన్ భరత్ సంస్థకు చెందిన నిపుణుడు క్రిషన్ అరోరా మాట్లాడుతూ భారత్‌లో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరుగుతాయి. హైటెక్ తయారీ రంగంలో మన దేశ విశ్వసనీయత మరింత బలపడుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం కూడా యాపిల్‌కు కలిసివస్తోంది. ఈ పథకం కింద, భారత్‌లో తయారు చేసి విక్రయించే ఫోన్లపై 5 ఏళ్లపాటు 4 నుంచి 6 శాతం నగదు ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఈ ప్రోత్సాహకాలతో యాపిల్ కాంట్రాక్ట్ తయారీదారులు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 10 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను ఎగుమతి చేశారు. 2025 ప్రథమార్థంలో ఎగుమతులు గత సంవత్సరంతో పోలిస్తే 53 శాతం పెరిగి 2.39 కోట్ల యూనిట్లకు చేరాయి. ఈ నిర్ణయం వల్ల భారతీయ వినియోగదారులకు ఐఫోన్ల ధరలు వెంటనే తగ్గే అవకాశం లేకపోవచ్చని క్రిషన్ అరోరా స్పష్టం చేశారు.

## వాణిజ్యం




# అనిల్ అంబానీపై మరో చీటింగ్‌కేసు

**ముంబయి, సెప్టెంబరు 10:** ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. ఆయనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. రూ.2,929 కోట్ల మోసం కేసులో అనిల్ అంబానీపై ఈడీ కొత్త మనీలాండరింగ్ కేసు దాఖలు చేసింది. రూ.2,929.05 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవలే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. అనిల్ అంబానీపై కేసు కూడా నమోదు చేసింది. ఈ కేసులో అంబానీకి చెందిన సంస్థలపై సీబీఐ ఇటీవలే సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. సీబీఐ దాఖలు చేసిన ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఆధారంగా తాజాగా ఈడీ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రూ.3 వేల కోట్ల రుణ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అనిల్ అంబానీని ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే.



# సెన్సెక్స్, నిఫ్టీలకు ఐటి, ఆర్థికరంగ షేర్ల మద్దతు
### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, సెప్టెంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఫైనాన్సియల్, రియాలిటీ షేర్లు రాణించాయి. ఆటో, మీడియా స్టాక్స్ లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,504.36 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,235.42 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 81,643.88 పాయింట్ల వరకు చేరింది. చివరకు 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 104.5 పాయింట్లు పెరిగి 24,973.10 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం వరకు పెరిగాయి. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ లాభాలను ఆర్జించాయి. అయితే, ఎంఅండ్ఎం, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఆటో ఇండెక్స్ ఒకశాతం, ఐటీ ఇండెక్స్ 2.6శాతం వృద్ధిని నమోదు చేసింది. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.2శాతం, రియాలిటీ ఇండెక్స్ ఒకశాతం దాకా పెరిగింది. అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ షేర్లు 16శాతం ర్యాలీ చేశాయి. అవంతి ఫీడ్స్ 15శాతం, కోస్టల్ కార్పొరేషన్ షేర్లు 20శాతం, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ 4శాతం పెరిగాయి. వెల్స్పన్ లివింగ్ 8, అరవింద్ షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 88.10గా ఉంది. ఆసియా మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే యూరోపియన్ సూచీలుకూడా లాభాల్లోనే ట్రేడ్ అయ్యాయి.

# హుండై, ఫోర్డ్ వాహనాల భారీ రీకాల్

**ముంబయి, సెప్టెంబరు 10:** ప్రముఖ ఆటోమొబైల్ కంపె నీలు హ్యుందాయ్ మోటార్, ఫోర్డ్‌సహా మరో3 సంస్థ లు భారీ రీకాల్‌ను ప్రకటించాయి. వాహనాల్లో భద్రతా పరమైన లోపాలున్నట్లు గుర్తించిన కంపెనీలు, మొత్తం 40,000కు పైగా వాహనాలను వెనక్కి పిలిపిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ రీకాల్‌లో హ్యుందాయ్, ఫోర్డ్, డీఎన్‌ఏ మోటార్స్, మెర్సిడెస్ బెంజ్ కొరియా, స్టెల్లాంటిస్ కొరియా (జీప్ మాతృ సంస్థ) కంపెనీలు ఉన్నాయి. ఈ ఐదు కంపెనీలకు చెందిన 16 వేర్వేరు మోడళ్లలో మొత్తం 40,380 యూనిట్లను రీకాల్ చేస్తున్నట్లు కంపెనీలు వెల్లడించాయి. యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం, వాహనాల్లో పలు కీలకమైన సమస్యలను అధికారులు గుర్తించారు. హ్యుందాయ్ వారి పాలిసేడ్ ఎస్‌యూవీలో హుడ్ లాచ్ బలహీనంగా ఉండటం, ఫోర్డ్ ఎక్స్‌ప్లోరర్ ఎస్‌యూవీలో సీట్ బెల్ట్ బకిల్ బోల్టులలో లోపం ప్రధాన కారణాలుగా ఉన్నాయి. అదేవిధంగా మెర్సిడెస్ బెంజ్ జీఎల్‌సీ 300 4మ్యాటిక్ మోడల్‌లో స్టీరిం గ్ సిస్టమ్‌కు సంబంధించిన భాగాలు వదులుగా ఉండటం, జీప్ ర్యాంగ్లర్ వాహనాల్లో యాంటెన్నా కేబుల్స్‌లో సమస్యలు ఉన్నట్లు తెలిపారు. డీఎన్‌ఏ మోటార్స్‌కు చెందిన యూహెచ్‌ఆర్125 మోటార్‌సైకిల్‌లో సెన్సార్ లోపం ఉన్నట్లు కూడా తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో వాహనాల్లో లోపాల కారణంగా రీకాల్స్ జరగడం ఇదే మొదటిసారి కాదు. జూన్‌లో జాగ్వార్ ల్యాండ్ రోవర్, జనరల్ మోటార్స్ వంటి సంస్థలు 14,000 లకు పైగా వాహనాలను భద్రతా కారణాలతో వెనక్కి పిలిపించాయి. అంతకుముందు మే నెలలో కూడా కియా, బీఎండబ్ల్యూ, హ్యుందాయ్ కంపెనీలు 16,000 లకు పైగా వాహనాలను రీకాల్ చేయడం గమనార్హం.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# ఆందోళన పడకండి! అండగా ఉన్నాం!!

**మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

నేపాల్‌లో అల్లర్లు కారణంగా అక్కడ చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడమే ఏకైక అజెండాగా పనిచేస్తున్న మంత్రి నారా లోకేష్‌ను ప్రశంసిస్తూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అధికారులు సమన్వయంతో వ్యవహరించి అవసరమైన చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి 10వ పేజీలో

## నేపాల్‌లో చిక్కుకున్న ఉత్తరాంధ్ర వాసులను
# సురక్షితంగా వెనక్కి తీసుకొస్తాం..




**వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష -తెలుగువారితో ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడిన మంత్రి లోకేష్**

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకొని వచ్చేందుకు అధికారులు సమన్వయంతో వ్యవహరించి అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. నేపాల్ లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో ఆ దేశంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏపీ భవన్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. నేపాల్ లో ఇప్పటి వరకు 215 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు సమాచారం ఉందని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. వీరంతా నేపాల్‌లోని వివిధ ప్రదేశాల్లో 10వ పేజీలో

# వార్డుకో హాకర్ జోన్

**250 నూతన రోడ్లు ఏర్పాటు -13 డ్రైన్లను కలుపుకుంటూ మూడు చోట్ల ఎస్టిబి ఏర్పాటు -అన్నిట్లో సర్వే రిపోట్లు -టౌన్ ప్లానింగ్‌లో సమర్థవంతమైన పనులు -అవసరం ఉన్నంతవరకు రోడ్డు విస్తరణ -112 రోడ్లు విస్తరణ చేసేందుకు గుర్తించాం -ఏఐ ద్వారా ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు -పోలీస్ కమిషనర్ కూడా సహకరిస్తున్నారు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో 114 ప్రధాన రహదారుల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. బుధవారం ఆయన తన ఛాంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నగరంలో ఉన్న ఒక్కో వార్డులో ప్రధాన రహదారితో పాటు ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకు రోడ్లను విస్తరించనున్నట్లు చెప్పారు. ఈ విస్తరణకు అవసరమైన భూ సమీకరణ అంశాన్ని పరిశీలించేందుకు జోనల్ కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, వీఆర్వోతో కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జీవీఎంసీ పరిధిలో సీసీ, బీటీ రోడ్ల అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించామన్నారు. ఇందులో కొన్ని 25 శాతం పనులు పూరయ్యాయని, మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయన్నారు.

### ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఇందుకోసం ఆటోమేటివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టంను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వివరించారు. ప్రధానంగా 14 ప్రధాన జంక్షన్లలో ఫ్రీ లెఫ్ట్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే 10వ పేజీలో

## నకిలీ చలానాలతో..
# 'గ్రేటర్'కు కుచ్చుటోపీ..!

**నీటి సరఫరా విభాగంలో ఆదాయానికి గండి -నాలుగు నెలలు తిరగకముందే.. మరోమారు పునరావృతం -అప్పుడు టిఎస్సార్‌లో.. ప్రస్తుతం డాక్టర్స్ కాలనీలోని బ్లాక్ 6 రిజర్వాయర్‌లో.. -నకిలీ చలానాలతో మోసం చేసిన ట్యాంకర్ల యాజమానికి రాజభోగం -ముడుపుల మత్తులో పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారగణం**



10లో

# విశాఖలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**ఘన స్వాగతం పలికిన ఎస్సీ సంఘాల నాయకులు -ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**




విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర బుధవారం సాయంత్రం నగరాని కి చేరుకుంది. వీరికి స్థానిక ఎస్సీ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి పార్కు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై ఉందన్నారు ఆయన పిలుపునిచ్చారు. దళితుల హక్కులను కాపాడడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ ఇచ్చింది ఆర్డర్ కాదని, డైరెక్షన్ ఇచ్చిందని, దాన్ని అడ్డం వేసుకుని 10వ పేజీలో

# పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యం

**టీటీఏపి, వీఐటీఏ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం**






10లో

## బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా
# బహిరంగ సభను విజయవంతం చేయండి

**వెన్నా శ్రీరామమూర్తి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సెప్టెంబరు 14న విశాఖపట్నంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ ఏపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి కోరారు. ఈ బహిరంగ సభ కోసం అందరూ కృషి చేయాలని, పార్టీ కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీయన్ మాధవ్ సారధ్యంలో సాగుతున్న సారథ్యం యాత్ర ముగింపు సందర్భంగా ఈ బహిరంగ సభ జరుగనుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్న ఈ యాత్రకు విశాఖపట్నంలో అద్భుతమైన ముగింపు ఇవ్వాలని కోరారు. ఈ సభ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి 10వ పేజీలో

# వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కిరణ్ రాజ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జి ఎస్‌వివిఏ ఎం.రాజు (కిరణ్ రాజ్) నియమిస్తున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యాలయం నుండి ఓ లేక ద్వారా పేర్కొన్నారు. వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాష్ట్ర సంయుక్త కార్యదర్శులను ప్రకటించారు. విశాఖకు చెందిన ఉత్తర నియోజకవర్గం నుంచి కిరణ్ రాజు పేరు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ బలోపేతానిక్ కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనకు ఈ పదవి లభించడానికి కారణమైన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# మియాపూర్‌లో సీఎంఆర్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం





10లో

## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని..

9వ పేజీ తరువాయి ..

సురక్షితంగా ఉన్నారని, వీరితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. నేపాల్ లోని బఫాల్, సిమిల్ కోట్, పశుపతి నగరం, పింగలస్థాన్‌లో వీరంతా ఉన్నారని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని వివిధ మార్గాల ద్వారా సంప్రదించి.. కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని, వారికి ఆహారం, భద్రతకు సంబంధించి ప్రతి రెండు గంటలకు ఒకసారి మానిటరింగ్ చేయాలని లోకేష్ ఆదేశించారు.

### నేపాల్‌లో చిక్కుకున్న విశాఖకు చెందిన సూర్యప్రభతో వీడియో కాల్ మాట్లాడిన మంత్రి లోకేష్

నేపాల్‌లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో వీడియో కాల్ ద్వారా మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన సూర్యప్రభతో మాట్లాడిన మంత్రి లోకేష్.. నేపాల్‌లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారని, అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలపై మంత్రి వాకబు చేశారు. ప్రస్తుతం ఓ హోటల్‌లో సురక్షితంగా ఉన్నామని ఆమె మంత్రి లోకేష్‌కి వివరించారు. మీరు ఎక్కడైతే ఉన్నారో అక్కడే ఉండాలని, బయటకు రావొద్దని, ప్రతి రెండు గంటలకు అధికారులు మీతో సంప్రదిస్తారని లోకేష్ భరోసా ఇచ్చారు.

## ఆందోళన పడకండి! అండగా ఉన్నాం!!

9వ పేజీ తరువాయి ..

నారా లోకేష్ ఆదేశించారు. నేపాల్‌లో చిక్కుకున్న వారికి ధైర్యంగా ఉండాలని, మీకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా ఉంటుందని కోరుతున్నాను అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు నేపాల్‌లో చిక్కుకుపోయి ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అధైర్యపడకండి చెప్పుతూ మీకు ఏపీ ప్రభుత్వం అండగా ఉంది అని భరోసా ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ మానిటరింగ్ చేస్తున్నారు. తగిన సహాయం కోసం కింది ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించగలరు. నేపాల్‌లోని ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ చిక్కుకుపోయిన తెలుగువారు తగిన సహాయం కోసం ఈ ఫోన్ నంబర్లలో సంప్రదించండి.

## బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా

9వ పేజీ తరువాయి ..

విస్తృతంగా తీసుకెళ్లే గొప్ప వేదికగా నిలవనుందని, ప్రజల మద్దతుతో బీజేపీ రాష్ట్రంలో మరింత బలోపేతం కావడం ఖాయమని శ్రీరామమూర్తి పేర్కొన్నారు. సభను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రేషన్ డిపోలు సక్రమంగా నిర్వహించాలి : సిపిఐ డిమాండ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



ప్రభుత్వ నిత్యావసర వస్తువులు సరఫరా చేసే రేషన్ డిపోలు సక్రమంగా నిర్వహించాలని కోరుతూ సిపిఐ భీమిలి ఏరియా సమితి తరుపున భీమునిపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారికి వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. వారు మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న తగరపువలస, భీమిలి ఏరియా చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ నిత్యావసరాలు సరఫరా చేసే డిపోలు సమయపాలనగాని, సరుకులు సరఫరా గాని ప్రజలకు సౌకర్యంగా ఉండడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. డిపోల ముందు సరుకులు ఇచ్చే సమయం గాని, డిపో నెంబరు కలిగిన బోర్డులు ఏమి ఉండడం లేదు అని తెలిపారు. ఈ పద్ధతి వలన సరుకులు తీసుకోవడానికి వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క ప్రభుత్వం కొత్తగా ప్రజలకు మంజూరు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ నత్త నడకన సాగుతున్నాయి అని అన్నారు. వాటి వివరాలు అడిగే ప్రజలు పట్ల డిపో యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తున్నారు అని. స్మార్ట్ కార్డులు పంపిణీ వేగవంతం చెయ్యాలని ఆర్‌డిఓగా మీరు ప్రత్యేక దృష్టి పెట్టి తగరపువలస, భీమిలి ఏరియాలలో ఉన్న ప్రభుత్వ డిపోలు సక్రమంగా నిర్వహించేటట్లు తగిన జాగర్తలు తీసుకొని కోరారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా చూస్తారని భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు. ఆర్‌డిఒ భీమిలి మండలం అన్నవరం ఫీల్డ్‌కి వెళ్లినందువలన కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ సిపిఐ తరపున తెలిపిన సమస్యలు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు చేపడతామని సిపిఐ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు, ఏరియా పార్టీ కార్యదర్శి కానూరి రాంబాబు, జిల్లా సమితి సభ్యుడు మోర అప్పలరాజు, సీనియర్ పార్టీ నాయకుడు చిల్ల నరసింహులు, మావూరి వీర్రాజు, ఇమంది అప్పారావు, ముత్యాలరావు, వానపిల్లి సత్యారావు, పల్లా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


## బస్ షెల్టర్ ప్రారంభం



విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

జేసీఐ వీక్ యొక్క మొదటి రోజు, జేసీఐ వైజాగ్ అచీవర్స్ గంబిరం బీమిలి వై జంక్షన్ వద్ద ప్రాజెక్ట్ బస్ షెల్టర్ ప్రారం భోత్సవం జరిగింది. ఈ ప్రాంతంలో నిత్యం ప్రజలు తమ అవసరాల నిమిత్తం బస్ లోనే ప్రయాణం చేస్తూ ఉంటారు కానీ సరైన వసతులు కలిగిన బస్ షెల్టర్ లేకపోవడం..ఎక్కువ పేద మధ్యతరగతి కుటుంబంలు నివసించే ప్రాంతం కావడంతో భవిష్యత్తు తరాలకు ఎంతోగానే ఉపయోగకరంగా ఉంటుందని వైజాగ్ అచివర్స్ అధ్యక్షుడు సోమశేకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్ అధ్యక్షుడు సంతోష్, జోన్ మెంటర్ కెవి రావు హాజరయ్యారు. వారు చేతులమీదుగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ మహత్తర కార్యక్రమం లక్ష్యం భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉండాలని ఆలోచనతో ఈ ప్రాజెక్టును పూర్తి చేసాం అన్నారు. ఐఎఫ్ఎస్సి సురేష్ గొంప, నేషనల్ కోర్డినేటర్ - జూనియర్ జేసీ ప్రత్యేక ఆహ్వానితులు జేఎఫ్ఎమ్ వల్లి మద్దుల, జోన్ డైరెక్టర్ - పబ్లిక్ రిలేషన్స్ అండ్ మార్కెటింగ్, జెఎఫ్‌జి బి.దిలీప్‌కుమార్ జోన్ డైరెక్టర్ - కమ్యూనిటీ డెవలప్మెంట్ జేసీఎన్ భాస్కర్ పాల్గొన్నారు.

## క్వాంటం కంప్యూటింగ్ హ్యాకథాన్ సెమీ ఫైనల్ విజయవంతం




విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మక అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ సెమీ ఫైనల్ రౌండ్ గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై, భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీల ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రముఖ పరిశ్రమాధిపతులు డాక్టర్ వి. మహేశ్వరరావు క్వీన్ఫోసిస్ చీఫ్ సైన్సిస్ట్ డాక్టర్ వి. మహేశ్వరరావు, క్వాంటం ఏఐ గ్లోబల్ సీఈవో సంజయ్ చిట్టోరే, ఏయూ ఏపీఎస్సీహెచ్ఈ విభాగ మోడరేటర్ ప్రొఫెసర్ ఈ. ధనంజయ రావు, గాయత్రి విద్యా పరిషత్ కార్యదర్శి ఆచార్య పి. సోమరాజు, గవర్నింగ్ బాడీ సభ్యులు డి.వి. కామేశ్వరరావు, ప్రగడ రాజ గణపతి తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి 35 జట్లు పాల్గొన్న ఈ సెమీ ఫైనల్‌లో విద్యార్థుల సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాన్ని జడ్జింగ్ ప్యానెల్ అభినందించింది. పరిశ్రమ ప్రతినిధులు అందించిన రూ. 10,000 (మొదటి బహుమతి), రూ. 5,000 (రెండవ బహుమతి) నగదు బహుమతులు విజేత జట్లకు ప్రదానం చేశారు. అగ్ర జట్లు సెప్టెంబర్ 13న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరగబోయే గ్రాండ్ ఫినాలే కు అర్హత సాధించాయి. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. ఏ.బాల కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. స్యాంసుందర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సి.వి. గురురావు, డీన్ డాక్టర్ కె.బి. మాధురి, (ఎస్పీఓసీ) డా.వై.అనూరాధ, విభాగాధిపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వార్డుకో హకర్ జోన్..

9వ పేజీ తరువాయి ..

సిగ్నలింగ్ వ్యవస్థను అనుసంధానం చేసే విషయంపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఒక జంక్షన్ నుంచి మరో జంక్షన్‌కు వెళ్లే లోగా అక్కడ కూడా గ్రీన్ సిగ్నల్ పడిలా చేయడం ద్వారా కొత్త వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇది గిరి ప్రదక్షిణ రోజున పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామన్నారు. నగరంలో మొత్తం 115 ట్రాఫిక్ జంక్షన్లు ఉండగా.. మొదటి దశలో 50 జంక్షన్లలో ఈ విధాన్ని అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పోలీసుల సహకారంతో జీవీఎంసీ ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు చెప్పారు.

### 3 ఎస్‌టీపీలు అభివృద్ధి

నగరంలో డ్రెయిన్ల అనుసంధానంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. జీవీఎంసీ పరిధిలో 41 పెద్ద డ్రెయిన్లు 41 ఉన్నాయన్నారు. అందులో 23 ఓపెన్ కాగా.. 18 క్లోజ్డ్ డ్రయిన్లు ఉన్నాయన్నారు. వీటి ద్వారా నీరు సముద్రంలో కలుస్తోందని తెలిపారు. అయితే అప్పూఘర్ నుంచి భీమిలి వరకు 13 డ్రెయిన్లను కవర్ చేస్తూ అప్పూఘర్, సాగర్‌నగర్, భీమిలీలలో 3 సివరేజ్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్(ఎస్‌టీపీ)లను నిర్మించాలని నిర్ణయించినట్లు చెప్పారు. వీటిని రెండేళ్లలో పూర్తి చేయి ఈ డ్రయిన్ల ద్వారా వచ్చే నీటిని ఎస్‌టీపీలలో శుద్ధి చేసి, నరవకు తరలించి అక్కడి నుంచి పరిశ్రమలకు సరఫరా చేస్తామన్నారు.

### పార్కుల అభివృద్ధిపై దృష్టి

నగర పరిధిలో వేసిన లేఅవుట్లలో 1480 ఓపన్ స్పేస్‌లను జీవీఎంసీ గుర్తించినట్లు తెలిపారు. అందులో 385 స్థలాలను ఇప్పటికే పార్కులుగా అభివృద్ధి చేశామన్నారు. మిగిలిన వాటికి ఫెన్సింగ్ వేసి సంరక్షించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆక్రమణల్లో ఉన్న వాటిని జీవీఎంసీ ఆధీనంలోకి తీసుకోడానికి చర్యలు తీసు కుంటామన్నారు. కొన్నింటికి డాక్యుమెంట్లు లేకపోవడంతో వాటిని తయారు చే యిస్తామన్నారు. ఈ స్థలాలను పార్కులుగా అభివృద్ధి చేసేందుకు వీటిని హార్టీకల్చర్, టౌన్‌ప్లానింగ్‌లకు బాధ్యత అప్పగిస్తున్నట్లు తెలిపారు.

### సర్వేకు జాప్యం లేకుండా..

జీవీఎంసీ పరిధిలో సర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు నూతన విధానం అమలులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఈ నెల 30వ తేదీ నాటికి ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఎవరైనా సర్వే చేయించుకోవాలనుకునే వారు ఇకపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, నిర్ణీత రుసుము కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆ సర్వే ప్రక్రియను కూడా నిర్దిష్ట సమయంలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కొత్త భవన నిర్మాణాల జీవోను పక్కాగా అమలు చేస్తామని తేల్చి చెప్పారు. ఇకపై నిర్మాణాలు పూర్తయిన వాటిని ప్లాన్ ప్రకారం ఉన్నదీ లేనిదీ తప్పకుండా పరిశీలన జరుగుతుందని స్పష్టం చేశారు. ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు ఉంటే వాటికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయమన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే వాటిని నిలిపివేస్తామని, పెనాల్టీలు విధిస్తామని హెచ్చరించారు. నగరంలో ఫుట్‌స్టాల్స్ నుంచి స్టార్ హోటల్స్ మొత్తం 191లలో గత నెల 31వ తేదీ వరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. వీటిలో 170 రెస్టారెంట్లు, ఫుడ్‌కోర్టులలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత పాటించకపోవడంతో వారికి రూ.2,71,900 పెనాల్టీ విధించినట్లు చెప్పారు.

## పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యం

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

పర్యాటక అభివృద్ధికి సహకారాన్ని అందించుకోవడంతో పాటు ఆ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడం, వ్యాపార అవకాశాలను మెరుగుపరిచేందుకు టీటీఏఏ, వియత్నాం ట్రావెల్ ఆసోసియేషన్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం చేసుకొంది. ఈ ఒప్పందంపై వియత్నాం ట్రావెల్ అసోసియేషన్ చైర్మన్ కావో ట్రై డంగ్, ఏపీ ప్రభుత్వం తరపున పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తదితరులు సంతకాలు చేశారు. ఏషియన్ దేశాలతో పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు, బౌద్ధ సర్క్యూట్‌లు, గిరిజన సర్క్యూట్‌లకు ఇన్‌బౌండ్ పర్యాటకులను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఏషియా దేశాల్లో బౌద్ధ సర్క్యూట్‌ను పరిశీలించేందుకు, ఉమ్మడి కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లను సులభతరం చేసేందుకు, పర్యాటక రంగంలో సహకారాన్ని బలోపేతం చేసేందుకు పరస్పరంగా భాగస్వామ్యం కానున్నారు. పర్యాటక మౌలిక సదుపాయాలలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు, పరిశోధన, అభివృద్ధి వీఐటీఏ, టీటీఏఏ మధ్య సహకారం, సహకారాన్ని పెంపొందించేందుకు పరస్పర అవగాహనను ప్రోత్సహించకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఏ డిప్యూటీ సీఈఓ ఏ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హరేంధరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో సీఎంఆర్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బుధవారం మియాపూర్‌లో అధునాతన షాపింగ్ మాల్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతులుమీదుగా ఈ షాపింగ్ మాల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ వ్యవస్థాపకులు, చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత నాలుగు దశాబ్దాలుగా ఏపీ, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలలో 40కు పైగా శాఖలను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని ఆయన వివరించారు. సీఎంఆర్ షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా వుంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్‌ను కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం.ఆర్. ప్రత్యేకత అని వివరించారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సీఎంఆర్ అందిస్తోందన్నారు. హైదరాబాద్లో మొట్టమొదటి సి.ఎం.ఆర్. జ్యూయలరీ సంస్థను మూడు అంతస్తులలో ఆరంభించి అత్యాధునిక డిజైన్లతో విస్తృతశ్రేణి బంగారు ఆభరణాలు అందిస్తున్నారు, ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణాలపై ఫ్లాట్ 9 శాతం తరుగు, 1 కేజీ సిల్వర్ కొనుగోలుపై రూ.12,500 తగ్గింపు. ఇస్తున్నట్లు మావూరి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్, బుల్లిరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మృణాల్ ఠాకూర్ జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్ని రకాల వస్త్రాలను పరిశీలించి, ఇక్కడ అన్ని రకాల వస్త్రాలు నాణ్యత చాలా బాగుందని, సరసమైన ధరలకు లభిస్తున్నాయన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు దాసరి శ్రీనివాసులు, ఉమా మల్లేశ్వరరావు, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్.డి.పి.టి.) ఛైర్మన్ శ్రీకాంత్, కార్పొరేటర్ మాధవరం జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై సీఎం పట్టు జారితే ఊరుకునేది లేదు

### మాజీ ఎంపీ చింతా మోహన్ హెచ్చరిక

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ పై సీఎం చంద్రబాబు పట్టు జారితే ఊరుకునేది లేదని మాజీ ఎంపీ చింతా మోహన్ హెచ్చరించారు. వచ్చే డిసెంబర్ 31వ తేదీలోగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్రం నుంచి సానుకూల స్పందన రాకపోతే సీఎం చంద్రబాబు నాయుడు ఎన్‌డీఏ కూటమి నుంచి వైదొలగాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్రం అప్పట్లో ఇచ్చిన విశాఖ ఉక్కు వంద శాతం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పార్లమెంట్ సాక్షిగా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత విభజనకు బీజేపీ ఉవ్విళ్లూరుతుందన్నారు. ఓట్ చోర్ విషయం లోనూ కాంగ్రెస్ పార్టీ దృఢంగా ఉందని ఒక బీజేపీ నేత ఇంట్లో 85అక్రమ ఓట్లున్నాయని దేశవ్యాప్తంగా ఓట్ చోర్ ఉందని అగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కూడా దళిత ముఖ్యమంత్రి ఉండాల్సిందేనని ఆశించారని, అప్పట్లో దామోదర్ నరసిర్సింహను ముఖ్యమంత్రి చేసి ఉంటే ఏపీ తెలంగాణా రాష్ట్ర విభజన జరిగేదేకాదని గుర్తు చేశారు.దళితులు కూడా అందుకే విడిపోవాల్సి వచ్చిందని , దళిత విభజనకు కేసీఆర్ , బీజేపీలే కారణమని దుయ్యపట్టారు.బీజేపీ హయాంలో రూ.14.50లక్షలకోట్ల రుణమాఫీ ఎవరికి చేశారో శ్వేతపత్రం ఇవ్వగలరా అని ప్రశ్నించారు. మాఫీ పేరిట బీజేపీ అగ్రనేతలు కోట్లాది రూపాయలు కమిషన్లగా తీసుకున్నారని ఆరోపించారు. వైసీపీ మంగళవారం చేపట్టిన అన్నదాత పోరులో రైతులెక్కడా కనిపించలేదని , వైసీపీ నేతలే గ్రీన్ కండువాలు కప్పుకొని కనిపించారని వివరించారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే ఛాన్సే లేదని స్పష్టంచేశారు.2010తర్వాత రోశయ్య ముఖ్యమంత్రి అనంతరం దామోదరం రాజనరిసింహను సీఎంగా చేస్తే రెండు తెలుగు రాష్ట్రాలూ విడిపోయేవే కాదని చింత మోహన్ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పథకంతో ఆటో మ్యాక్సీ డ్రైవర్లకు ఆదాయంకు గండి

### ఆదుకోవాలని డ్రైవర్ల నిరసన




విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఆదాయం గండి పడిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం పునః పరిశీలన చేయాలి ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ ఎండ్ వర్కర్స్ ఫెడరేషన్ షేక్ రెహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. కాసుబాబు డిమాండ్ చేశారు. బుధవారం జీవీఎంసీ గాంధీ పార్కు నుండి ఊరేగింపుగా గురజాడ అప్పారావు బొమ్మ మీదగా ఆసీలు మెట్ట జీవీఎంసీ గాంధీ బొమ్మ వరకు నినాదాలు చేసుకొని వచ్చి అనంతరం జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ ఎండ్ వర్కర్స్ ఫెడరేషన్ షేక్ రెహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. కాసుబాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సులు పెట్టడం వల్ల ఆటో మోటార్ కార్మికుల వచ్చే ఆదాయం 80 శాతం దాకా తగ్గి పోయింది వచ్చే ఆదాయంతో ఇంటి అవసరాలు పిల్లలు స్కూలు ఫీజులు,కరెంటు చార్జీలు, ఇంటి అద్దెలు, చెల్లించుకో లేనీ దీనస్థితిలో ఆటో మోటార్ కార్మికులు ఇబ్బందులు గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబరు 21, 31 లను తీసుకువచ్చి వేలాది రూపాయలు అపరాదు రుసుములు వసూలు చేస్తున్నారు, దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సులు పెట్టడం వల్ల ఆటో మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్స్ ఆర్థికంగా నష్టపోతున్నాం అన్నారు, బేరాలు లేక వాహనాలుకు సకాలంలో ఫైనాన్స్‌లు కట్టుకోలేక ఓడీలతో కట్టవలసిన వస్తుంది చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు వాహన మిత్ర ద్వారా ప్రతినెల 5000/- వేల రూపాయలు డ్రైవర్లు ఖాతాలో జమ చేయాలని కోరుతున్నాం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు పెట్రోలు,డీజిల్, సిఎన్జి గ్యాస్ 50 శాతం రాయితీతో ఇంధనం అందించాలి డిమాండ్ డిమాండ్ చేశారు. పోలీస్ ఆర్టిఏ అధికారులు పెడుతున్న ఈ చలానా కేసులను ఎత్తివేయాలి, మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, జిల్లాలో అన్ని ప్రాంతాల్లో వాహనాలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలి, ఏ డ్రైవర్ అయినా ప్రమాదంలో చనిపోతే 10 లక్షలు సహజ మరణానికి 5/- లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు ఇవ్వాలి అని కోరారు.

## నకిలీ చలానాలతో..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



'గ్రేటర్' నీటి సరఫరా విభాగం అధికారుల అండదండలతో ఆదాయానికి తూట్లు పొడిస్తున్నారు. నకిలీ చలానాలతో 'గ్రేటర్'కు కుచ్చుటోపీ పెడుతున్నారు. నాలుగు నెలలు తిరగకముందే.. మరోమారు ఫోర్జరీ చలానాల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఫోర్జరీ చలానాలతో జీవీఎంసీ ఖజానాకు కుచ్చుటోపీ పెడుతున్నా.. ఇంజనీరింగ్ అదికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నీటి సరఫరా విభాగంలోని అధికారులు అండదండలు.. సిబ్బంది చేతివాటంతో.. లక్షలాది రూపాయలు నష్టం కలిగిస్తున్నా.. జీవీఎంసీకి నష్టంచే కూర్చుతున్న నీటి సరఫరా ట్యాంకర్ల యజమానులకు మాత్రం ఆయా రిజర్వాయర్లలో రాజభోగం కల్పిస్తున్న ట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెదవాల్తేరు సమీపంలోని డాక్టర్స్ కాలనీలో ఫోర్జరీ చలానాలతో.. నీటి ట్యాం కర్లను నింపుకుంటున్న అంశం బహిర్గతమై.. వారం రోజులు గడుస్తున్నా.. ఇంజనీరింగ్ ఉన్నతాధికా రులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. దాదాపు ఆరు ట్యాంకర్లకు యాజమానిగా.. సివిల్ కాంట్రాక్టర్‌గా వున్న ఓ వ్యక్తి గత నాలుగైదు నెలలుగా నకిలీ (ఫోర్జరీ) చలానాలను అందజేసి... ట్యాం కర్లలో నీటిని నింపుకొని.. వ్యాపారం చేసుకుంటున్న విషయం తెరపైకి వచ్చింది. ఆ వ్యక్తి వారం రోజుల్లో 150కి పైగా ఫోర్జరీ చలానాలను అందజేసినట్టు బహిర్గతమైంది. ఫోర్జరీ చలానా అందజేస్తున్న అంశం వెలుగులోకి వచ్చినా...స్థానికంగా వుండే వర్క్ ఇన్‌స్పెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు అండదండలతో.. ఆ నీటి ట్యాంకర్ల యాజమానిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మరింత విడ్డూరంగా వుంది.

### ఈ ఏడాది ఏప్రిల్‌లో టిఎస్సార్‌లో...

ఈ ఏడాది ఏప్రిల్‌లో టిఎస్సార్(పట్టణ నీటి సరఫరా రిజర్వాయర్)లో ఫోర్జరీ చలానాలతో... నీటిని చౌర్యం చేస్తున్న అంశం తెరపైకి వచ్చినా.. సంబంధిత అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదనే వాదన వినిపిస్తోంది. సాక్షాత్తు సంబంధిత ఓ వర్క్ ఇన్‌స్పెక్టర్ హస్తమున్నా... ఇక్కడ నుంచి బుచ్చిరాజపాలెం రిజర్వా యర్‌కు బదిలీచేసి.. అధికారులు చేతులుదులుపుకున్నట్టు ఆరోపణలు వున్నాయి. టిఎస్సార్‌లో వెలుగుచూసిన ఫోర్జరీ చలానాల అంశం ఏడాది కాలంగా జరుగుతుందంటూ విచారణలో నిగ్గుతేలినా.. ఓ కార్మిక యూని యన్ వత్తిడితో ఉన్నతాధికారులు మౌనం వహించినట్టు ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణంలో ప్రమేయము న్న సిబ్బందితో పాటు నకిలీ చలానాలను అందజేసిన ట్యాంకర్ల యజమానిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం.

### ఎందుకింత ప్రేమ!

నకిలీ చలానాలతో 'గ్రేటర్'ను మోసం చేస్తూ... ఆదాయానికి గండి కొడతున్న ట్యాంకర్ల యాజమానులపై ఉన్నతాధికారులు ఎందుకింత ప్రమే చూపిస్తున్నారో అర్థం కావడంలేదనే వాదన తోటి ట్యాంకర్ల యాజమానుల నుంచి వినిపిస్తోంది. పెదవాల్తేరు సమీపంలో డాక్టర్స్ కాలనీ బ్లాక్ 6 రిజర్వాయర్‌లో నకిలీ చలానాల అంశం వెలుగులోకి వచ్చి.. వారం రోజులు గడుస్తున్నా.. అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోక పోగా... ఎవరైతే ట్యాకర్ల యాజమానితో కుమ్మక్కయ్యారో.. ఆ సిబ్బంది.. ఇంజనీరింగ్ అధికారుల కు రెడ్ కార్పెట్ వేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయ. ఈ నకిలీ చలానాల అంశంపై యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకుంటోందో వేచిచూడాలి.

## విశాఖలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

9వ పేజీ తరువాయి ..

దళితులను విభజించడం దుర్మార్గమని పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా వర్గీకరణ జరగలేదన్నారు. పక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సుప్రీం కోర్టు ఆర్డర్ను పక్కన పెట్టారని, కానీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రయోజనాల కొరకు వర్గీకరణ తెస్తున్నారన్నారు. ఉత్తర భారత దేశంలో ఎస్సీల్లో 90 శాతం మాదిగలు ఉన్నారని, దక్షిణ భారతదేశంలో ఎస్సీల్లో, 90 శాతం మాలలో ఉన్నారని తెలిపారు. దళిత విభజన వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిందన్నారు. రాష్ట్ర విభజన లాగే దేశ విభజన కూడా జరిగే ప్రమాదం ఉందన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోడీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణను వెనక్కి తీసుకోవాలని సున్నితంగా సూచించారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అశోక్ బాబు, దాసరి చెన్న కేశవులు ప్రసంగించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతం పెంచాలన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ కేటగిరి వర్తింపజేయాలన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగిపోయిందన్నారు. అన్నదమ్ముల కలిసి ఉన్న దళితులను మాల మాదిగ పేరుతో విడగొట్టి, సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో అనగదొక్కే కుట్ర జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు, చెన్నకేశవులు, డాక్టర్ రాజేంద్ర, కేబీఆర్ అంబేద్కర్, సూర్యారావు, ప్రకాష్, శరత్ బాబు, ఎం.నాగ మల్లీశ్వరి, గుంజా చింతయ్య, వెంకట్రావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విశాఖ చేరుకోనున్న నేపాల్ నుంచి తెలుగువారు

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు నేటి మధ్యాహ్నం విశాఖ చేరుకోనన్నారు. ఇందులో ఎక్కువ శాతం ఉత్తరాంధ్ర వాసులు ఉండడం గమనార్హం. మధ్యాహ్నం 3.30 గంటలకు ఇండిగో ప్రత్యేక విమానంలో కాఠ్మాండ్ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారని సమాచారం. మంత్రి నారా లోకేష్ చొరవతో విమానాశ్రయ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధతో ఉత్తరాంధ్ర చేరుకుంటున్న నేపాల్ బాధితులు. ఈ మేరకు ఉత్తరాంధ్రతో పాటు ఇతర జిల్లాల కు ఆయా కుటుంబాలకు సమాచారం ఇవ్వడంతో విశాఖ విమానాశ్రయం కు కుటుంబ సభ్యులు చేరుకుంటున్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, NAGAMANI YERRAMILLI W/O VENKATA JAGAN MOHAN RAO PATNALA previously called YARRAMILLI NAGAMANI R/O 2-33, REKHAVANI-PALEM, BHEEMUNIPATNAM, VIZAG now changed my name from YARRAMILLI NAGAMANI to NAGAMANI YERRAMILLI Henceforth I will be called as NAGAMANI YERRAMILLI for all purposes. (Ro.No.22211)

★ I, VENKATA JAGAN MOHAN RAO PATNALA S/O VENKATA SATYA NARAYANA SASTRY PATNALA previously called VENKATA JAGAN MOHANA RAO PATNALA R/O 2-33, REKHAVANI PALEM, BHEEMUNIPATNAM, VIZAG now changed my name from VENKATA JAGAN MOHANA RAO PATNALA to VENKATA JAGAN MOHAN RAO PATNALA . Henceforth I will be called as VENKATA JAGAN MOHAN RAO PATNALA for all purposes. (Ro.No.22337)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# స్నాతకోత్సవ నిర్వహణపై అధికారులతో సమీక్ష

## నిర్వహణ బాధ్యతలను కమిటీలతో చర్చించిన అధికారులు -సమిష్టిగా పని చేస్తూ సమర్థవంతంగా నిర్వహించాలి




విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యా లయ నాత కోత్సవాన్ని సమిష్టిగా పనిచేస్తూ సమర్ధవంతంగా నిర్వ హించాలని ఏయు వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ సూచించారు. ఈరోజు ఆయన స్నాతకోత్సవ నిర్వహణపై వివిధ కమిటీల సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ రిసెప్షన్ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీ, సైటేషన్ కమిటీలు తమకు కేటాయించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేసే విధంగా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. స్నాతకోత్సవ మందిరానికి అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ భాగానికి ఆదేశించారు. ఈ సంవత్సరం స్నాతకోత్సవం నిర్వహించే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. స్నాతకోత్సవం లో డిగ్రీలు తీసుకునే వారి సంఖ్య, అవార్డులు, మెడల్స్ వంటివి సిద్ధం చేయాలని పరీక్షల విభాగానికి ఆదేశించారు. స్నాతకోత్సవంలో విద్యార్థులతో పాటు వారి కుటుంబ సభ్యుల సైతం హాజరఉంటారని దీన్ని దృష్టిలో ఉంచుకొని సీటింగ్ అరేంజ్మెంట్‌లో పటిష్టంగా నిర్వహించాలన్నారు. సిబ్బందికి, విద్యార్థులకు పాసులు మంజూరు చేసే విధానంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్నాతకోత్సవ మందిరంలోకి ప్రవేశం, బయటికి వెళ్లే మార్గాలు వేరువేరుగా ఉంచాలని సూచించారు. పనులను త్వరితగతిన పూర్తి చేస్తూ ప్రగతిని ఎప్పటికప్పుడు కమిటీ చైర్మన్ కు తెలియజేయాలని సభ్యులకు చెప్పారు. ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బాణసంచా విక్రయాలపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం

## వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు -రూ.2 లక్షల 66 వేల విలువ చేసే బాణాసంటే స్వాధీనం -పోలీసుల అదుపులో ముగ్గురు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో విశాఖలో అక్రమ బాణాసంచా విక్రయాలు జోరందుకున్నాయి. విశాఖలో కొందరు ఎటు వంటి అనుమతులు లేకుండానే దర్జాగా బాణా సంచాను విక్రయిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కు సమాచారం అందింది. దీంతో సీపీ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ సిఐలు భాస్కరరావు, అప్పలనాయుడు నేతృ త్వంలోని ఎస్సై భరత్ కుమార్ రాజు తమ సిబ్బందితో కలిసి వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్రమ బాణాసంచా వ్యక్రియ లపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి కురుపాం మార్కెట్లో అనధికారికంగా బాణాసంచ విక్రయిస్తున్న పాలూరి వం ప్రసాదను అదుపులోని తీసుకున్నారు. అతని నుండి రూ.2 లక్షల 6 వేలు విలువచేసే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో వ్యాపారి బండారు అప్పలరాజు అనే వ్యాపారి నుండి రూ.50 వేలు విలువ చేసే బాణాసంచా సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొట్టా భవాని శంకర్ అనే వ్యాపారి వద్ద నుండి రూ.10 వేలు విలువచేసే బాణా సంచా సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీరిని తదుపరి విచారణ నిమిత్తం సంబంధిత పోలీసులకు అప్పగించారు.

# పద్మనాభం మండలంలో వర్షాలకు దెబ్బతిన్న బొప్పాయి పంట

పద్మనాభం,సెప్టెంబరు 10, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీవర్షాలకు మండలంలో పలు గ్రామాలలో బొప్పాయి పంట తీవ్రంగా దెబ్బతింది. దీంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. నర్సాపురం, రెడ్డిపల్లి, కోరాడ, దువ్వపేట, లింగన్నపేట, శేరీ ఖండం, సుంకరపేట, గ్రామాల లో సంవత్సరం క్రితం వేసిన బొప్పాయి పంట ప్రస్తుతం కాయలతో ఉంది. మరొక నెలరోజులలో చేతికి రావాల్సిన పంట వర్షం పాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి పెట్టిన పెట్టుబడులు సుమారు 40 వేల రూపాయలకి నలభై రూపాయలు కూడా చేతికి రాలేదని రైతులు వాపోయారు.తమకి ఈ బొప్పాయి పంట తప్ప వేరే పంటలు సాగుచేయలేదని రైతులు చెప్పారు. తిరిగి ఈపంట వేయడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వారు కన్నీరు పెట్టుకుంటున్నారు. వర్షాలకి దెబ్బతిన్న బొప్పాయికి నష్టపరిహారం ఇచ్చి తమ కుటుంబాలను ఆదుకోవాలని రైతులు కోరారు.

# బ్లూమ్‌బర్గ్ మేయర్స్ ఛాలెంజ్ 2025లో జివిఎంసి

## వాతావరణ స్థితిస్థాపకత కోసం వార్డు 19లో విశాఖ-ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ వి పుల్ వేదిక ద్వారా ప్రజల ఆలోచనలకు ఆహ్వానం - జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025లో ప్రపంచ వ్యాప్తంగా ఎంపికైన 50 ఫైనలిస్ట్ నగరాలలో ఒకటిగా నిలిచిందని, పట్టణ సమస్యలకు వినూత్నమైన పరిష్కారాలు కనుగొనడంలో అంతర్జాతీయ గుర్తింపుగా ఈ గౌరవం లభించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా, జివిఎంసి వైజాగ్-ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ (వి. ఫుల్) మోడల్‌ను పరీక్షిస్తూ, వార్డు 19లో శివ గణేష్ నగర్‌లో వాతావరణ స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి ప్రజల ఆలోచనలు, సూచనలను ఆహ్వానించడం అయినదని మంగళవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తన చాంబర్లో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ "99 దేశాల నుండి 600 కంటే ఎక్కువ నగరాల మధ్య, బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025 ఫైనలిస్ట్‌గా విశాఖ ఎంపిక కావడం విశాఖ నగరానికి గర్వకారణమన్నారు. ఇది ప్రజా-కేంద్రీకృత వినూత్నమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో జివిఎంసి కట్టుబాటును ప్రతిబింబిస్తుందన్నారు. వీ పులు వేదిక ద్వారా ప్రజలు, సంస్థలు, సాంకేతిక నిపుణులు కలిసి కో - క్రియేషన్ పద్ధతిలో పరిష్కారాలు కనుగొనేందుకు ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. గతంలో వార్డు 41లో నిర్వహించిన కో- క్రియేటివ్ వర్క్‌షాప్‌లు చిన్నవయినప్పటికీ ప్రభావవంతమైన పరిష్కారాలను అందించాయన్నారు. ఆ అనుభవంతో, ఇప్పుడు మేము ఈ ప్రోటోటైప్‌ను వార్డు 19కి విస్తరించి, ముఖ్యంగా వరదలు, తుఫానులు, ఉష్ణ తరంగాలతో అధికంగా ప్రభావితమయ్యే మత్స్యకార కుటుంబాల సమస్యలపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ప్రతి పౌరుడు ముందుకు వచ్చి తమ ఆలోచనలు, సూచనలను పంచుకోవాలని,.ప్రతి ఆలోచన విలువైనదేనని, సమిష్టి జ్ఞానం, చర్యల ద్వారా బలహీన వర్గాలను రక్షించి, మరింత బలమైన, సురక్షితమైన, స్థితిస్థాపకమైన విశాఖపట్నం నిర్మించవచ్చునని కమిషనర్ తెలిపారు. జివిఎంసి అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు లేదా ప్రచార పోస్టర్‌లో ఇచ్చిన క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు భాగస్వామ్యంతో ఆలోచనలను, సూచనలను పంచుకొని సహకరించాలన్నారు. సెప్టెంబర్ నెలలో వార్డు 19లో జివిఎంసి కో క్రియేటివ్ వర్క్‌షాప్‌లు నిర్వహించనుందని, వాటిలో ప్రజలు, వార్డు సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, సాంకేతిక నిపుణులు కలిసి సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను రూపుదిద్దుతారన్నారు. సంబంధిత వివరాల కోసం స్థానిక వార్డు సచివాలయాన్ని సంప్రదించవచ్చునని, యువత, సంఘాలు, ఎన్జీవోలు, వ్యాపార, విద్యాసంస్థలు సహా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి విశాఖ భవిష్యత్తు స్థితిస్థాపకతను నిర్మించడంలో భాగస్వామ్యం కావాలని జీవీఎంసీ కోరుకుంటుందని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ఎస్ ఆర్ యు ప్రతినిధి స్వప్న, వి-ఫుల్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇమ్మానుయేల్, జూనియర్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ఆఫీసర్ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో గడప గడపకు బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ



ఆరిలోవ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు ఆదర్శ్ నగర్ బూత్ నంబర్ 76లో గడప గడపకు బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో,వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో గడప గడపకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నన్ని ఏళ్లు వీధి వ్యాపారులకు, చిరు వ్యాపారులకు ప్రతీ సంవత్సరం జగనన్న తోడు అనే పథకం ద్వారా వారి బ్యాంకు ఖాతాలో పూర్తి వడ్డీ లేని రుణాలను అందించి చిరు వ్యాపారులకు కొండంత అండగా ఉన్న ప్రభుత్వం గత వైసీపీ ప్రభుత్వం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరిచిపోయి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు,యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీరామ్, 76 బూత్ ఏజెంట్లు గురువులు తోపాటు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# రైతులపై రాజకీయాలు చేయొద్దని హెచ్చరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



నర్సీపట్నం, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ రైతులపై రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. వైఎస్సార్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే గణేష్ రాష్ట్రంలో నియోజకవర్గంలో యూరియా దొరకడం లేదంటూ అబద్ధాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ ఉద్దేశిస్తూ మీరు ఎంత పంట పండిస్తున్నారు. ఎంత యూరియా కావాలి ఇస్తాం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కానీ నర్సీపట్నం నియోజకవర్గం లో కానీ యూరియా కొరత ఎక్కడా లేదని ప్రతి చోటా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రైతులపై సానుభూతి ఉన్నట్లు నటిస్తున్నారని విమర్శించారు. మీ ప్రభుత్వ కాలంలో రైతులు పండిరచిన పంటను కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించలేదని గుర్తుచేశారు. అయితే కూటమి ప్రభుత్వంలో పంటలను సకాలంలో కొనుగోలు చేయడమే కాకుండా రైతులకు సకాలంలోనే డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా మీ ప్రభుత్వంలో కొనుగోలు చేసిన పండకు కూడా మేమే డబ్బులు చెల్లించామని గుర్తు చేశారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని అన్నారు. రక్తదానం కోసం పిలుపు ఇస్తే సుమారు 1046 మంది రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ప్రాణదాతలుగా నిలిచారని తెలిపారు. దీనిపైన కూడా రాద్ధాంతం చేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. రాష్ట్రం ప్రజలు మీకు 11సీట్లు మాత్రమే ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు నర్సీపట్నం నియోజకవర్గం లోని రైతుల కోసం అత్యాధునిక పరికరాలతో భారీఆ మేళా నిర్వహించామని తెలిపారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులకు ఎక్కడా నష్టం జరగకుండా చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# విశాఖలో చెలరేగిన దొంగలు

## ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 5 ఇళ్లలో చోరి -11 తులాల బంగారం, 20తులాల వెండి, రూ15 నగదు మాయం

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో దొంగలు మరోసారి చెలరేగిపోయారు.. ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏకంగా ఐదు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు.. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. ముందుగా రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళికతో బుధవారం రాత్రి తాళాలు వేసిన ఇళ్లల్లోకి ప్రవేశించి 11 తులాల బంగారం, 20తులాల వెండి, రూ15 నగదును తస్కరించినట్లు తెలుస్తోంది.. సమాచారం అందుకున్న క్రైమ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్ ను రంగంలోకి దించారు.. నేరాలు జరిగిన ప్రదేశాల్లో ఆధారాలు సేకరించారు.. డిసిపి లతా మాధురి చేరుకొని నేరాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. సీసీ ఫుటేజ్‌లను పరిశీలించి లభ్యమైన ఆధారాలతో దర్యాప్తు గావించి నేరేస్తులను పట్టుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.. ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకేరోజు జరిగిన దొంగతనాల నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు..

# చింతూరు డిడిఒగా పదోన్నతి పొందిన ఎండిఒ విజయకుమార్‌కి ఘనసన్మానం



పద్మనాభం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన డిడిఓగా పదోన్నతి పొందిన పద్మ నాభం మండల ఎండిఓ కె విజయకుమార్ ను బుధవారం మండల పరిషత్ కార్యా లయంలో మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ, ఎఎంసి చైర్మన్ కురిమిన రామ స్వామినాయుడు, మాజీ జెడ్పీటీసీ దామోదర రావు, కంటుబోతు ఎర్రినాయుడు ఘనంగా సన్మానించారు. అలాగే ఎండిఓ చేసిన సేవలను వారు కొనియాడి అభినందించారు. అభివృద్ధికి సహకరించిన మండల నాయకులకు, ప్రజలకు, అధికారులకి విజయకుమార్ కృతజ్ఞతలు తెలుపారు.

# ఎయిమ్స్ కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ బి.సుగుణకు దక్కిన మరో అరుదైన గౌరవం

విశాఖపట్నం సెప్టెంబరు 10, ప్రభాతవార్త



సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్వారకా నగర్ ఫోర్త్ లైన్‌లోని ఎయిమ్స్ కాలేజీ నందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా ఏర్పాటైన సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యకలాపాలను ఇంస్టాగ్రామ్, పత్రికలలో తిలకించి ఆకర్షితులై ఆయనకు మీడియాపై ఉన్న అభిమానంతో సంబంధిత సిజెడబ్ల్యూ టీంతో సంప్రదింపులు జరిపారు. సుగుణకి మీడియా పట్ల ఉన్న ఆసక్తిని గౌరవించి, ఆయన గతంలో చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఎయిమ్స్ కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ సుగుణ గౌరవాధ్యక్షులు పదవికి అర్హుడని సీజెడబ్ల్యు కమిటీ నిర్ణయం తీసుకొని ఎయిమ్స్ కాలేజీ ఆవరణలో ఆయన చాంబర్లో పత్రిక సముఖంగా ఆయనను గౌరవ అధ్యక్షులుగ ప్రకటిస్తూ దుశాలవతో ఆయనను సత్కరించి పుష్పగుచ్ఛం అంద జేసిన సిజెడబ్ల్యూ అధ్యక్షులు శ్రీమంతుల మనోజ్ కుమార్ ఉపాధ్యక్షులు రేగిడి రూప గుణశేఖర్, కార్యవర్గ సభ్యులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ సుగుణ సిజెడబ్ల్యూ టీంకి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తను అందుబాటులో ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుల గురించి మాట్లాడే అర్హత ఉమా శంకర్ గణేష్‌కు లేదు

## కౌన్సిలర్ ధణమిరెడ్డి మధు



విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌రైతుల కోసం నిన్న నిర్వహించిన నిరసనపై 24వ వార్డు కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు తీవ్రంగా విమర్శలు చేశారు. రైతుల గురించి మాట్లాడే అర్హత ఉమా శంకర్ గణేష్‌కి లేదని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో రైతుల వద్ద విత్తనాల కోసం ముందుగానే డబ్బులు వసూలు చేసేవారని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే హక్కు జగన్మోహన్‌రెడ్డికి లేదని ధనమిరెడ్డి మధు వ్యాఖ్యానించారు రైతులు ఎంతో కష్టపడి పండిరచిన మామిడి పంటను రోడ్లపై వేసి ట్రాక్టర్లతో తొక్కించిన జగన్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం హ్యాస్పాస్పదమన్నారు.నర్సీపట్నం నియోజకవర్గంలోయూరియా లభ్యతపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇప్పటికే విలేకరుల సమావేశంలో లెక్కలతో వివరించినా మీరు అది లేదని అంటున్నారని తెలిపారు. దమ్ముంటే చిత్తశుద్ది ఉంటే నిరూపించాలని ఉమా శంకర్‌గణేష్ సవాలు విసిరారు. రైతుల కోసం చేసిన ర్యాలీలో నిజమైన రైతులు ఎవరూ కనిపించలేదని తెల్లచొక్కాలు వేసుకున్న నాయకులు మాత్రమే ఉన్నారని ఎద్దేవా చేశారు. 2014 నుంచి 2019 వరకు మీరు చెప్పిన అబద్ధలు మాటలు ప్రజలు నమ్మి మోఓఆసపోయారని ఇప్పుడు ప్రజలు మళ్ళీ నమ్మే పరిస్థితి లేదని అన్నారు. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో రైతులు ఒకే పంటతో సరిపెట్టుకునేవారని అది కూడా వర్షపునీరుపైన ఆధారపడి ఉండేదని అన్నారు. ప్రస్తుతం రైతులు రెండు పంటలు పుష్కలంగా పండిస్తున్నారని దీనికి కారణం అయ్యన్నపాత్రుడు కృషి అని వివరించారు. గతంలో తాండవ గేట్లు రావణపల్లి గేట్లును మరమ్మత్తులు చేయకపోవడం వల్ల నీరు వృధాగా పోయేదని అందువల్ల చివరి పంట వరకు నీరు అందకపోయేదని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు అయ్యన్నపాత్రుడు ప్రయత్నాలతో చివరి పంట వరకు నీరు అందుతున్నదని అన్నారు.రైతులను తప్పుదారి పట్టిస్తూ అబద్దపతు మాటలు అసత్య ప్రచారాలు చేయవద్దని ధనమిరెడ్డి మధు హెచ్చరించారు.

# తూర్పులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఆరిలోవ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 12, 13 వార్డుల్లో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగ పూడి రామకృష్ణ బాబు హాజరై పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. 12,వ వార్డు పెదగదిలి శివాలయం వీది, కొండవాలు ప్రాంతాలలో సుమారు, 65.35,లక్షలు రూపాయిలతో సీసీ రోడ్లు, కాలువలు, నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే కొండవాలు ప్రాంతాలలో రక్షణ గోడలు (రిటైనింగ్ వాల్స్) నిర్మాణం పూర్తి చేశామని, అలాగే, యుజిడి పనులు కూడా ఈ వారంలోనే ప్రారంభిస్తామనీ, ఇంకాఏమైనా పెండింగ్‌ఉంటే ప్రతిపాదన లు తయారు చేయాలనీ జీవీఎంసీ, ఇంజినీరింగ్ అధికారులు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ ఈ వెంకట్రావు, టిడిపి నాయకులు ఒమ్మి సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, బుడుమూరు గోవింద్, ఏడువాక సన్యాసిరావు, దువ్వి సంతోష్, జనసేన నాయకులు ధూళి రఘు తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డు వెర్నిదుర్గా నగర్ లో సిసి రోడ్లు, కాలువలకు ఎమ్మెల్యేతో పాటు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత హాజరై పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి 29 లక్షల రూపాయల నిధులతో వేర్ని దుర్గా నగర్, శివాజీ నగర్‌లో రహదారులు, కాలువలు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. పనులను సత్వరమే ప్రారంభించి, సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, టిడిపి నాయకులు పాత్రికొండ ధర్మారావు, యల్లమిల్లి సురేష్, తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, వడిసెల శ్రీను కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు టైటాన్స్ తీన్‌మార్

## వరుసగా మూడో విజయం సాధించిన టైటాన్స్

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



ప్రొ కబడ్డీ లీగ్ (పీకెఎల్) సీజన్ 12లో తెలుగు టైటాన్స్ హ్యాట్రిక్ విజయం సాధించింది. సీజన్లో తొలి రెండు మ్యాచుల్లో నిరాశపరిచిన తెలుగు టైటాన్స్.. సొంతగడ్డపై తమ చివరి మ్యాచ్‌లో చెలరేగింది. బుధ వారం విశాఖ పట్నంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన పీకెఎల్ లీగ్ మ్యాచ్‌లో యు ముంబాపై 45-37తో తెలుగు టైటాన్స్ ఎనిమిది పాయింట్ల తేడాతో గెలుపొందింది. తెలుగు టైటాన్స్ ఆల్‌రౌండర్ భరత్ (13 పాయింట్లు) సూపర్ టెన్‌తో మెరువగా.. రెయిడర్లు విజయ్ మాలిక్ (5 పాయింట్లు), చేతన్ సాహు (6 పాయింట్లు) రాణించారు. యు ముంబా తరఫున రెయిడర్ సతీశ్ కన్నన్ (6 పాయింట్లు), సునీల్ కుమార్ (6 పాయింట్లు) రాణించారు. పీకెఎల్12లో తెలుగు టైటాన్స్ ఐదు మ్యాచుల్లో మూడో విజయం సాధించగా.. యు ముంబా ఐదు మ్యాచుల్లో రెండో పరాజయం చవిచూసింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో తెలుగు టైటాన్స్ మూడో స్థానానికి ఎగబాకింది.

# ఏయూ వేదికగా ఈ ఏడాది సౌత్ ఇండియా యూనివర్సిటీ పురుషులు క్రికెట్ పోటీలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఏయూ వేదికగా ఈ ఏడాదిసౌత్ ఇండియా యూనివర్సిటీ పురుషులు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమెఆహన్ వెల్లడిరచారు. ఏయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ 2025, 26 సంవత్సరాంతర సమావేశంలో ఏయూ వ్యాయామ విద్యావిభాగంలో ఆచార్య ఎన్ విజయమెఆహన్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జరిగే ఇంటర్ కాలిజియట్ క్రీడలు నిర్వహణ గురించి వివరించారు. సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ మెన్ టోర్నమెంన ఏయూ వేదిక నిర్వహించనున్నామని తెలిపారు. ఈనెల 19న ఆర్చరీ పురుషుల మహిళల విభాగంలో యూనివర్సిటీ జట్టు ఎంపిక ఉంటుందని 25యెఆగా పురుషులు, మహిళల జట్టు ఎంపిక ఉంటుందన్నారు. ఈ ఏడాది ఇంటర్ కాలిజెట్ క్రీడలు మహిళలు పురుషులు విభాగంలో జరుగుతాయని తెలిపారు. కబడ్డీ, హాకీ, ఫుట్బాల్ క్రికెట్ హ్యాండబాల్, ఖో ఖో బాస్కెట్బాల్ బాక్సింగ్ కిక్ బాక్సింగ్ తదితర క్రీడలు మహిళలు పురుషులు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐదు జిల్లాకు చెందిన అనుబంధాకళాశాల క్రీడకారులు పాల్గొంటారని తెలిపారు. ఇంటర్ కాలేజీ యట్ లో ఎంపికైన క్రీడాకారులు సౌత్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ పల్లవి మాట్లాడుతూ శతాబిద్ది ఉత్సావాల్లో భాగంగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించెందుకు ప్రతీపాదనలు ఏ యూ అధికారులకు పంపామన్నారు.ఎంఆర్ కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాసుదేవరాజు, డాక్టర్ కిరణ్మయి డాక్టర్ ఎల్ బి కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మణరెడ్డి, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈఏడాది పి హెచ్డి అవార్డు పొందిన డాక్టర్ ఎ వి ఎన్ కళాశాల పిడి డాక్టర్ గోఎపికృష్ణ అనిట్స్ కళాశాల పి డి వేణుగోపాల్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మన్యం విశాఖపట్నం, విజయనగరం జిల్లాల ఎఫిలియేషన్ కళాశాల పిడిలు, లెక్చరర్స్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పాల్గొన్నారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/10/2025 11:47 PM Page 1






## డీఎస్పీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

**నర్సీపట్నం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**



నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, టౌన్ ఎస్సై ఉమామహేశ్వరరావు నేతృత్వంలో బుధవారం నర్సీపట్నం బాలయోగి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా పాఠశాల నుంచి అయ్యన్నపాలెం వరకు మత్తు పదార్థాల నిర్మూలన, పోక్సో నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 నుంచి శ్రీదేవి శరన్నవరాత్రుల 5వ మహోత్సవాలు

**నర్సీపట్నం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**



నర్సీపట్నం రామారావుపేట ఇండేన్ గ్యాస్ ఆఫీస్ ఎదురుగా గల నర్సీపట్నం గ్రామ పంచాయతీ ప్రథమ అధ్యక్షులు దస్ప్రాల రామారావు పంతులు కుమారుడు రాఘవేంద్ర పంతులు ఇంటి వద్ద ఈ నెల 22 నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రుల 5వ మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆ మేరకు బుధవారం ఈ మహోత్సవాల కరపత్రాలు దస్ప్రాల రాఘవేంద్ర దంపతులచే ఆవిష్కరించారు. అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 17న బుధవారం ఉదయం 10.40 నిమిషాలకు రాట వేయడం జరుగుతుందన్నారు. 22వ తేదీ సోమవారం ఉదయం 10.20నిమిషాలకు కలశ స్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. 22 నుంచి అమ్మవారు వివిధ అలంకరణలలో దర్శనమిస్తారన్నారు. 22న శ్రీబాలత్రిపుర సుందరిదేవి, 23న శ్రీగాయత్రిదేవి, 24న శ్రీఅన్నపూర్ణాదేవి, 25న శ్రీకాత్యాయనిదేవి, 26న శ్రీమహాలక్ష్మీదేవి, 27న శ్రీలలితా త్రిపుర సుందరిదేవి, 28న శ్రీమహాచండీ దేవి, 29న శ్రీసరస్వతిదేవి, 30న శ్రీదుర్గాదేవి, అక్టోబర్ 1న శ్రీమహిషాసురమర్దినిదేవి, 2న శ్రీరాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తారని చెప్పారు. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం కుంకుమ పూజలు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా ఈ నెల 24న మధ్యాహ్నం 3 గంటలకు అమ్మవారి సారె ఊరేగింపు ఉంటుందని, 26న సాయంత్రం 6 గంటలకు భజన, భవానీలకు భిక్ష ఏర్పాట్లు చేశామని చెప్పారు. అలాగే 27న మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు. 28వ తేదీ ఆదివారం సాయంత్రం దీపారాధన, 29న సోమవారం ఉదయం పిల్లలచే సరస్వతిదేవి పూజలు నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 4న శనివారం మధ్యాహ్నం డప్పులతో, భజనలతో అమ్మవారి ఊరేగింపుతో నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కావున భక్తులందరూ విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మహోత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ వారు తెలిపారు.

## ఆది గణపతి వద్ద 234 కిలోల లడ్డు ప్రసాదం ఏర్పాటు

**చోడవరం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



చోడవరం హార్డింగ్ రెస్ట్ హౌస్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న 63 అడుగుల ఆది గణపతి విగ్రహం వద్ద పూర్వ విద్యార్థులు 234 కిలోల లడ్డు ప్రసాదాన్ని సమర్పించారు. చోడవరంలో 1983లో 10వ తరగతి చదువుకున్న న్యాయవాది డేవిడ్, అడప శ్రీనివాసరావు మిత్ర బృందం ఈ లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం మేళ తాళాలు తప్పిడి గుళ్ళు కోలాటాలు మందు గుండు సామాగ్రితో చోడవరం పురవీధుల్లో లడ్డు ప్రసాదాన్ని ఊరేగించి ఆది గణపతికి సమర్పించారు. చోడవరం చరిత్రలో మొట్టమొదటిసారిగా 63 అడుగుల గణపతి విగ్రహాన్ని సిడివిఎం ఫౌండేషన్ సద్భావ టీం వారు ఏర్పాటు చేశారు. చోడవరం ప్రాంత అభివృద్ధిని కాంక్షించి నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి నిర్వాహకులను ప్రోత్సహిస్తూ లడ్డు ప్రసాదాన్ని స్వామివారికి సమర్పించారు. దీంతో నిర్వాహకులు దాతలను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా న్యాయవాది డేవిడ్ మాట్లాడుతూ చోడవరం చరిత్రలో ఎలాంటి కార్యక్రమం ధైర్యంగా చేపట్టడం అభినందనీయమని ఇది చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడుతూ నిర్వాహక బృందాన్ని అభినందించారు. అనేకమంది భక్తులు ఈ లడ్డు ప్రసాద్ దాన్ని దర్శించుకుంటున్నారు.

## ఘనంగా మృత్యుంజయ హోమం

**చోడవరం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



చోడవరంలో నిర్వహిస్తున్న 63 అడుగుల ఆది గణపతి విగ్రహం వద్ద బుధవారం మృత్యుంజయ హోమం ఘనంగా జరిగింది. లోక కళ్యాణర్థం ఇప్పటికే గణపతి హోమం, రుద్ర హోమం నిర్వహించిన సద్భావ టీం సభ్యులు తాజాగా మృత్యుంజయ హోమం నిర్వహించారు. త్వరలో గణపతి కళ్యాణం కూడా నిర్వహిస్తామని చెప్పారు. చోడవరం ప్రాంత అభివృద్ధిని కాంక్షించే ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన సి డి వి ఎం ఫౌండేషన్ సద్భావత్ టీం సభ్యులు మరో అడుగు ముందుకేసి 63 అడుగుల భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్‌లో పాల్గొన్న బత్తుల

**చోడవరం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



అనంతపురం లో బుధవారం నిర్వహించిన "సూపర్ సిక్స్ సూపర్ హిట్" బహిరంగ సభ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు పాల్గొన్నారు. అలాగే అర్బన్ ఫైనాన్స్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులను సత్కరించిన వాకింగ్ రాక్స్

**చోడవరం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**



జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన ఇద్దరు ఉద్యోగులను బుధవారం చోడవరం వాకింగ్ రాక్స్ ఘనంగా సత్కరించారు. జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు తీసుకున్న పి ఎస్ పేట హై స్కూల్ హెచ్ఎం పి మల్లికార్జున రావు నీ, జిల్లా ఉత్తమ టైపిస్ట్ ఉద్యోగిగా అవార్డు తీసుకున్న మాడుగుల మండల పరిషత్తు కార్యాలయం టైపిస్టు సిహెచ్ సింహాచలం నీ టైపిస్టు చోడవరం వాకింగ్ రాక్స్ మిత్రమండలి సభ్యులు చోడవరం వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ భవనంలో ఘనంగా సత్కరించి అభినందించారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు ఘనస్వాగతం పలకాలి..

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడారి ఆనంద్ కుమార్**

**ఎలమంచిలి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



పట్టణంలోని బిజెపి కార్యాలయంలోని ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడారి ఆనంద్ కుమార్, జిల్లా బిజెపి అధ్యక్షుడు పరుశురాం, జాతీయ కౌన్సిల్ మెంబర్ పిల్లా రామకుమారి , స్టేట్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ డైరెక్టర్ బి వి ఎస్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి ఎనలేని శక్తిని ఇచ్చారని, గతంలోని పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో కూడా భారతదేశం పై చేయి సాధించిందని ఇప్పుడు అమెరికా భారత్ పై పెత్తనం చేస్తానంటే ఊరుకునేది లేదంటూ దీటుగా సమాధానం చెప్పే ప్రపంచస్థాయి నాయకుడు, మన ప్రధాని, నరేంద్ర మోడీ అని అన్నారు. రానున్న రోజుల్లో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుల్లో నరేంద్ర మోడీ ఒకరిని అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం బిజెపి కూటమి ప్రభుత్వంలో ఒకరై ప్రజలకు అన్ని విధాల అండదండలుగా ఉంటుందని అన్నారు. జిఎస్టి అమలులో కూడా తగ్గుదల చేయడంతో చాలా వస్తువులు తక్కువ ధరికే లభించే అవకాశం ఉందని ఇది ఒక్క బీజేపీకే సాధ్యమని అది కూడా నరేంద్ర మోడీకే సాధ్యమని అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అనకాపల్లి జిల్లాకు రానున్న సందర్భంగా ఘనస్వాతం పలికేందుకు కార్యకర్తలు భారీగా తరలివచ్చి స్వాగతం పలకాలని అన్నారు. నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా రక్తదాన శిబిరం, ప్రభుత్వ గవర్నమెంటు ఆసుపత్రులు పాఠశాలల్లోనూ విధిగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి గ్రామంలోనూ మాజీ ఉద్యోగస్తుల తో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ గ్రామ అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుండి బిజెపిని మరింత పటిష్టంగా ఉండేలా చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిఎస్టి శాతం బాగా తగ్గించినందుకుగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శివ, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు పంచదార కుమారస్వామి, పప్పు ఈశ్వరరావు, ఆడారి చిన్న, పట్టణ మండల కమిటీ సెక్రటరీ సుందరపు సన్యాసిరావు(బాబ్జి) ఎల్లపు శేషు, అత్తిలి నూకరాజు, యువమోర్చా నాయకుడు పిట్ట దాసుబాబు,ఎల్లపు అయోధ్యపురి నాగరాజు,నాయకులు మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి రాట మహోత్సవం

**అనకాపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



గవరపాలెంలో సతకం పట్టులో కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో బుధవారం దుర్గ దేవి శరన్నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు బోగపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో ఆలయం వద్ద పందిరిరాట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ రాట పూజలో దంపతులు. పి వెంకట అప్పారావు, కోరుబిల్లిగంగాధర్ దంపతులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత ఏడాదివులే ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా దేవీ నవరాత్రులు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ డైరెక్టర్లు, శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ సభ్యులు, ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడిమాంబ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి, పాఠశాలలను పర్యవేక్షించిన ఎంపీడీవో " దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట సచివాలయం పరిధిలో ఉన్న పలు వార్డుల్లో బుధవారం ఉదయం ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు లు కలిసి అంగన్వాడి కేంద్రాల తో పాటు పాఠశాలలను పరిశీలించారు. ప్రధానంగా సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై నిర్వాహకులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్ర నిర్వహణ సంతృప్తి కలిగించిందని అంగన్వాడీ కార్యకర్తను అభినందించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఎటువంటి ఆహారం ఇవ్వాలనేది తెలియజేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి కార్యదర్శి సత్యం కు పలు సూచనలు చేశారు . ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శితో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ఆయనతోపాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## కొప్పాకలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**అనకాపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



జీవీఎంసీ 84వ వార్డ్ కొండకొప్పాక గ్రామం, ఎల్లరమ్మా కాలనీలో సిరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వద్ద బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరంని అమ్మ ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం వారి సహకారంతో జరిగిన ఈ శిబిరం లో కంటి రోగులు పాల్గొన్నారు. శంకర్ ఫౌండేషన్ ఒప్తమోలజిస్ట్ డా దీపక్ 85 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా 22 మందికి కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక చేశారు. అలాగే 3 కంటి పొరకి, 2 కంటి నరాలకి, 2 కంటి నల్ల గుడ్డు, 1 చిన్న పిల్లలో ఇబ్బందులకి, రెఫర్ చెయ్యడం జరిగింది. ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు పీ.ఎస్.గంగాధర్, యం.రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికి ముఖ్యంగా పేదలకు వైద్య సేవలు చేరువ చేయాలనే ముఖ్య ఉద్దేశం తో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,సర్జరీ కి ఎంపికైన వారందరికీ శంకర్ కంటి ఆసుపత్రి,విశాఖపట్నం బస్ ద్వారా తీసుకొనివెళ్లి , ఆపరేషన్ చెసి మళ్లీ బస్ లొ తిరిగి తీసుకొని రాబడునని చెప్పారు. ఈ కార్యక్రమం లో క్యాంప్ కోఆర్డినేటర్ సీహెచ్. అశ్విని కుమార్, వైద్య సిబ్బంది గిరిజ పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు రూ.25వేల వాహనమిత్ర ప్రకటించాలి

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు**

**నర్సీపట్నం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**




అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఆటో కార్మికులకు రూ. 25వేల వాహన మిత్ర ప్రకటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సీపట్నం పాత బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ కార్మికులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ ఫ్రీ బస్సు పథకంతో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. ఆటో కార్మికులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఎటువంటి భరోసా కల్పించలేదన్నారు. లక్షలాది మంది ఆటో కార్మికులు సర్వీసులు లేక ఫైనాల్స్ లు కట్టలేక, కుటుంబాలను పోషించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ఈ వర్షకాల అసెంబ్లీ సమావేశంలో ఆటో కార్మికులకు వాహనమిత్ర రూ. 25వేలు ప్రకటించాలన్నారు. అలా ఆటో విడి విభాగాలు, డీజిల్పై జీఎస్టీ రద్దు చేయాలని, ఆర్టీఓ సర్వీస్ లు అన్ని ప్రభుత్వమే నిర్వహించాలని, వాహనాలు ఎఫ్సి సర్వీస్లను నర్సీపట్నంలో చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆటో యూనియన్ నాయకులు సత్తిబాబు వేములపూడి, రాజు గుండుపాల, బంగారం నాతవరం, బాలకృష్ణ, సీహెచ్.యర్రవరం నానిబాబు, పాములవాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**నర్సీపట్నం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి భవననిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నంలో గల భవన నిర్మాణ కార్మికుల తో సమావేశమయ్యారు.అనంతరం రామ కృష్ణ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఈ నెల 15వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెప్పారు. సుమారు 7 సంవత్సరాలుగా సంక్షేమ బోర్డులో కార్మికులకు అందాల్సిన పథకాలను అమలు చేయలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిలిపివేస్తూ 12 14 మెమోను జారీ చేసి, ఇసుక కొడతా, కరోనాకాలం, నోట్ల రద్దు కష్టకాలంలో కార్మికులు ఏ రకంగా మోసం చేసిందో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కూటమి ప్రభుత్వం కూడా కార్మికులను మోసగిస్తుందని ఆరోపించారు. కావున కార్మికులు పోరాడితే తప్ప సంక్షేమ బోర్డును కాపాడుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు.కావున ఈనెల 15వ తేదీన కున తలపెట్టిన కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వర్షం పడితే అంతే... వీధులన్నీ జలమయం...

**ఎలమంచిలి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



వర్షం పడితే అంతే వీధులన్నీ కాలువ నీళ్లతో , వర్షపు నీళ్లతో రోడ్లన్నీ జలమయం అవుతాయి. ఇప్పటికీ మారని పరిస్థితి. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఒక ప్రక్క యానాద్రి కాలువ ఆధునీకరణ పనులు చేపట్టిన ఆ పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదు మరి అధికారులు దృష్టి ఎందుకు మార్చడం లేదో అర్థం కాని ప్రశ్న. వర్షం పడినప్పుడల్లా వీధులన్నీ జలమయం అవ్వడమే కాకుండా కాలవలో ఉన్న బురద అంత రోడ్లపై ఉండటంతో ఆ ప్రాంతంలో నివసించేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఉదయం ఎండ మధ్యాహ్నం వర్షం పడుతుంది. వాతావరణం అటు ఇటు ఉండటంతో పలు ఆరోగ్య సమస్యలు కూడా ప్రజలను వెంటాడుతుంది. సీజనల్ వ్యాధులకు బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నది. పట్టణంలో మున్సిపల్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని వర్షం పడిన తర్వాత కూడా కాలవ లోని నీళ్లు అన్ని రోడ్లమీద ప్రవహించడంతో ఆ ప్రాంతాలలో బ్లీచింగ్ తప్పనిసరిగా వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆటో డ్రైవర్లకు శుభవార్త చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఎలమంచిలి సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



వాహన మిత్ర ఆటో కార్మికులకు దసరా నుండి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై జిల్లా ఆటో మోటార్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి ఏసుదాసు మాట్లాడుతూ ఆటో కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఆటో స్పేర్ పార్ట్స్ ఇతర టాక్స్ తగ్గించాలని కూడా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు హాజరైన ప్రగడ నాగేశ్వరరావు, ధూళి రంగనాయకులు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలులో భాగంగా సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చి సందర్భముగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎన్డీఏ కూటమి పార్టీల తొలి ఉమ్మడి భారీ సభ అనంతపురంలో ఏర్పాటు చేశారు. ఈ భారీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సెక్రటరీ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు పాల్గొన్నారు.

## నవర నూకరాజు శర్మకు ఘన సన్మానం.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



గత 6 దశాబ్దాలుగా గ్రామానికి ,గ్రామంలో జరిగే వివిధ కార్యక్రమాలలో విశేషంగా సేవలందిస్తున్న సామాజిక సేవా కార్యకర్త నవర నూకరాజుశర్మను స్థానిక కృష్ణా క్లబ్ ఆవరణలో కొత్తపేట సిద్ధి వినాయక కమిటీ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ గ్రామంలో వినాయక నవరాత్రులు,దేవీ నవరాత్రులు,అన్నదాన కార్యక్రమాలతోపాటు ఇతర కార్యక్రమాల్లో కూడా ఆయన లేనిదే రక్తి కట్టదని, టైప్ మాష్టారుగా అందరూ అభిమానంగా పిలవబడే నూకరాజు శర్మ గ్రామంలో ఒక ప్రత్యేకత సంతరించుకున్నారని అన్నారు. ఆయన నేటివరకూ పొందిన సన్మానాలు,సత్కారాలూ అన్నీ ఇన్నీ కావు.ఆయన అందిస్తున్న సేవలకు గ్రామప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని, అభిమానాన్ని చూరగొన్నారని ఆచార్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేశెట్టి నాగు, లోవ కన్నారావు, దేశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.

## గ్రామీణ గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా కార్యదర్శి కుమార్ రాజు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని ఉపమాక అగ్రహారం గ్రామీణ గ్రంథాలయాన్ని బుధవారము ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్ర కుమార్ రాజు సందర్శించారు. గ్రంథాలయమునకు సంబంధించి రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. గ్రంథాలయములో చదువుతున్న లీడర్స్ వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. దాతల సహకారంతో గ్రంథాలయ అభివృద్ధి పనులు చేపట్టాలని, గ్రామ సచివాలయాల నుండి రావలసిన గ్రంథాలయ పన్ను సకాలంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులకు జమ అయ్యేటట్టు చూడాలని, రీడర్స్ సంఖ్య పెంచాలని, చదువరులకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని, చదువరులు కావలసిన పుస్తకాలు తీసుకునేందుకు ఆన్ డిమాండ్ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. గ్రంథాలయాధికారి జనార్ధన్ నిర్వహణ పట్ల, రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శి వెంట ఎలమంచిలి గ్రంథాలయాధికారి వి. ఆనంద్ ఉన్నారు.

## మాధవ్ పర్యటన విజయవంతం చేయాలి: బిజెపి నేతలు పిలుపు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బిజెపి రాష్ట్ర రథసారథిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా అనకాపల్లి జిల్లా పర్యటనకు గురువారం వస్తున్న మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాధవ్ ఘన స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు కదలిరావాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు పిలుపునిచ్చారు. బుధవారం నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు మాధవ్ రాక ఒక పండగ లాంటిదని, ఇదే కాకుండా భారత ప్రధాని మోదీ నాయకత్వంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఘనవిజయం సాధించడం మరో సంతోషకరమైన విషయం అని, ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తల తరలిరావాలని అన్నారు. ఇందుకు సంబంధించి స్వాగత ఏర్పాట్లు పెద్ద ఎత్తున అనకాపల్లిలో చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ పర్యటన విజయవంతం చేసే విషయంలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ముందుకు నడవాలని అన్నారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు పోలీనాటి నానాజీ, జిల్లా పార్టీ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు ,సీనియర్ పార్టీ నాయకులు అప్పారావు తదితరులు ఉన్నారు.




# వింత పురుగు కుట్టడంతో మహిళ మృతి: అడిషనల్ డియంహెచ్ఓ డేవిడ్

**రాజవొమ్మంగి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

లాగరాయి గ్రామంలో కొంతం జగత్ జనని (30సం) అనే మహిళ వింతపురుగు (స్క్రబ్ టైఫస్) కుట్టడంతో జ్వరానికి గురై ప్లేట్ లెట్ శాతం తగ్గి దాని వల్ల వైద్య సేవలు తిరస్కరించే పరిస్థితి ఏర్పడటంతో మరణించడం జరిగిందని రంపచోడవరం అడిషనల్ డి. యం. అండ్ హెచ్ ఓ డా. డేవిడ్ అన్నారు. బుధవారం లాగ రాయి పి. హెచ్. సి లో జరిగిన ప్రాతిశీలను సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 10 రోజులు క్రితం లాగరాయి పి. హెచ్.సి కి జ్వరంతో వచ్చి అనంతరం ఏలేశ్వరం ఓ ప్రైవేట్ హాస్పిటల్, కాకినాడలో ప్రవేటు హాస్పటల్ ప్లేట్ లెట్ తగ్గడంతో వైద్య సేవలు పొందటం జరిగిందన్నారు. అక్కడ నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందుతూ బుధవారం మరణించినట్లు వెల్లడించారు. ఈ రకం పురుగు డివిజన్ లో ఎక్కడ కన్పించలేదన్నారు. పురుగు కుట్టిన వెంటనే ఒళ్ళు నొప్పులు, ప్లేట్లెట్స్ తగ్గి చిరాకు ఏర్పడంతో బాటు శరీరంపై మచ్చలు వస్తాయన్నారు. వ్యాధి నిర్ధారణకు కూడా కాకినాడ ఆసుపత్రిలో మాత్రమే ఉందన్నారు. చికెన్ గున్యా కు కూడా కాకినాడలో మాత్రమే వ్యాధి నిర్ధారణకు సౌకర్యం ఉందని వెల్లడించారు. జ్వరాలు, కాళ్ళు వాపులు ఉన్నవారు వైద్య సేవలు పూర్తి అవ్వకుండా గ్రామాలను విడిచి వెళ్ళరాదని ప్రజలకు తెలియ జేస్తున్నారు. ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. చికెన్ గున్యా తో బాటు ఈ వింత పురుగు పై కూడా సర్వే చేయించి సకాలంలో వైద్య సేవలు అందటానికి కృషి చేస్తున్నట్లు డా. డేవిడ్ తెలిపారు. బుధవారం కింద్ర గ్రామంలో నలుగురు రాష్ట్ర స్థాయి ప్రత్యేక వైద్య నిపుణులు వచ్చి 21 మంది నుండి రక్తపూత సేకరణ చేసి కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ తీసుకొని వెళ్లారన్నారు. మూడు ప్రాంతాల్లో బుధవారం కూడా వైద్య శిభిరాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో డా. డేవిడ్, పి. హెచ్. సి చైర్మన్ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, డా. పావని, డా. శరత్ చంద్ర, ప్రత్యేక వైద్య నిపుణులు జి. సూర్యనారాయణ, డా. శ్రీనివాస్, పి. రాజేశ్వరి, కె. హరీష్, యంపి హెచ్.ఇ. ఒ లు దబ్బ విల్సన్ బాబు, గొడుగు నాగవాసు, సిబ్బంది పాల్గొన్నారు. కొంతం జగత్ జననికి సూర్య దీక్షిత్(6) అరేళ్ళ కుమారుడు ఉన్నారు.



## అధికారులతో టిడిపి నాయకులు భేటీ

**చింతూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



పలు సమస్యలపై చర్చించేందుకు మండల కేంద్రంలోని ఐటీడీఏ నూతనంగా బాధ్యతలు తీసుకున్న మండల అధికారులను మరియు స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కే సురేష్ ని,ఎంపీడీఓ ఇమాన్యుల్ ని,ఏపీఓ రాంప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సన్మానించిన మండల తెదేపా నాయకులు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను చర్చించారు.ప్రధానంగా నిమ్మలపాలెం గ్రామానికి అనుకొని ఉన్న నేషనల్ హైవే 516 డైవర్షన్ రోడ్ వెడల్పు చేయించాలని సాయంత్రం వేళలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని ఎస్.ఐ సురేష్ ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు,పిఎసిఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు,సంకాడ గ్రామకమిటీ అధ్యక్షులు దేశిరి గోవిందరావు,తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు,ఆర్గనైజేషన్ కార్యదర్శి ఎం.వి.వి.ఎస్ ప్రసాద్,మాజీ జనరల్ కార్యదర్శి మామిడి నాగేంద్ర, మొట్టడం రామకృష్ణ,మాజీ మండల అధ్యక్షులు బేర సత్యనారాయణపడల్,పిసా ఉపాధ్యక్షులు మొట్టడం వెంకటరమణ,యూనిట్ కో కన్వీనర్ మొట్టడం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ తోటల్లో బెర్రి బోరార్ పురుగుపై అధ్యయనం

**అరకు రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



కాఫీ తోటల్లో పంటను నాశనం చేస్తున్న బెర్రీ బోరార్ పురుగు వ్యాప్తి , స్థితిని అంచనా వేయడానికి బాపట్ల ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల నుండి పి జి విద్యార్థులు అరకులోయకు చేరుకొని కాఫీ తోటలను సందర్శించి అధ్యయన చేస్తున్నారు. కీటక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఆర్ కోటేశ్వరరావు, కీటక శాస్త్ర ఆచార్యులు డాక్టర్ టి మధుమతి, పాథాలజీ విభాగం డాక్టర్ జి వంశీకృష్ణ , ఉద్యాన విభాగం డాక్టర్ సిహెచ్ దుర్గ హేమంత్ కుమార్ నేతృత్వంలో సుమారు 25 మంది విద్యార్థులు అరకులోయ మండలం లోని బోడిగుడ, చంపగుడ, నందిగుడ, దొరగుడ, పప్పుడువలస, కొత్తవలస, గాయబంద, మొర్రిగుడ ప్రాంతాల్లోని కాఫీ తోటలకు చేరుకొని పరిస్థితిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చొంపి గ్రామ వ్యవసాయ సహాయకుడు వి రాజు మణికుమార్ పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో ముగ్గురు గాయాలు

**హుకుంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



హుకుంపేట మండలం కొంతిలి కోలాని సమీపంలో బుధవారం సాయంత్రం పాడేరు నుండి హుకుంపేట వైపుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నా సంఘటనలో. ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించిన వివరాల ప్రకారముందుగా వస్తున్న పాతకోట పంచాయతీ పాలెం గ్రామానికి చెందిన కొర్ర నర్సింగరావు మరియు శాంతి దంపతులు ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న తడిగిరి గ్రామానికి చెందిన సుబ్బారావు, గిరిబాబు వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుబ్బారావు, గిరిబాబు, కొర్ర శాంతిలకు గాయాలు కావడంతో వారిని వెంటనే హుకుంపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో, గాయపడిన వారిని పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటన పై సమాచారం అందుకున్న పోలీసు బృందం ఆసుపత్రికి చేరుకొని, గాయపడిన వారి నుంచి వివరాలు సేక రిస్తున్నారు.

## మారుమూల గిరిజన గ్రామాల్లో టిడిపి బృందం పర్యటన

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో మారుమూల గిరిజన గ్రామాల్లో ముంచంగిపుట్టు టిడిపి అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ ఆధ్వర్యంలో టిడిపి బృందం బుధవారం అరకు నియోజకవర్గం ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవెరీ దొన్ను దొర ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు పంచా యతీ కిముడుపూట్టు సీరిలీమెట్ట పిట్టగడ్డ డేంగాగూడ దొరగూడ చీపురుగింది మద్దులబంద తదిత గ్రామాల్లో ముంచింగిపుట్ మండల టీడీపీ బృందం పర్యటించి ప్రజలతో మమేకమై కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలు వివరిస్తూ చైతన్యపరచి వారి సమస్యలు తెలుసుకుంటూ భవిష్యత్ లో అన్ని రకాల సమస్యలు ప్రభుత్వం పరిస్కరిస్తుందని ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం ప్రభుత్వం



మంజూరు చేసిన పారదర్శకత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షురాలు శ్రీమతి కిల్లో సన్యాసమ్మ తో పాటు, మండల పిఎసిఎస్ చైర్మన్ సమాల బాబుజీరావు , పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీపాంగి. శాస్త్రి బాబు,మాజీ సర్పంచ్ కె. ముత్యాలమ్మ ఎన్.నీలకంఠంపాత్రో మాజీ మండల అద్యక్షులు వి. జగదీశ్ యూనిట్ ఇన్చార్జి కూడా సుబ్రమణ్యం జి. రఘునాథ్ సీనియర్ నాయకులు జాంగ్రీ రామన్న వెంకట్రావు ప్రసాద్. గణేష్ వర్డ్ నెంబర్ బ్బొడే మిన్ రావు సాధురామ్ తది తరులు పాల్గొన్నారు.



## బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ

**పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాలలో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయ్ బుదవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పల్ మాట్లాడుతూ యువతీ యువకులు కరాటి, త్వైకాండ్ శిక్షణను తీసుకోవడం వల్ల విద్యార్థునులకు ఆత్మవిశ్వాసము, మనోధర్యము కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్స్ట్రక్టర్ బి. పాండురాజు, కరాటి ట్రైనర్స్ వి.అప్పన్న,కే సురేష్ సూర్యప్రకాష్, వెంకట్, స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ను పీఎం ఉష.స్కీం ద్వారా నిర్వహించబడుతుందని, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టిఎన్ రసూల్ తెలిపారు. ఈ కోర్సు నెలరోజులపాటు శిక్షణా తరగతులు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ మృతి దురదృష్టకరం..

**- అరేళ్ల కుమారుడుకి సహాకారం అందిస్తామని ఎమ్మెల్యే మిరియాల శిరీష దంపతులు**

**రాజవొమ్మంగి, ఆగస్టు 10, ప్రభాతవార్త**



లాగరాయి గ్రామంలో జగత్ జనని (30సం) కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ బుధవారం మరణించడం దురదృష్టకర మని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్లు అన్నారు. రెండు నెలల క్రితం జ్వరం వచ్చి తగ్గి, మరలా మరలా జ్వరం రావడంతో ఆగస్టు నెల 30 న జ్వరంతో భాధపడుతూ స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని,తగ్గక పోవడంతో ఏలేశ్వరం ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొంది



తర్వాత తగ్గకపోవడంతో కాకినాడ జిజిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన కొంతం జగత్ జనని(30సం.)పార్థివ దేహానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, వారి భర్త నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు విజయ భాస్కర్ నివాళులు అర్పించారు. వారి కుమారుడు సూర్య దీక్షిత్(6)ను చూసి చలించిపోయి,పదవ తరగతి వరకూ మంచి చదువు చదివించి, అతని బాగోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. మట్టి ఖర్చుగా స్వంతనిధులు రూ.10,000 ఎమ్మెల్యే దంపతులు అందజేశారు. లాగరాయి కింద్ర, లబ్బర్తి గ్రామాల్లో జ్వరాలు, కీళ్ళ నొప్పులతో భాధపడడం వల్ల మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్యం అందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర స్థాయి వై ద్య బృందాలు వచ్చి రక్త పరీక్ష నమోనాలు సేకరించి పరీక్షలకు పంపడం జరిగిందన్నారు. పంచాయతీ సిబ్బంది కాలువల్లో మురుగు లేకుండా చూడడం, పారిశుధ్య పనులు చేయించడం, బ్లీచింగ్ మరియు దోమల నివారణ మందులు స్ప్రేయింగ్ వైద్య సిబ్బంది సమన్వయంతో చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, టిడిపి నాయకులు గణజాల తాతారావ్, జనసేన పార్టీ అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేసిరెడ్డి శివ, వాసంశెట్టి గంగాధర్, జీరెడ్డి వెంకటరమణ, సూరిశెట్టి సురేష్, కంఠపురెడ్డి వీరబాబు,గంటి మల్ల శ్రీను, శెట్టి సుబ్బారావు వానపల్లి చిట్టిబాబు, మాకిరెడ్డి లోవరాజు, పోతల చిట్టిబాబు, గణేష్ శ్రీను, ప్రదీప్, కూటమి నాయకులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఎస్. ఐ.నరసింహారావు వారి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. మహిళ మృతి పట్ల లాగరాయి సర్పంచ్ మిరియాల గణలక్ష్మీ, వైస్సార్సీపీ నేత బొడ్డు వెంకటరమణలు కుటుంబీకులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## మండలానికి 20 మెట్రిక్ టన్నుల యూరియా

**జీ.కే వీధి,సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**



గూడెం కొత్తవీధి మండలానికి 20 మెట్రిక్ టన్నుల యూరియా చేరుతుందని ఆ 20 మెట్రిక్ టన్నుల యూరియా రింతాడ రైతు సేవా కేంద్రంలో 5 టన్నులు, దుప్పులువాడ 6 టన్నులు, గుమ్మిరేవుల 6 టన్నులు, ధారకొండ 3 టన్నులు యూరియాను రైతు సేవా కేంద్రాలలో చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని గూడెం కొత్త వీధి మండల వ్యవసాయ అధికారి గిరిబాబు అన్నారు. మండలంలో రైతులు యూరియా కొరకు దిగులు చెందాల్సిన అవసరంలేదని మరో రెండు రోజుల్లో మరో 20 టన్నుల యూరియా మండలానికి చేరబోతుందని రైతులు కాస్త సమయమానం పాటించాలని మండల వ్యవసాయ అధికారి గిరిబాబు కోరారు.

## చింతూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**- ప్రోటోకాల్ వివాదానికి తెరలేపిన వైసిపి. అడ్డుకున్న కూటమి నాయకులు**

**చింతూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

చింతూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రెవిన్యూ, పంచాయతీ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులతో పాటు కూటమి నాయకులను, వివిధ పార్టీ నాయకులను ఆహ్వానించారు. ఆ సమయంలోనే భారీ వర్షం రావడంతో ఇరుకుగా ఉన్న పంచాయతీ కార్యాలయంలోనే రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. చింతూరు సర్పంచ్ కన్నారావు, టీ డి పి మండల అధ్యక్షులు డాక్టర్ జామలఖాన్ చేతుల మీదుగా తొలి రేషన్ కార్డును మోనిక అనే లబ్ధిదారుకు అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డు వల్ల ట్యాం పరింగ్ చేయటానికి అవకాశం ఉండదని, రేషన్ పంపిణిలో అక్రమలు జారకుండా ఉంటాయని జమాల్ ఖాన్ అన్నారు. వైసిపికి చెందిన ఎంపీపీ అమల,వైస్ ఎంపీపీ సుధాకర్ అక్కడికి ఆలస్యంగా చేరుకున్న వారికి కుర్చీలను ఏర్పాటు చేశారు. అయినా వైస్ ఎంపీపీ సుధాకర్ ప్రోటోకాల్ ని పాటించలేదని తాసిల్దార్ పై కేకలు వేశారు. అయనపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.దాంతో వివాదం చెలరేగింది.వై సి పి టీ డి పి నాయకుల మధ్య తీవ్రంగా వాదన జరిగింది. వై సి పి వాదనను టీ డి పి నాయకులు యండి జహంగీర్ తీవ్రంగా అడ్డుకున్నారు..ఒక దశలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో రాసా భాసా నెలకొంది. అక్కడ ఉన్న వారంతా నాయకులకు సర్ది చెప్పడంతో వివాదం ముగిసింది. కార్యక్రమంలో చిం తూరు తాసిల్దార్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి జగన్, ఎంపీపీ అమల,వైస్ ఎంపీపీ సుధాకర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి జమాల్ ఖాన్,సీనియర్ టీ డి పి నాయకులు యండి జహంగీర్, చిన్నారెడ్డి, సురేష్, జనసేన మండల అధ్యక్షుడు మడివి రాజు, బిజెపి మండల అధ్యక్షుడు బట్ట లక్ష్మణ రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హబీబ్,సి పి యం నాయకులు పల్లపు వెంకట్,బి జె పి చిట్టిబాబు, నామాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## తపాలా కార్యాలయాలను సందర్శించిన ఉన్నతాధికారులు

**జీకే వీధి సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలోని పోస్టల్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించిన సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్స్ అనకాపల్లి డివిజన్ సి.హెచ్ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ దివాకర్,మరియు నర్సీపట్నం సౌత్ ఎస్.ఓ తనిఖీలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఎనిమిది బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్లు కలిపి మొత్తం బిపిఎం,ఎస్పిఎం లు కలిపి సుమారు 20 మంది ఉన్నారని జీ.కే విధి పరిధిలో అనేక నూతన పథకాలు డిజిటల్ పద్ధతి ద్వారా ప్రజలకు అందజేయడం జరుగుతుందని వారు వివరించారు. దీంట్లో మొదటగా ఉపాధి హామీ పనులు ద్వారా వచ్చే డబ్బులు రైతు భరోసా,తల్లికి వందనం మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీలో ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆన్లైన్ ఖాతా ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం స్కీం అయినటువంటి భేటీ బచావ్ బేటి పడావు ఎస్ఎస్సి స్కీం ద్వారా 10 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు చేయటం జరుగుతుందని,భారత తపాలా శాఖ అనేకమైన థర్డ్ పార్టీ కంపెనీలలో జత కలిసి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తుందని, 555/ సంవత్సరం చెల్లించి 10 లక్షలు రూపాయల బీమా మరియు 750 / సంవత్సరానికి చెల్లించినట్లయితే 15 లక్షల రూపాయలు పొందుతారని అన్నారు.లాజిస్టిక్స్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో మినిమం 42/లలో ప్యాకేజీలు పార్సెల్ చేసుకోవచ్చని అన్నారు. తనిఖీలలో భాగంగా రివ్యూ మీటింగ్ నిర్వహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా తపాలా కేంద్రలు అడుగులు వేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీఎం అనిత, శ్రీను,పెదవలస బిపిఎం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో ఎంతో సులభతరం

**జీకే వీధి సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)**



మండలంలోని జర్రెల పంచాయతీ లోబ్బగుంట, కొండకించంగి గ్రామలకు బుధవారం కూటమి ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా 29,022 రేషన్ డిఫో షాపుల ద్వారా కోటి 45 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డు కేటాయించబడ్డాయాని. స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులు ఏ రేషన్ షాపుల్లోకైన క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా బియ్యం పొందవచ్చాని,లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ అధ్యక్షులు ముర్ల సంతోష్,బీరంగి రాజుబాబు, పాసేల బాబురావు,రీమల బుజ్జిబాబు,సాగిన అనిల్ సీనియర్ నాయకులు అడప విష్ణుమూర్తి,వార్డుమెంబర్ తోట వెంకటరమణ,వి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు,సర్వేయర్ కాసులమ్మ,డిజిటల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి కాంతారావు పాడేరులో తనిఖీలు

**పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త**



రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు జాతీయ ఆహార భద్రత పథకం అమల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో బుదవారం పాడేరు పర్యటించారు. ఇందులో భాగంగా ముందుగా ఎం.కే. వీధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయగా రికార్డ్స్ సక్రమంగా లేని కారణంగా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆనంతరం పాత పాడేరు గవర్నమెంట్ ఎలిమెంటరీ స్కూల్ తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ లో తప్పులు ఉన్నందువల్ల డీఈవో సమక్షంలో స్కూల్ హెడ్ మాస్టర్ వారికి మెమో ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు ఆదేశించారు. మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ పాడేరులో తనిఖీ చేయగా ఆహార ధాన్యాలు నిల్వ, అదే విధంగా స్టాక్ రికార్డు అన్ని సక్రమంగా ఉండటం వల్ల సంతృప్తి వ్యక్తపరిచారు. ఫ్యాషన్ డిపో స్ను ద్రుపుట్టు తనిఖీ చేసి గతంలో నిల్వ ఉన్న ఆహార ధాన్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేయింగ్ మిషన్ లైసెన్స్ ను కూడా పరిశీలించి రేషన్ కార్డు లబ్ధిదారులకి అన్ని విధాల ఆహార ధాన్యాలు అందేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎస్ఓ మోహన్, సిఎస్డిటి ప్రశాంత్, ఐసిడిఎస్ పిడి ఝాన్సీ, డిఇఒ బ్రహ్మాజీ, ఫుడ్ సేఫ్టీ అధికారి గ్రీష్మ, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ అనురాధ, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సరస్వతి దేవి, లైజనింగ్ ఆఫీసర్ జాక తేజ తదితరులు పాల్గొన్నారు. మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్లూరు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త**



ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్లూరు జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు.ఈ కమిటీ అధ్యక్షులు గాడి.నాగమ్మ,ప్రధాన కార్యదర్శి గా కే. భాగ్యలక్ష్మి, కోశాధికారిగా చిన్నారి,వర్కింగ్ ప్రెసిడెంట్ కళావతి, సహాయ కార్యదర్శి కే.కొండమ్మ,కే. సత్యవతి,మోదకొండమ్మ,ఉపాధ్యక్షులు వసంత, ఎస్ ఈశ్వరమ్మ, డి.నిర్మల,కే.అమ్మాజీ ఇందుమతి, వి. సుమిత్ర,మోదకొండమ్మ అలాగే మరో 11 మంది జిల్లా కార్యవర్గం తో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక పరిశీలకులుగా యూనియన్ రాష్ట్ర నాయకులు పద్మ, శోభ వ్యవహరించారు.

## అరకులోయలో బి వి కె ప్రధానాచార్యుల సమావేశం

**అరకులోయ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



అరకులోయ భారతీయ విద్యా కేంద్రం లో బుధవారం బి వి కె పాఠశాలల ప్రధానాచార్యులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారతీయ విద్యా కేంద్రం చైర్మన్ ప్రొఫెసర్ జి నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ అధికారి ఏవీఎస్ ఆచార్యులు, శైక్షణిక్ ప్రముక్ బి నారాయణరావు, డి రాజశేఖర్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో పాఠశాలల అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక పై చర్చించారు. అలాగే భారతీయ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా పాఠశాల ( ఏకోపాధ్యాయ ) ఉపాధ్యాయులు, స్థానిక విజ్ఞాన భారతి పాఠశాల ప్రబంధకారిణి లు కూడా ఈ సమావేశంలో పాల్గొని భవిష్యత్తు ప్రణాళికపై చర్చించారు.

## పాడేరు పాత బస్టాండ్ ఆవరణలో భారీ అన్న సమరాధన

**పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త**



పాడేరు పాత బస్టాండ్లో శీలక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డోకుపర్తి అప్పలరాజు(రామా మెడికల్) జ్ఞాపకార్థం తన మనవడు రామకృష్ణ(ఎంఎం మెడికల్) ఆద్వర్యంలో పాడేరు పాత బస్టాండ్ ఆవరణలో వేలాది మందితో భారీ అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమరాధన కార్యక్రమానికి పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది మహిళలు,భక్తులు హాజరై స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ భారీ అన్న సమరాధన కార్యక్రమంలో దొకుపర్తి అప్పలరాజు(మూర్తి), శ్రీలక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు,ఆటో యునియన్ నాయకులు సహాయసహకారాలు అందజేశారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/10/2025 11:48 PM Page 1



## సూపర్ సిక్స్... సూపర్ హిట్ సభకు పాడేరు నుంచి వెళ్లిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు

**పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ,కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ హిట్ ప్రభుత్వం వచ్చి న 15 నెలల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టు కొని విజయోత్సవ సభ అనంతపురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పార్టీ శ్రేణులతో కలిసి సూపర్ సిక్స్..సూపర్ హిట్ బహిరంగ సభకు హాజరయ్యారు.ఈ సభకు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినోద్, తెలుగు యువత కొట్టగుల్లి మహేష్ నాయుడు తదితరులు సుబ్బారావుతో పాడేరు నుంచి తరలి వెళ్లారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేయడంతో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని సుబ్బారావు పేర్కొన్నారు.సూపర్ హిట్ సభ సూపర్ సెక్సేస్ అయిందని అయన ఆన్నారు.

## ఫోన్ పేరుతో ఘరానా మోసం

**హుకుంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**




మండల కేంద్రంలో బుధవారం విద్యార్థి వద్దనుండి ఫోన్ తీసుకొని ఉండాయించిన సంఘటన వివరాలు ఈ విధంగా ఉంది ఇంటర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న గెమ్మెలి చిరంజీవి. కళాశాలకు వెళ్తున్న సమయంలో అరకు నుండి పాడేరు వెళ్లే దారిలో హుకుంపేట బ్యాంక్ అఫ్ బరోడా వద్ద దుండగులు. మా ఫోన్ లో సిగ్నల్ లేదు ఒకసారి మీ ఫోన్ ఇవ్వండి మాట్లాడిస్తా అంటూ ఫోన్ తో ఊడయించారు. వెంటనే స్పందించిన బాలుడు దుండగులు వెళ్తున్న వాహనాన్ని పట్టుకొనగా దాదాపు 100 మీటర్ల దూరం బ్యాంక్ అఫ్ బరోడా నుంచి హుకుంపేట మోదకొండమ్మ ఆలయం వరకు వాహనంతో ఈడ్చుకొని వెళ్లారు. కాగా ఈ సంఘటనలో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు బాలుని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సూర్యనారాయణ చికిత్స పొందుతున్న బాలుని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుండగులు ఫోను స్విచ్ ఆఫ్ చేశారు. ఇలా ఉండగా మండల కేంద్రంలో పట్టపగలు ఇలాంటి సంఘటనలు గ్రామస్తుల్ని భయభ్రాంతాన్ని.గురిచేశాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ఎదురుగ జరగడంతో బ్యాంకుకు వచ్చినటువంటి రైతులు వృద్ధులు తీవ్ర భయందోళన వ్యక్తం చేశారు. నిత్యం బ్యాంకులో అనేక అవసరాల నిమిత్తం బ్యాంకులో డబ్బులు రైతులు తదితరులు తెచ్చుకుంటా ఉంటారు. పొరపాటున ఇలాంటి దొంగతనాలు హత్యలకు కూడా దారితీస్తాయేమో అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి చర్యలు పాల్పడిన దొంగలను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు అంటున్నారు.

## విధులకు గైర్హాజరు అయితే చర్యలు తప్పవు: ఎంపీడీఓ ప్రభాకర్

**అనంతగిరి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**



మండలంలోని ఏజెన్సీ ముఖద్వారమైన చిలకలగెడ్డ సచివాలయాన్ని బుధవారం ఎంపీడీఓ ప్రభాకర్ తనిఖీ చేశారు.. ఉదయం 11:30 సమయంలోని ఎంపీడీఓ సచివాలయాన్ని తనిఖీ చేయగా.. ముందుగా రికార్డులను పరిశీలించారు.. హాజరు పట్టికలో కార్యదర్శి లావణ్య విధులకు రాకుండానే వచ్చినట్టుగా సంతకాలు ఉండడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 వ తేదీన 10 వ తేదీకి సంబంధించి సంతకాలు చేసి ఉండడాన్ని గుర్తించారు.. అనంతరం సచివాలయం సేవలపై సిబ్బంది నుంచి వివరాలు అడిగితెలుసుకున్నారు.. ప్రజలకు సచివాలయం ద్వారామంచి సేవలు అందించాలని, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.. ఎంపీడీఓ వెంట పరిపాలన అధికారి ఏవీవీ.కుమార్ ఉన్నారు.

## పీహెచ్సీలను తనిఖీ చేసిన డీఎంహెచ్వో డాక్టర్ టీ. విశ్వేశ్వరనాయుడు

**అనంతగిరి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**



మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డీఎంహెచ్వో విశ్వేశ్వరనాయుడు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.. ముందుగా రికార్డులను పరిశీలించి, మందుల నిల్వలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆదేశించారు. అలాగే ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, మలేరియా కేసు నమోదైన వెంటనే సిబ్బంది అప్రమత్తం ఉండాలని సూచించారు. అందిస్తున్న సిబ్బంది ఎపిడమిక్ సీజన్లో వైద్య సిబ్బంది గ్రామస్థాయిలో సందర్శించి సకాలంలో రోగులను వైద్య సేవలు అందించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వ్యాధి నిరోధక కార్యక్రమం అధికారిణి డా. కే కమల కుమారి, తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ బస్సు ఆటో ఢీ ఒకరు మృతి

- ఒకరి పరిస్థితి విషమం నలుగురికి గాయాలు

**చోడవరం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



చోడవరం మండలం అడ్డూరు సమీపంలో బుధవారం సాయింత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులు చీడికాడ మండలం జైతవరం గ్రామానికి చెందిన వారు.అయితే వీరంతా గాజువాకలో ఉంటూ ఎన్ఏడీలో పనిచేస్తున్నారు.వీరిలో కురచా నాయుడు విశాఖ డైరీ లో వెటర్నరీ డాక్టర్ గా పని చేస్తున్నాడు. వీరు బుధవారం దేవరాపల్లి మండలం తెనుగుపూడి గ్రామంలో జరిగిన పెదకర్మ కార్యక్రమానికి వెళ్లి తిరిగి గాజువాక వెళుతుండగా మార్గమధ్యలో ఈ ప్రమాదం జరిగింది.ఆటో డ్రైవర్ కురచా భూషణం మృతి చెందగా, కురచా వరహామూర్తి,కురచా గంగునాయుడు,కురచా నాయుడు,మతల వరహామూర్తి, కురచా శంకర్ కి తదితరులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న చోడవరం ఎస్సై జోగారావు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు. గాయపడ్డ శంకర్ ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. మిగిలిన వారిని చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మాకవరం పంచాయతీ పరిధిలో రహదారిపై పడిన కొండచర్యలను తొలగించిన మండల పరిషత్ ఈవో పిఆర్డి. చిన్నన్న

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో పడిన భారీ వర్షం కారణంగా మాకవరం పంచాయతీ పరిదిలో లబడపుట్టు, మొక్కపుట్టు మధ్యలో ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోయింది, పూర్తిగా రంధ్రం ఏర్పడింది, రహదారి ప్రమాదకరంగా ఉంది. తప్పని పరిస్తులలో ప్రజలు, పాదచారులు వాహనదారులు రాకపోలు భయంగా నడుస్తు ప్రయాణం సాగిస్తున్నారు. అదేవిధంగా లబడపుట్టు ,అలబీరు ఘాటి మధ్యలో రహదారిపై కొండ చర్యలు విరిగి పడ్డాయి విషయం తెలుసుకున్న ముంచంగిపుట్టు మండల పరిషత్ ఈవోపీఆర్డి చిన్నన్న హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని వాటిని తాత్కాలికంగా పంచాయతీ ఆధ్వర్యంలో రహదారి పై పడిన కొండ చర్యలను తొలగించి గుంతలను తాత్కాలికంగా మరమత్తులు చేసి రాకపోకలను తాత్కాలికంగా పునరుద్ధరించారు. అదేవిధంగా లబడా పుట్టు గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలు మట్టితో నిండిపోయాయి . మొక్కాపూట్ గ్రామంలో సుమారు 20 మంది విద్యార్థులు లబడపుట్ స్కూల్ లో విద్యను అభ్యసిస్తున్నారు. దీంతో వారి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని పిఒపిఆర్డి చిన్నన్న తెలిపారు.

## రహదారి సమస్య పరిష్కారానికై కదలిరండి: సీపీఎం పిలుపు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**



ఏలేశ్వరం నుండి గొంటువానిపాలెం, జె అన్నవరం వరకు రహదారి నిర్మాణ సమస్య పరిష్కారం కొరకు ఏజెన్సీ వాసులు 12 తేదీన చేపట్టే ఆందోళనకు కదలి రావాలని సిపిఎం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు బుధవారం పిలుపు నిచ్చారు. రహదారి సమస్య పరిష్కారం కొరకు రహదారిపై వంటావార్పు వంటి కార్యక్రమాలు చేపట్టనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గిరిజన గ్రామ ల వాసులు తరలి రావాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కొండ్ల సూరిబాబు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు రహదారి సమస్య వివరించి ఆందోళనలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో మల్లమ్మ, కృష్ణ, రామకృష్ణ, దుర్గాభవాని, సత్తిబాబు, బొజ్జమ్మ, చినతల్లి, పార్వతి, రామలక్ష్మి, వెంకటరమణ, జె శ్రీను పాల్గొన్నారు..

## దళితుల మీద దాడి చేస్తే సహించం.. గవ్వల వెంకటేష్ కు అండగా ఉంటాం: గొల్లపల్లి శివ బాబు

**ఎటపాక : సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



మండల పరిధిలోని గౌరిదేవి పేట గ్రామానికి చెందిన గవ్వల వెంకటేష్ పై గత నాలుగు రోజులు క్రితం జరిగిన దాడి విదితమే. అయితే బుధవారం మాల సంక్షేమ సంఘం చింతూరు డివిజన్ నాయకులు గొల్ల పల్లి శివ బాబు సంఘ నాయకులు అతన్ని పరామర్శించి నిత్యావసర వస్తువులు బియ్యం వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...అగ్ర కుల అహంకారంతో వెంకటేష్ పై భౌతిక దాడి చేసి దుర్భాషలాడి, హత్య యత్నం చేసిన నిందితుడు జంగాల సాయిబాబు అనే వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీసు వారు విచారణ జరిపినప్పటికీ అట్రాసిటీ చట్టం నిర్వీర్యం కాకుండా చూడాలి అని అన్నారు.అలాగే పారదర్శకంగా విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలి అని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరిగితే సహించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలి సురేష్, గోలి నరసింహారావు గోలి సాగర్ బాధితుని కుటుంబ సభ్యులు గవ్వల జోగారావు గవ్వల మరియమ్మ గవ్వల సావిత్రి , గవ్వల శిరీష, గవ్వల త్రివేణి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనలో గురువే కీలకం

- విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువే
- పిల్లల భవిష్యత్తులో వెలుగులు నింపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఎంఈఓ రాజులు

**ఎటపాక: సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



సమసమాజ స్థాపనలో గురువే కీలకమని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని ఎంఈఓ రాజులు అన్నారు. ఎటపాక మండలం గౌరిదేవిపేట జడ్పి ఉన్నత పాఠశాలలో గురువులను సత్కరించేందుకు విద్యార్థులు బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరయ్యారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయుడు వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజులు మాట్లాడుతూ రాయి శిల్పి చేతిలో శిల లా ఎలా తయారు అవుతుందో ఉపాధ్యాయుడి చేతిలో విద్యార్థి ఉన్నతమైన స్థాయిలో ఉండేలా తయారు చేయాలన్నారు. బాలల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంత ఉన్నత పదవిలో, హోదాలో ఉన్నా దానికి అక్షర బీజం నాటిది ఉపాధ్యాయుడేనని గుర్తు చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక ఉపాధ్యాయుడిగా పనిచేసి దేశంలో అత్యున్నత పదవి, మొదటి పౌరుడైన రాష్ట్ర పతిగా పనిచేసి ఘనత దక్కించుకున్నారన్నారు. నేటి ఉపాధ్యాయులు ఆయన స్ఫూర్తితో బోధన కొనసాగించాలన్నారు. అంకిత భావంతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. విధి నిర్వహణలో అలక్ష్యం వహిస్తే ఉపాధ్యాయ వృత్తికి కళంకం తెచినట్టే అన్నారు. బాధ్యత యుతంగా పనిచేస్తూ విద్యార్థులను ఉన్నతంగా చదివించాలని కోరారు. ఇందులో భాగంగా విద్యార్థులు పాఠశాలలో పనిచేస్తున్న గురువులను పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, శేఖర్, రవి, లక్ష్మీ, స్వరాజ్య లక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ళవాపుపై రాష్ట్రస్థాయి వైద్య బృందాలు రక్తపూత సేకరణ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**



లాగరాయి పి. హెచ్. సి పరిధిలో కాళ్ళవాపు, జ్వరంపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక శ్రద్దతో బుధవారం రాష్ట్ర స్థాయి వైద్య బృందాలు తరలి వచ్చి కింద్ర గ్రామంలో 21 మంది నుండి రక్తపూత సేకరణ చేశారు. చికెన్ గున్యా వ్యాధి బారిన మొదటిగా సోకిన బల్ల సోమాలమ్మ(70) సం. ను జ్వరం, ఒళ్ళునొప్పులు, అన్ని వివరాలను అడిగి తెలుసుకొన్నారు. లాగరాయి గ్రామానికి చెంది మరొక చికెన్ గున్యా కు గురైయిన లాగరాయి గ్రామానికి చెందిన కె. సత్తిబాబును కూడా వైద్యబృందాలు వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ వ్యాధి మొదటిగా ఇక్కడ నుండి మొదలు కాలేదని బృందాల వైద్యులు అడిషనల్ డి. యం. అండ్. హెచ్. ఓ తో చర్చించారు. చికెన్ గున్యా నిర్ధారణకు పరీక్షలను జరుపుతామని డా. రాజేశ్వరి అన్నారు. ఈకార్యక్రమంలో అడిషినల్ డి. యం. అండ్ హెచ్ ఓ డా. దేవిడ్, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, డా. పావని, డా. శరత్ చంద్ర, రాష్ట్ర వైద్య బృందాలు డా. జి. సూర్యనారాయణ, డి. డా.శ్రీనివాస్, పి. రాజేశ్వరి, కె. హరీష్ పాల్గొన్నారు.

## సొంత నిధులతో రహదారిపై పడిన కొండ చర్యలను తొలగింపు

- టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, కార్యకర్త బాపూజీ

**ముంచంగి పుట్టు సెప్టెంబర్ 10(ప్రభాతవార్త)**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, మాకవరం పంచాయతీ, కుతుడ గ్రామం లో సోమవారం సాయంత్రం భారీ గాలి వాన వర్షం కురవడం తో రోడ్డు మధ్యలో కొండచర్యలు విరిగిపాడడంతో. గ్రామస్తులకు రవాణా సౌకర్యం ఇబ్బంది కలుగుతుందని.గ్రామస్తులు సమాచారం అందించడంతో ,విషయం తెలుసుకొని. అరకు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ శ్రీ సియ్యారి దొన్ను దొర ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండల, టీడీపీ అధ్యక్షురాలు శ్రీమతి కిల్లో సన్యాసమ్మ (సంధ్య ) సొంత నిధులతో, చెండా బాపూజీ గారి ఆర్థిక సాయం తో, కొండచర్యలను కూటమి నాయకులు తొలగించారు. ఈ కార్యక్రమంలో వి,నాగేష్,రఘునాథ, జగన్, రాజేంద్ర, శ్యామల రావు, చంద్ర,మహీంద్రా, హరి,బాబురావు, గణేష్,రఘుపతి, పరుశురాం తదితరులు పాల్గొన్నారు,

## డిజిటల్ స్మార్ట్ కార్డు ద్వారా ప్రజలకు మేలు

- దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి
- స్మార్ట్ కార్డు పంపిణీ చేసిన సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పరిధిలో రంగిలిసింగి, మాలిపుట్ పెదపేట గ్రామాలలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ దేశం లో ఎక్కడ లేని విధంగా టీడీపీ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డు అందించారాని ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడైనా రేషన్ కార్డు లబ్ధిదారులు నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేనని ప్రజలు ఇబ్బంది పడకుండా క్యూర్ కోడ్ ద్వారా ఎక్కడైనా తీసుకొచ్చన్ని కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పదిహేను నెలలోనే అమలు పరచడం ద్వారా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో,టీడీపీ నాయకులు గోపాలం, తాంగుల మాణిక్యం వైస్ సర్పంచ్ మధు,లోహితాసుడు అధిక సంఖ్యలో లబ్ధిదారులు,మహిళలు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన.. కాలుతున్నవి వినతులు కావు చితు కాగితాలు .. జీ.కే వీధి ఎంపీడీవో ఇమాన్యుల్

**జీ.కే వీధి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**


వార్త
10 Sep 2025 - Page 14
తగలబడుతున్న ప్రజల వినతి పత్రాలు
జీకే వీధి సెప్టెంబర్ 9, ప్రభాతవార్త
ప్రజలు తమ కష్టాలను వివరిస్తూ అధికారులకు వినతులు ఇయజేస్తుంటారు కానీ అదే వినతి పత్రాలు తగలబడుతుంటే వారి ఆశలు కూడా తగలబడుతున్నాయని అర్థమవుతుంది. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి కాగితం విలువైనది వాటిని భద్రపరచాల్సిన బాధ్యత అధికారులు వారి సిబ్బందికి కానీ వారే వాటిని రహస్యంగా తగలబెడుతున్నారు. అలాంటి ఒక సన్నివేశం ఆలస్యంగా వెలుగు చూసింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విద్యాశాఖ

మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయంలో విలువైన దస్త్రాలు, వినతులు కాల్చివేయ బడినవని వివిధ పత్రికల్లో ప్రత్యేకమైన కథనాలకు సంబంధించి గూడెం కొత్త వీధి ఎంపీడీవో ఇమాన్యుల్ స్పందిస్తూ అర్జిదారులకు సంబంధించిన విలువైన పత్రాలు దరఖాస్తులు అన్నీ కూడాను కంప్యూటర్ డేటాలో భద్రపరిచామని, కార్యాలయం శుభ్రపరిచే కార్యక్రమంలో భాగంగా చిత్తు పేపర్లను మాత్రమే సిబ్బంది ద్వారా కాలిపించామని ఎంపీడీవో ఇమాన్యుల్ వివరణ ఇచ్చారు.ప్రజా పరిషత్ కార్యాలయానికి ప్రజలు పెట్టుకున్న వినతులు,మరియు కార్యాలయం దస్త్రాలు అన్నీ భద్రంగా ఉన్నాయని,దరఖాస్తు దారులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**




జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా బుధవారం జడ్డంగి ఎస్. ఐ చినబాబు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేకుండా వాహనాలను నడిపితే చర్యలు తప్పవని ఎస్. ఐ చినబాబు వాహనదారులను హెచ్చరించారు. మైనర్ల కు వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా దరించాలన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ఆసుపత్రిలో ప్రసవాలు అత్యంత శ్రేయస్కరం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**



ఆసుపత్రిలో ప్రసవం పొందడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యాలకు ఎంతో శ్రేయస్కరమని స్త్రీ వైద్య నిపుణులు ఎస్. వాసవి అన్నారు. ఏరియా ఆసుపత్రిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 94 మంది గర్భిణులకు బుధవారం పరీక్షలు చేసి అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేసుకోవడంతో ప్రసవానికి ముందు బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని గుర్తించవచ్చును అన్నారు. రణం తప్పకుండా గర్భిణీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రసవ సమయానికి 10 రోజుల ముందుగానే గర్భిణులులను వసతి గృహంలో చేర్పించే బాధ్యత తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. వసతి గృహంలో గర్భిణులతో పాటు సహాయకునికి కూడా భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. చక్కటి అవకాశాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**



వాతంగి గ్రామంలో బుధవారం స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ కార్యక్రమం సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. లబ్దిదారులు ఐరిష్ ను సచివాలయ ఉద్యోగులు తీశారు. సర్పంచ్ సుబ్బలక్ష్మీ, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, వార్డు మెంబరు మాడెం నాగేశ్వరరావు పంపిణీ చేశారు. కింద్ర సచివాలయం వద్ద సర్పంచ్ బూసరి సత్యనారాయణ అధ్యక్షతన స్మార్ట్ రైస్ కార్డులను ఎంపిపి గోము వెంకటలక్ష్మీ పంపిణీ చేశారు. కింద్ర, అనంతగిరి, తాళ్ళపాలెం డిపోలు పరిధిలో వారికి 923 రైస్ స్మార్ట్ కార్డులు వచ్చాయని డీలర్ జి. రాజకుమారి అన్నారు. మండలంలో 16 డిపోలు పరిధిలో 13 వేల స్మార్ట్ రైస్ కార్డులు వచ్చాయని తహసీల్దారు అల్లు సత్యనారాయణ అన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త



## యూరియా వినియోగంపై అవగాహన..

గజపతినగరం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని లోగిస, తుమ్మికాపల్లి గ్రామాలలో యూరియా వినియోగంపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, తగిన మొతాదులో యూరియా వాడకం చేపట్టాలి అన్నారు. నానో యూరియా, డీఏపీలల ఉపయోగాలు వివరించారు. నానో యూరియా, నానో డిఏపిల వాడక వలన భూమి, నీళ్లు కాలుష్యం బారి నుండి బయట పడతాయి అన్నారు. ఆరోగ్య వంతమైన పంట పండించుకువచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటాం : జడ్పిటిసి వలిరెడ్డి శిరీష

చీపురుపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని చీపురుపల్లి జడ్పిటిసి వలి రెడ్డి శిరీష నాయుడు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని ఆకులపేట గ్రామంలో ప్రజల అవసరం మేరకు త్రాగు నీటి అవసరాల కోసం జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, శ్రీనివాసనాయుడు మంచినీటి బోరుబావి నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. గ్రామస్తుల వినతి మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మంజూరు చేసిన నిధులతో బోరుబావి నిర్మాణమునకు పనులు ప్రారంభించారు. ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ బోరుబావి నిర్మాణానికి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జిల్లా కార్యదర్శి ఇప్పిరి అనంతం మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు పతివాడరాజారావు, మంగళగిరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు గెరిడి రామదాసు, కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, మహమ్మద్ ముజకీర్, వార్డ్ మెంబెర్స్ మీసాల సాయికృష్ణ, రౌతు పైడిరాజు, కంచుపల్లి అశోక్, ఇప్పిలి కృష్ణ, తలచుట్ల రాము, బురాడమహేష్, కర్రోతు ప్రసాద్, మీసాల సత్యనారాయణ, పాండ్రంకి వాసు, మండల ఆదినారాయణ, మహంతి రవి, మహంతి లక్ష్మణ, పతివాడ అఖిల్, మీసాల గౌరీ, ప్రభాత్, వెంకీ, కృష్ణ, రామారావు మహిళాలు పాల్గొన్నారు.

## పక్కా ఓటర్ల జాబితా తయారీలో రాజకీయ పక్షాలు సహకరించాలి..

నెల్లిమర్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



పక్కా ఓటర్ల జాబితా తయారీలో అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు భాగస్వాములు కావాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఎం.నూకరాజు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి నూకరాజు పలు విషయాలపై చర్చించారు. మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల పేర్ల తొలగింపునకు, బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను త్వరితగతిన పంపించి రాజకీయ పక్షాలు సహకరించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకునేలా గ్రామాల్లో రాజకీయ పార్టీ నాయకులు అవగాహన కల్పించాలని అన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారులు కే శ్రీకాంత్, ఎన్వి రమణ, రాజారావు, రమణమ్మ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాధరావు, రాజకీయ పక్షాల నాయకులు గేదెల రాజారావు, రేగాన శ్రీనివాసరావు, కనకల పద్మనాభం, ఎం.పాపారావు, డి.కామేశ్వరి పాల్గొన్నారు.

## అలుగోలులో సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపిక

నెల్లిమర్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాలలో సెపక్ తక్రా క్రీడ కు సంబంధించి జిల్లా జట్ల ఎంపిక పోటీలు బుధవారం జరిగాయి. ఈ ఎంపిక పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుని కస్తూరి లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో భాగంగా అండర్ 14, 17, 19 బాలురు బాలికలు విభాగాల్లో విభాగాల్లో ఈ ఎంపిక పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి తోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు జి.ధర్మారావు, బి.మహేష్ రావు, రామతీర్థం ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్. సూర్యారావు, జామి మండలానికి చెందిన యు.ఎస్ ఆనందరావు ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల పోటీలకు పంపడం జరుగుతుందని కస్తూరి తెలిపారు.



## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయనగరం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎస్. తవిటినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తును అందుకోవాలని ,మంచి ఉత్తీర్ణత సాధిస్తే కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యార్థులంతా ఉన్నతమైన విలువల్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆటలు పోటీలలో విజతలయిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తెలుగు అధ్యాపకులు శ్రీను మెమెంటోలతో పాటు నగదు పారితోషకాలు అందించారు.

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలు..

### జిందాల్ యాజమాన్యం మోసం చేసింది -నిర్వాసితులు ఆరోపణ.. రైతులకు న్యాయం చేయాలి: ఎమ్మెల్సీ

శృంగవరపుకోట,సెప్టెంబర్10, ప్రభాతవార్త



బొడ్డవర ప్రాంతం జిందాల్ నిర్వాసితులు డిల్లీ బాట పట్టారు.ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద జాతీయ జెండాలు పట్టుకొని భూనిర్వాసితులు బుధవారం నిరసన,ఆందోళనలు,ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ బొడ్డవర ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తామని జిందాల్ సంస్థ 2007లో రైతులు వద్ద వేలాది ఎకరాల భూములు తీసుకుని నేటికి 18ఏళ్ళు గడచినా పరిశ్రమ ఏర్పాటు చేయలేదని తెలిపారు.అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందాలను పరిష్కారించాలని కోరుతూ జిందాల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని అదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ప్రభుత్వం కూడా పట్టించుకోలేదన్నారు. రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్లా జగన్ మాట్లాడుతూ పరిశ్రమ ఏర్పాటు చేయలేనప్పుడు మాభూములను తిరిగి అప్పగించాలని రైతులను మోసగించిన జిందాల్ యాజమాన్యాన్ని వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బొడ్డవర, ముషిడిపల్లి, కిల్తంపాలెం,పెదఖండేపల్లికి చెందిన పెద్ద ఎత్తున భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## ఘనంగా గరివిడి ఉన్నత పాఠశాలలో అష్టావధాన కార్యక్రమం

గరివిడి సెప్టెంబర్,10 ప్రభాతవార్త



గరివిడి ఉన్నత పాఠశాలలో బ్రహ్మశ్రీ కట్టమూరి చంద్రశేఖర్ నేతృత్వంలో ఘనంగా అష్టావధానం కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నిర్మల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సాహితీ సార్వభౌమ బ్రహ్మశ్రీ కట్టమూరి చంద్రశేఖర్ అద్భుత ప్రసంగం గావించారు. తన చమత్కార సమాధానాలు,కవితా ప్రతిభతో సభికులను ఆనందింపజేశారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత సృజనాత్మకతను పెంపొందించేందుకు సాహిత్యం గొప్ప కళ అని ఆయనన్నారు. సుబ్రహ్మణ్యం, సోమేశ్వర రావు, యశోదా బాయి,రాజేశ్వరరావు,సాహితీ,సత్య శ్రీనివాస్, రామునాయుడు, శైలేష్ పృచ్ఛకులుగా పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా పద్మ వ్యవహరించారు. కాగా గరివిడి పాఠశాల హెచ్ ఎం.నిర్మల, తాటి గూడ ఉన్నత పాఠశాల హెచ్ ఎం.టి.రామకృష్ణ తెలుగు బాషాభిమానులు, పాల్గొన్నారు.

## లక్షల ఖర్చు ఒక్కడే విద్యార్థి

బొబ్బిలి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించిన క్షేత్రస్థాయిలో జరుగుతున్న సంఘటన చూస్తే ఇక్కడ అధికారులు ఎలా పనిచేస్తున్నారో స్పష్టమవుతుంది. మండలంలో నాలుగు గ్రామాల్లో విద్యార్థులు లేక పాఠశాలలు నడిపించాలంటే లక్షలలో ఖర్చు అవుతుంది ఒక్క విద్యార్థి కూడా ఆ పాఠశాలలో జాయిన్ అవ్వకపోవడంతో ఉపాధ్యాయులు మునుగడ సాగించడం కష్టంగా ఉందని వాళ్ళు ప్రశ్నలకు తావిస్తోంది. మండలంలో లింగం వలస గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా యమ్మల చిన్న రాజు ఉపాధ్యాయునిగా నియమతులయ్యారు. అక్కడ ఒకటో తరగతి చదువుతున్న గల వెల్లి ప్రవీణ్ కుమార్ విద్యార్థి ఉన్నాడు తప్ప ఒక టీచర్ ఒక విద్యార్థి అన్న నిష్పత్తిలో పనిచేస్తున్నారు. అడుగగా ఈ ఉపాధ్యాయుడు సక్రమంగా పనిచేయడని తెలియజేశారు అందుకే మా పిల్లలను ప్రైవేటు పాఠశాలలందు జాయిన్ చేశామని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఒకే విద్యార్థి జాయిన్ అయింది. అంగన్వాడీ కార్యకర్త లంక పోలమ్మ. ఎం సింహాచలం ఆయా పనిచేస్తున్నారు ఇద్దరుకు ఒక్క విద్యార్థినే కె మోక్షిత్ ఉన్నారని వారు తెలియజేశారు. ఇలాంటి పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో ఉపాధ్యాయులు పనిచేయడానికి నిరాకరిస్తున్నారు. లక్షల ఖర్చు చేసి లక్ష్యాన్ని తూర్పు పట్టిస్తున్న ఇలాంటి వ్యవస్థపై పూర్తిస్థాయి పర్యవేక్షణ లేకపోవడంతో ఇలా ప్రజాధనం వృధా అవుతున్నది దీనిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని విద్యా వ్యవస్థ న్యాయం చేకూర్చాలని పలువురు అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

శృంగవరపుకోట,సెప్టెంబర్10,ప్రభాతవార్త

గంట్యాడ మండలం తాటిపూడి గ్రామానికి చెందిన కొయ్య శ్రీనువాసరావు(22) అనే యువకుడు తన ముగ్గురు స్నేహితులుతో కలిసి చికెన్ బిర్యానీ కోసం రెండు మోటారు సైకిళ్ళపై మంగళవారం రాత్రి పది గంటల సమయంలో ఎస్.కోట మండలం బొడ్డవర గ్రామానికి వెళ్ళారు. తిరిగి 12గంటల ప్రాంతంలో స్వస్థలం తాటిపూడి గ్రామానికి వస్తున్న సమయంలో చీడిపాలెం జంక్షన్ సమీపం వద్ద గొర్రెల మంద ఒక్కసారిగా రోడ్డు పైకి రావడంతో శ్రీనువాసరావు ప్రయాణిస్తున్న మోటారు సైకిల్ హఠాత్తుగా గొర్రెలను ఢీకొంది.దీంతో మోటారు సైకిల్ పై వెనుక కూర్చున్న శ్రీనువాసరావు ఎగిరి రోడ్డుపై పడడంతో తలకు తీవ్రంగా గాయమైంది. వెంటనే తోటి స్నేహితులు ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రికి తరలించారు.శ్రీను పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి జిల్లా కేంద్ర ఆశుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యలో శ్రీను మృతి చెందాడు.మృతుడు శ్రీను తండ్రి సన్యాసి రావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివిఎన్ మూర్తి తెలిపారు.



## 522మద్యం బాటిళ్లు ధ్వంసం..

చీపురుపల్లి సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 నుండి సుమారు 20 కేసులలో పట్టుబడిన 522 మద్యం సీసాలను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం డిఎస్పి ఎస్ రాఘవులు సారాధ్యంలో ధ్వంసం చేశారు. చీపురుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎస్సై ఎల్ మోదర్ రావు, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సతివాడలో బీసీల ఆదిపత్యాన్ని నియంత్రించాలి..

నెల్లిమర్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం సతివాడ గ్రామంలో దళితులపై ఆ గ్రామ బీసీలు చేస్తున్న వేధింపులు, సాంఘిక బహిష్కరణ చర్యలను ప్రభుత్వము, పోలీసులు నియంత్రంచాలని, దళితులకు భరోసా కల్పించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా నాయకులు టాంపల నరసయ్య, కనిగిరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఇటీవల ఆ గ్రామంలో గణపతి ఉత్సవాల నేపథ్యంలో తలెతిన వివాదాలు, ఘర్షణ నేపథ్యంలో నరసయ్య, శ్రీనివాసరావు బుధవారం సత్తివాడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో బీసీలు దళితులను సాంఘిక బహిష్కరణ చేస్తున్నారని, ఈ పరిస్థితులు ఉద్యమ రూపంలోకి వెళ్ళకముందే అధికారులు దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని నరసయ్య శ్రీనివాసరావు కోరారు.

## మున్సిపల్ అభివృద్ధి కోసం రెండు కోట్లు మంజూరు

బొబ్బిలి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



బొబ్బిలి మున్సిపల్ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు మంజూరయ్యా అని ఎమ్మెల్యే ఆర్వి ఎస్ కే రంగారావు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ఆర్వి ఎస్ కే రంగారావు, ఆర్ శరత్ బాబు, కమిషనర్ విజయలక్ష్మి సమక్షంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాలువలు తదితర అంశాలను బాగు చేయడం కోసం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రెండు కోట్ల రూపాయలు నగరానికి మంజూరయ్యా అని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో మా చైర్మన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కడ ఏ విధమైన లోపం లేకుండా చర్యలు చేపడతారని అన్నారు. కాలువలు మరమ్మత్తులు సిల్ట్ తీయడం అంశాలపై దృష్టి సారిస్తారని అన్నారు.



## బాల్య వివాహాలకి దూరంగా ఉండాలి

గరివిడి సెప్టెంబర్,10 ప్రభాత వార్త

బాల్య వివాహాలు కి తల్లిదండ్రులు దూరంగా ఉండాలని గరివిడి ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్.ఆరుద్ర అన్నారు.బాల్య వివాహాలు పై తల్లిదండ్రులు అవగాహన పెంపొందించు కోవాలని ఆమె కోరారు. సంకల్ప కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండదాడి ప్రాథమికోన్నత పాఠశాల లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. స్వయం సహాయ సంఘాల సభ్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకి అవగాహన కల్పించారు. ఐ సీడీఎస్ సూపర్ వైజర్ మల్లజ్యోష్యుల జ్యోతి,సర్పంచ్ ఎం.గౌరమ్మ, పాఠశాల ప్రదానోపాధ్యాయులు బురిడి ఆనందరావు, అంగన్వాడీ సిబ్బంది, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## చౌక్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు "సాయి గౌతమ్" విద్యార్థులు

గజపతినగరం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ఈనెల 9వ తేదీ మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి చౌక్ బాల్ పోటీల్లో సీనియర్ విభాగంలో స్థానిక సాయి గౌతమి హైస్కూల్‌కి చెందిన బి.సాయికుమార్, ఓ.శ్రీవిద్య జూనియర్ విభాగంలో డి. నారాయణరావు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్ నాయుడు బుధవారం తెలిపారు. ఈనెల 26 ,27 తేదీల్లో విశాఖపట్నంలో జరగబోయే జాతీయ స్థాయి చౌక్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.



## రహదారిని బాగు చేసుకున్న గిరిజనులు

మక్కువ సెప్టెంబర్10 ప్రభాతవార్త

మార్కొండ పుట్టి పంచాయతీ పరిధిలో కేంద్రుక ఘాశిల గ్రామానికి చెందిన గిరిజనులు అంత కలిసి గ్రామానికి వెళ్లే రహదారి సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేసుకున్నారు. గ్రామానికి సరైన రహదారి లేకపోవడంతో గిరిజనులు అవస్థలు పడుతున్నారు. అనేకసార్లు ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు వినతి సమర్పించిన ప్రయోజనం లేకపోయిందని అన్నారు. అధికారులు ప్రజా ప్తినిధులు పట్టించుకోకపోవడం తో గ్రామస్తులంతా చందాలు వేసుకుని రహదారిని బాగు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా తమ ఇబ్బందులను గుర్తించి నూతన రోడ్డును మంజూరు చేయాలని వాళ్లు కోరుకుంటున్నారు.

## రాష్ట్రస్థాయి సెపక్. తక్రా ఆటల పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

దత్తిరాజేరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని షికారుగంజి మోడల్ స్కూల్లో 10వ తరగతి చదివిన ఎస్ లోకేష్ జిల్లాలోని అలుగోలు జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగే సెపక్. తక్రా ఆటల పోటీల్లో అండర్ 19 ఆటల పోటీల్లో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్.ఎమ్ ఈశ్వరరావు తెలిపారు విద్యార్థుల్లో క్రీడల్లో శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేష్ ను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినంది ప్రతిభ కనబరిచిన విద్యార్థి లోకేష్ కు అభినందనలు తెలిపారు గ్రామ ప్రజలు పిఎంసి చైర్మన్ అభినందనలు తెలియజేశారు.



## నూతన ఎంపీడీవోగా అర్జునరావు

మక్కువ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మక్కువ నూతన ఎంపీడీవోగా ఎన్.అర్జునరావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈయన గతంలో గరుగుబిల్లి మండలంలో బాధ్యతలు నిర్వహించి ఎఫ్ఎసి ఎంపీడీవోగా మక్కువ మండలానికి వచ్చారు.ఎంపీడీవో మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## డి సి సి బి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వేపాడ, సెప్టెంబర్10, ప్రభాతవార్త



జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం జనరల్ మేనేజర్ కెవివిఆర్ఎన్ సత్య నారాయణ కోరారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వావిలపాడు గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని బ్యాంకులు కన్నా డిసిసిబి రైతులకు మెరుగైన సేవలు అందిస్తుందని వివరించారు. వేపాడ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ జిబి రవి కిరణ్, సూపర్వైజర్ ఏ నారాయణరావు, పిఎసిఎస్ సీఈవో పి అప్పారావు పాల్గొన్నారు.

## పది"లో మెరుగైన ఫలితాలు సాధించాలి : ఐడి కార్డులు పంపిణీలో డిప్యూటీ డిఈఓ "మోహన్ రావు"

గజపతినగరం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు బుధవారం ఐడెంటి కార్డులు బొబ్బిలి ఉప విద్యాశాఖ అధికారి మోహన్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థికి సంబంధించిన సమాచారం ఐడెంటి కార్డుల ద్వారా తెలుస్తుందన్నారు. పాఠశాల ప్రాంగణంలోని కళావేదిక పైకప్పు పనులకు ఎస్ఎంసి చైర్మన్ లెంక స్వామి నాయుడు సొంత ఖర్చులతో నిర్మాణ పనులు చేపట్టగా, ఆ పనులను డిప్యూటీ డిఈఓ మోహన్ రావు ప్రారంభించారు. ఎంఈఓలు ఎస్.విమలమ్మ, బి. సాయిచక్రధర్ ,ప్రధాన ఉపాధ్యాయులు సి. హెచ్. రమేష్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ లెంక స్వామినాయుడు పాల్గొన్నారు.

## హెచ్ కారడవలస గ్రానైట్ క్వారీపై ప్రజాభిప్రాయ సేకరణ

పార్వతీపురం, సెప్టెంబర్10 ప్రభాతవార్త



మండలంలోని హెచ్ కారడవలస గ్రామ రెవెన్యూ, పెదకొండపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోగల వెలుగులో మెట్ట కొండ గ్రానైట్ తవ్వకానికి అనుమతుల కోసం స్థానిక ఆర్డిఓ హేమలత, కాలుష్య నియంత్ర మండలి శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం అధికారి సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. చుట్టుపక్కలోనూ రైతులు పాల్గొన్నారు.



## మద్యం అక్రమ అమ్మ కాలపై ప్రత్యేక డ్రైవ్.. నలుగురు వ్యక్తులు అరెస్ట్

కురుపాం,సెప్టెంబర్10 ప్రభాతవార్త.

అనధికార మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ శాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు.ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కురుపాం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో అనధికార మద్యం అమ్మకాలు (బెల్ట్ షాపులు), నిర్వహిస్తున్న వారి కోసం, బహిరంగ ప్రదేశాలలో మద్యం త్రాగడం పై గత 05 రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నలుగురు పై కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి 32 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## ఉత్సవాలు ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్

కోటబొమ్మాళి-ప్రభాతవార్త



కొత్తమ్మతల్లి జాతర ఉత్సవ ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం సాయంత్రం టెక్కలి ఆర్డీవో ఎన్. క్రిష్ణమూర్తితో కలిసి పరిశీలించారు. ఆటలపోటీలు, సాంస్కృ తిక కార్యక్రమాలు కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం, హెలికాప్టర్ టూరిజం కోసం ఏఎంసీ కార్యాలయం అవరణంలో ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, తహసీల్దార్ అప్పలరాజు, ఈవో రాధాక్రిష్ణ, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ సత్యన్నారాయణ, ఆలయకమిటి చైర్మన్ కోరాడ చిన్నగోవింద్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, గ్రామ పెద్దలు కోరాడ గోవింద్, లోపింటి రఘురామరెడ్డి, పాల్గొన్నారు.



## ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన

కవిటి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండలం ఇద్దివానిపాలెం గ్రామంలో ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ భవన శంకుస్థాపన ప్రభుత్వ విప్ డా. బెందాళం అశోక్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "చేపల పరిశ్రమ అభివృద్ధి చెందితే మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. కొత్త యూనిట్ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

## ఔట్ రీచ్ ప్రోగ్రాంలో రైతులకు సూచనలు : ఏఓ శిరీషా

సాలూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



సాలూరు మండలం ఖరసావలస ఇంకా మామిడిపల్లి రైతుసేవా కేంద్రం పరిధిలో యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రాం మండల వ్యవసాయ అధికారి కె శిరీషా నిర్వహించారు. అందలో భాగంగా బుధవారం ఉదయం ఆ గ్రామాల రైతులకు సహాయ వ్యవసాయ సంచాలకులు జి సత్యవతి పలుసూచనలు చేశారు. అలాగే మొక్కలకి వేయవలసిన యూరియా కన్నా అధికంగా వాడటం వలన నష్టాన్ని వివరించారు. మామిడిపల్లిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో మాట్లాడి వారిపొలం కూడా పరిశీలించారు.పట్టణ ఎమ్మార్వో నీలకంఠరావు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందనల వెల్లువ

మెరకముడిదాం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

అనేకమంది విద్యార్థులకు జ్ఞానాన్ని పంచడమే కాకుండా, వెలుగులు నింపిన ఇప్పలవలస ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని అప్పలనారాయణ మేడమ్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు రావడం ఆమె అంకిత భావానికి, కృషికి, బోధనా నైపుణ్యానికి గుర్తింపు అని రాష్ట్ర పిఆర్టియు గౌరవ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో టిఎల్ఎం అనేది ఒక భోదన సాధనమే కాకుండా కళాఖండం గా గుర్తించి వాటి ద్వారా విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యే విధంగా ఆమె కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ అభినందనలు తెలిపారు. బుధవారం ఉపాధ్యాయ బృందం ఆమెను ఘనంగా సన్మానించింది. ఈ సన్మాన కార్యక్రమంలో చిన బంటుపల్లి ప్రధానోపాధ్యాయులు మరియు పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆల్తి రాంబాబు, ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, పాల్గొన్నారు.

## డిప్యూటేషన్లపై ముగ్గురు కార్యదర్శులు?

శృంగవరపుకోట,సెప్టెంబర్10,ప్రభాతవార్త

మండలంలో మూల బొడ్డవర, కిల్తంపాలెం, ముషిడిపల్లి సచివాలయాలకు కొత్తగా ముగ్గురు కార్యదర్శులు డిప్యూటేషన్లపై రానున్నారని సమాచారం.మూల బొడ్డవర సచివాలయంకు ఎల్.బంగారు నాయుడు, కిల్తంపాలెంకు జి.అనీల్ కుమార్,ముషిడిపల్లికు జి.శంకర్ రావులను నియమించారని తెలుస్తుంది.మూల బొడ్డవర సచివాలయంకు ప్రస్తుతం దారపర్తి కార్యదర్శి ఇంచార్జ్‌గా ఉన్నారు.మూల బొడ్డవర పంచాయతీ జనాభా ప్రకారం పెద్దది కావడంతో పాలన పరంగా ఇబ్బందులు ఎదురవ్వడంతో గతంలో అక్కడే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి తిమిడి సచివాలయంకు బదిలీపై వెళ్లిన బంగారు నాయుడును మళ్లి బొడ్డవర సచివాలయంకు కార్యదర్శిగా నియమించునున్నట్లు సమాచారం. అలాగే కిల్తంపాలెం,ముషిడిపల్లి సచివాలయాలకు వేపాడ మండలం నుంచి రానున్నట్లు తెలుస్తోంది.త్వరలో ఆయా సచివాలయాల్లో కార్యదర్శులు డిప్యూటేషన్లపై వచ్చి బాధ్యతలు చేపడతారని సమాచారం.

## కోతకు గురైన రోడ్డు కూరుకుపోయిన ఇసుక లారీ

దత్తిరాజేరు సెప్టెంబర్ 10 ప్రభాత వార్త



మండలంలోని గోభ్యాం జంక్షన్ వద్ద కల్వర్టు కూలి రోడ్డు కోతకు గురైంది, దీంతో మూడు మండలాల ప్రజలు వాహన దారులు రాకపోకలకు ఇబ్బందులకు గురై అవస్థలు పడుతున్నారు రోడ్డు కోతకు గురవడంతో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు ప్రక్కన డైవర్షన్ కోసం గ్రావెల్ వేసి వాహనాలు మళ్లించే ఏర్పాటు చేసినప్పటికీ నాసిరకం గ్రావిల్ వేయడంతో హెవీ లారీలు కూరుకు పోతున్నాయని కారుకిందన బోనెట్కి దిమ్మల తగులుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. మంత్రి చొరవ తీసుకొని కల్వర్టు పని పూర్తి చేయాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత..

గజపతినగరం,10 సెప్టెంబర్, ప్రభాతవార్త

అనారోగ్య సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటూ, ఆపదలో ఉన్న బాధితులను అదుకోవడంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని టీడీపీ సీనియర్ నేత, గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు అన్నారు. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 2,96,944 రూపాయల చెక్కులను బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని తుమ్మికపల్లి గ్రామానికి చెందిన మండల సింహాచలంకు 1,06,566,గంట్యాడ మండలం మోకాలపాడు గ్రామానికి చెందిన ధర్మిరెడ్డి ఎర్రినాయుడు బార్య శ్రావణికి రూ.55,000, గజపతినగరం నకు చెందిన పిన్నింటి రాము కు 56,216 రూపాయలు,గొర్లె అప్పలనాయుడు కు రూ. 40,000, గెద్ద రవణమ్మ కు రూ. 39,162 రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. ఏఎంసి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారునాయుడు, మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, వైకుంఠం ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా ఒకరు మృతి

గుర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండలంలో పెద బంటుపల్లి గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో మన్యపురి తవిటినయుడు ( 59) మృతి చెందారు.పోలీసులు అందించిన వివరాల మెరకముడుదాం మండలం మండలం సింగవరం గ్రామం నుండి బయలుదేరి గరివిడి వస్తుండగా పెద్ద బంటుపల్లి గ్రామం దగ్గరకు వచ్చేసరికి ఆటో డ్రైవరు స్పీడ్‌గా నడుపుతూ సడన్ బ్రేక్ వేయడం వలన అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న మన్యంపురి తవిటినాయుడుకు బలమైన గాయలు తగలడంతో స్థానికులు.చికిత్స నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించినాడు.గుర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 10 గ్రామాల నుంచి 149 రెవిన్యూ వినతులు : తహసీల్దార్

లక్కవరపుకోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ రోజు బుధవారం నిర్వహించిన రెవిన్యూ గ్రీవెన్స్ లో 10 గ్రామాల రైతులు భూ యజమాసుల నుంచి 149 వినతులు వచ్చాయి అని ఎల్ కోట మండల తహసీల్దార్ కోరాడ శ్రీనివాస్ తెలిపారు మండలం లో ఇంకా రీ సర్వే జరగని 20 రెవిన్యూ గ్రామాలలో గల రైతుల భూ సమస్యల పరిస్కారం కోసం రెండు రోజులు నిర్వహించిన ఈ గ్రీవెన్స్ లో మెదటి రోజు మంగళవారం 102 రాగా రెండో రోజు కూడా భారీ స్పందన లభించింది అని ఈ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తా మన్నారు బుధవారం ఎల్ కోట గని వాడ మళ్లీవీడు నిడు గట్టు రేగ వెంకన్న పాలెం చందులూరు శ్రీరామ్ పురం తామరపల్లి గజపతి నగరం గ్రామాల రైతులు పాల్గొని దరఖాస్తు చేసుకున్నారు అని ఇక్కడ డి ఫారం అలాగే ఇనాం భూములకు సంబందించిన సమస్య పరిష్కారంకి సంబందించి ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం ముందుకు వెళ్ళవలసి ఉంటుంది అని మిగిలిన భూ సమస్య ల పరిష్కారం పై ద్రుష్టి పెడతాము తహసీల్దార్ అని అన్నారు అయితే ఈ ఆలోచన తహసీల్దార్ కె శ్రీనివాసరావు దే కావడం విశేషం .

## దారిద్య రేఖ దిగిన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తయారు చేయాలి

దత్తిరాజేరు సెప్టెంబర్ 10 ప్రభాత వార్త



నిరు పేదరికంలో ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబంలో ఒక చేర్చాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రమీల గాంధీ అన్నారు బుధవారం ఎంపీడీవో వైవి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగస్తులతో పి ఫోర్ సర్వే మరియు బంగార కుటుంబాల సర్వే పై సమావేశం నిర్వహించారు సమావేశంలో ప్రతి పంచాయతీ లో బంగారు కుటుంబలా పై సర్వే ఎంతవరకు చేశారని కార్యదర్శులుని అడిగి తెలుసుకున్నారు

## మహిళలకు అవగాహన సదస్సు

గుర్ల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మహిళల్లో చైతన్య రావాలని అక్షర జ్ఞానం పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతంలో ఉండాలని ఈఓపిఆర్డి అన్నపూర్ణ దేవి అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలింతలకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం తోపాటు బాలింతలు గర్భిణీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి వివరాలు వివరించారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక యాప్ లుపై అవగాహన కల్పించారు

11-9-TERA PAGE 8.qxd OK:11-9-TERA PAGE 8.qxd 1/1/02 7:19 AM Page 1



# 'కిష్కింధపురి' లాంటి హారర్ సినిమా ఇప్పటివరకూ రాలేదు

## హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్



**బెల్లంకొండ సాయి శ్రీనివాస్** మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటి స్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఫస్ట్ టై హారర్ సినిమా చేయడం ఎలా అనిపించింది?** నేను ఆడియన్స్‌కి నచ్చే సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. ఆ క్రమంలో చాలా వరకూ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్స్ వచ్చాయి. అయితే నాకు పర్సనల్‌గా ఇలాంటి డిఫరెంట్ సినిమాలు చాలా ఇష్టం. డైరెక్టర్ కౌశిక్ కలిసినప్పుడు కూడా మేము ఇదే మాట్లాడుకున్నాం. అప్పుడు కిష్కింధపురి కథ చెప్పారు. చాలా నచ్చింది. నిజంగా నాకు బాగా ఇష్టమైన జానర్ ఇది. ఆడియన్స్‌కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఉంటుందని చేసాం. నిన్న ఫస్ట్ టైం థియేటర్స్‌లో చూసాం. సినిమా అదిరిపోయింది. ముఖ్యంగా సౌండ్. సలార్, యానిమల్, కాంతారా సినిమాలకు పనిచేసిన సౌండ్ డిజైనర్ రాధాకృష్ణ గారు సౌండ్‌ని అద్భుతంగా డిజైన్ చేశారు. ఈ సినిమాకి అద్భుతమైన సౌండ్ డిజైన్ చేసే స్పేస్ ఉంది. హారర్ మిస్టరీ ఉన్న ఒక కొత్త జానర్ ఇది. టెక్నికల్ అద్భుతంగా ప్రజెంట్ చేశాం. చాలా రోజుల తర్వాత కిష్కింధపురితో ఒక స్ట్రెట్ ఫిల్మ్ చేసే అవకాశం దొరికింది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గాఉన్నాము. ఖచ్చితంగా కిష్కింధపురి ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ థ్రిల్, సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. **నిర్మాత సాహు గారి గురించి?** దర్శకుడు కౌశిక్‌కు మంచి కథ రెడీ చేసుకున్నాడు. అయితే ఇలాంటి జోనర్స్ సినిమాలకి బడ్జెట్ లిమిటేషన్స్ ఉంటాయి. కానీ సాహుగారు ఆడియన్ కి ద బెస్ట్ ఇవ్వాలని టెక్నికల్‌గా గ్రాఫిక్స్ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఇచ్చారు. **సినిమాలో యాక్షన్ ఎలా ఉంటుంది?** ఈ సినిమా కథలోనే యాక్షన్ ఉంది. విజువల్ ఎఫెక్ట్స్ సౌండ్ పరంగా ఆడియన్స్ చాలా థ్రిల్ అవుతారు. హారర్ సినిమాలో ఇంత కథ ఉన్న సినిమా నేను ఎప్పుడూ చూడలేదు. హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా ఇది. అనుపమ పెర్ఫార్మెన్స్ కొత్తగా వుంటుంది. నిజానికి అలాంటి క్యారెక్టర్ చేయడం చాలా టఫ్. నాకు హారర్ సినిమాలంటే ఇష్టం. హారర్ కారణంగా సినిమాకి ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇంత సీరియస్ హారర్ సినిమా చూసి చాలా కాలం అయిందని సెన్సార్ సభ్యులు చెప్పడం ఆనందాన్నిచ్చింది. ఇలాంటి సినిమాలు అందరూ కలిసి ప్యాక్డ్ థియేటర్లో చూస్తున్నప్పుడు ఆ ఎక్స్పీరియన్స్ వేరే లెవెల్ లో ఉంటుంది. **కొత్త సినిమాలు గురించి?** టైసన్ నాయుడు షూటింగ్ అయిపోయింది. పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతుంది. హైందవ షూటింగ్ చివరి దశకు వచ్చింది. సమ్మె కారణంగా బ్రేక్ పడింది కానీ ఈపాటికి షూటింగ్ అయిపోయేది. ఈ రెండు కూడా డిఫరెంట్ సినిమాలు. అలాగే పొలిమేర డైరెక్టర్ అనిల్‌తోఒక సినిమా ఉండబోతుంది.



# హైదరాబాద్‌లో కలిసిన మెగాస్టార్ చిరంజీవి, పూరి, విజయ్ సేతుపతి టీమ్స్

**హైదరాబాద్ ఫిల్మ్ స్టూడియోలో** ఇద్దరు పవర్‌హౌస్ స్టార్‌లు కలుసుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కలుసుకున్న మూమెంట్ రెండు యూనిట్లకూ ఎనర్జీని నింపింది. చిరంజీవి ప్రస్తుతం హైదరాబాద్‌లో అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవర ప్రసాద్ గారు' కోసం ఒక కలర్ ఫుల్ పాట చిత్రీకరణలో ఉన్నారు. మెగాస్టార్, నయనతారలపై ఈ సాంగ్ షూట్ చేస్తున్నారు. అదే కాంప్లెక్స్‌లోని సమీపంలోని విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ కలిసి చేస్తున్న హైఆక్టేన్ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఇందులో టబు కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇలా రెండు టీమ్‌లు కలుసుకోవడంతో హార్ట్‌వార్మింగ్ క్రాస్‌ఓవర్‌గా మారిపోయింది. షూటింగ్ మధ్యలో స్టార్స్ కలుసుకోవడంతో సెట్‌లో మరింత ఎనర్జీ పెరిగింది.

విజువల్ కాంట్రాస్ట్ కూడా ఫ్యాన్స్‌కి విజువల్ ఫీస్ట్‌గా మారింది. చిరంజీవి స్టైలిష్ సూట్‌లో చరిస్మాటిక్‌గా కనిపిస్తే, విజయ్ సేతుపతి తన సిగ్నేచర్ స్టైల్‌లో లుంగీ లుక్‌తో కూల్‌గా కనిపించారు. ఫోటోలో చిరంజీవి - విజయ్ సేతుపతితో పాటు డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, పూరి జగన్నాథ్, అలాగే చార్మీ కౌర్, బ్రహ్మాజీ, విటివి గణేష్ కూడా హ్యాపీ స్మైల్స్‌తో కనిపించారు. నయనతార, టబు ప్రెజెన్స్‌కూడా ఆ మూమెంట్‌కి స్టార్ స్టడెడ్ ఆరా యాడ్ చేసింది.'మన శంకర వర ప్రసాద్ గారు' 2026 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అవుతుంటే, విజయ్ సేతుపతి - పూరి జగన్నాథ్ యాక్షన్ ఎంటర్టైనర్ 2026 ఆరంభంలో థియేటర్లలోకి రావడానికి ప్లాన్ చేస్తున్నారు.

# 'మిరాయ్'లో స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశా

## - హీరోయిన్ రితికా నాయక్



**సూపర్ హీరో** తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రా నికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరో యిన్‌గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రితికా నాయక్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు?** నా తొలి చిత్రం అశోకవనంలో అర్జున కళ్యాణం తర్వాత ఒక మంచి క్యారెక్టర్ కోసం చూస్తున్నప్పుడు మిరాయ్ అవకాశం వచ్చింది. అద్భుతంమైన కథ. నా క్యారెక్టర్ చాలా నచ్చింది. ఈ సినిమా కోసం చాలా ఎక్స యిటెడ్‌గా ఉన్నాను. చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా చేశాం.ఫైనల్ గా సినిమా ఆడియన్స్‌కి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?** చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. హిమాలయాల్లో ఉండే ఒక మాంక్ క్యారెక్టర్. తనలో గ్రేట్ ఎనర్జీ ఉంటుంది. ఇందులో నా క్యారెక్టర్ గురించి అప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. మిరాయ్‌లో యాక్షన్ అడ్వంచర్ ఆడియన్స్ గొప్ప అనుభూతిని ఇస్తుంది. **తేజసజ్జాతో కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?** తేజ చాలా ప్రొఫెషనల్. వెరీ స్వీట్. డెడికేటెడ్‌గా వర్క్ చేస్తారు. ఈ సినిమా షూటింగ్లో చాలా గాయాలు అయ్యాయి. కొన్నిసార్లు అనారోగ్యం కూడా చేసింది. అయినప్పటికీ ఆయన కరెక్ట్ టైంకి సెట్‌లో ఉండేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మనోజ్ గారు చాలా పవర్ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఆఫ్ స్క్రీన్ ఆయన చాలా ఫన్ ఫుల్‌గా ఉంటారు. చాలా స్వీట్ పర్సన్. ఈ సినిమాలో జగపతిబాబు గారితో కలిసి వర్క్ చేయడం కూడా చాలా ఆనందాన్ని ఇచ్చింది. శ్రీయా గారితో కలిసి స్క్రీన్స్ షేర్ చేసుకోవడం మంచి ఎక్స్పీరియన్స్. చాలా అద్భుతమైన నటీనటులు ఈ సినిమాలో పనిచేశారు. వాళ్ళ అందరితో కలిసి నటించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. **ఈ జర్నీ చాలెంజింగ్ గా అనిపించిందా?** ఈ సినిమాలో దాదాపు 80 లైవ్ లొకేషన్స్‌లో షూట్ చేశాం. ప్రతి రియల్ టైమ్ లొకేషన్స్‌లోకి వెళ్లడం వెరీ ఛాలెంజింగ్. అయితే మా టీమ్ అందరూ చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ తో జర్నీ చాలా అద్భుతంగా జరిగింది. **డైరెక్టర్ కార్తీక్ గారి గురించి?** కార్తీక్ గారు చాలా విజన్ ఉన్న డైరెక్టర్. ఆయన సెట్‌లో చాలా క్లారిటీగా ఉంటారు. సినిమాని చాలా అద్భుతంగా తీశారు. ఆయనతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. **మీకు ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?** కథలో ప్రాధాన్యత ఉన్న అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ వుండే అన్ని రకాల పాత్రలు చేయ డానికి సిద్ధంగా ఉన్నాను. అలాగే నాకు సూపర్ హీరో మూవీస్ అంటే చాలా ఇష్టం. హనుమాన్ నాకు చాలా ఇష్టమైన సినిమా. **పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడ్యూసర్స్ గురించి?** చాలా పాషన్ ఉన్న నిర్మాతలు. చాలాసపోర్ట్ చేశారు. ఇలాంటి ప్రొడక్షన్ హౌస్‌లో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమాని ఎక్కడాకాంప్రమైజ్ అవ్వకుండా చాలా గ్రాండ్‌గా తీశారు. **కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి ?** వరుణ్ తేజ్‌గారితో ఒక సినిమా చేస్తున్నాను. అలాగే ఇంకొన్ని ప్రాజెక్ట్స్ కూడా రెడీగా ఉన్నాయి.

# 'కె-ర్యాంప్' సినిమా నుంచి మెలోడీ సాంగ్ విడుదల



**సక్సెస్ ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'కె-ర్యాంప్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. 'కె-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ రాబోతోంది.

ఈ రోజు 'కె-ర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ సాంగ్ 'కలలే కలలే' రిలీజ్ చేశారు. ఈ పాటను చైతన్య భరద్వాజ్ క్లాసీ ట్యూన్‌తో కంపోజ్ చేయగా, కపిల్ కపిలన్ అందంగా పాడారు, భాస్కరభట్ల క్యాచీ లిరిక్స్ అందించారు. 'కలలే కలలే' పాట ఎలా ఉందో చూస్తే ' కలలే కలలే కనులకు నువు కనబడి కలలే, కథలే మొదలే వివరములే తెలియాలే, నా గుండెకేదో కబురే నీ వల్లే అందిందే, నీ చుట్టు చుట్టు తిరిగేలా చేసిందే, నాతోటి ఉండే మనసే నా మాటే వినకుందే, నీతోటి జట్టే కడుతోందే కడుతోందే, అందాల మాయ కళ్లే కాదా, ఊసులేవో నాలో పూసగుచ్చేలా నన్నే అద్దంలో చూస్తుంటే నిన్నే చూపిస్తోందే, రోజంతా అద్దంతో ఇబ్బందే, యే నీ గుండే నాలోనే అందంగా దాక్కుందే, నాక్కొంచెం చోటైనా లేకుందే..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. నటీనటులు కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెల కిషోర్ తదితరులుటెక్నికల్ టీమ్: ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, యాక్షన్: పృథ్వీ, ఎడిటర్ : ఛోటా కె ప్రసాద్,డీవోపీ: సతీష్ రెడ్డి మాసం, మ్యూజిక్ చేతన్ భరద్వాజ్, పీఆర్‌ఓ: జీఎస్ కే మీడియా(సురేష్ శ్రీనివాస్), వంశీ శేఖర్, కోప్రొడ్యూసర్‌బాలాజీ గుట్ట,ప్రొడ్యూసర్ రాజేష్ దండాశివ బొమ్మకు, రచన, దర్శకత్వం జైన్స్ నాని



తమన్న



# 'ది లక్' సామాన్యుడి గేమ్ షో

## 10 లక్షల రూపాయల కారు బహుమానం

**రియాలిటీ షోలపై** ప్రస్తుతం ప్రజలకు ఎంతో మక్కువ కలుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ ద్వారా ప్రస్తుత పరిస్థితులను ఆధారంగా ఒక రియాలిటీ షో ప్రారంభం చేయనుంది. ఇప్పటికీ దేశంలోని పలు ప్రాంతాల నుండి పలు భాషల్లో రియాలిటీ షోలు ఉండగా అవి అన్ని ఎంతోకొంత సినీ సెలెబ్రిటీలను, అలాగే ఇతర రంగాలలో ప్రముఖులను షోలో భాగంగా చేసుకుని ముందుకు వెళ్తున్నాయి. కాని దేశంలోనే తొలిసారిగా కేవలం సామాన్యులు మాత్రమే తమ గేమ్‌లో ఉండేవిధంగా 'ది లక్' అనే రియాలిటీ షో ఉండబోతుంది అని ఈ షో నిర్వాహక బృందం వారు తెలిపారు. కాగా నేడు మీడియా సమక్షంలో ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బృందం 'ది లక్' పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ఆర్ట్స్‌బృందం ఈ గేమ్ షోకు సంబంధించిన కొన్ని అంశాలను మీడియాతో పంచుకున్నారు. **'ది లక్' ముఖ్యాంశాలు :** స్థైర్యం, వ్యూహం, ఓర్పుఆధారంగా ఉండే సులభమైన సవాళ్లు. ప్రత్యేక ప్రతిభ అవసరం లేదు - కేవలం కృషి, దృష్టి, కొంచెం అదృష్టం. ప్రతి విజేతకు రూ.10 లక్షల బహుమతి. విశ్వసనీయ సబ్స్క్రైబర్లలోనుంచి యాదృచ్ఛికంగా ఎంపిక.జీరో రిజిస్ట్రేషన్ ఫీజు-పూర్తిగా ఉచితంగా పాల్గొనవచ్చు. నూతనత, వినూత్నతతో యువతను ఆకట్టుకునే కంటెంట్‌ను సృష్టించడంలో పేరుపొందిన ప్రజా ఆర్ట్స్ నిర్మించింది. **ఎందుకు 'ది లక్'?**ఇది కొత్తతరహా రియాలిటీ వినోదం-పట్టుదల, సహనం, మరియు అవకాశాలను పరీక్షించే వేదిక. అంతేకాక ఈ షోలో పార్టిసిపేట్ చేసిన ప్రతిఒక్కరికి ఖచ్చితమైన ఒక గిఫ్ట్ ఉంటుందని తెలిపారు. ఈ ఆటలో పాల్గొనాలి అంటే ఈ వెబ్సైట్ లో రిజిస్టర్ అవ్వండి www.theluck.world

# 'ఆహా'లో 'తెలుగు ఇండియన్ ఐడల్' షో చేస్తుండటం గర్వంగా ఉంది

## సీజన్ 4 స్క్రీనింగ్, గ్రాండ్ ప్రెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్..



**తెలుగులో అతి పెద్ద** సింగింగ్ షో ఆహా ఓటిటి తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్ గా ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ సీజన్‌లో టాప్ 12 కంటెస్టెంట్స్ టాలెంట్‌ను ఈ నెల 12వ తేదీ నుంచి ప్రతి శుక్రవారం, శనివారం సాయంత్రం 7 గంటల నుంచి ఆహాలో చూడొచ్చు. ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు తమన్, గాయకులు కార్తీక్ మరియు గీతా మాధురి జడ్జెస్‌గా అలాగే శ్రీరామచంద్ర హోస్ట్‌గా, సమీరా భరద్వాజ్ కో హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 స్పెషల్ స్క్రీనింగ్ చేశారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో సింగర్ సమీరా భరద్వాజ్ మాట్లాడుతూ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 వంటి ప్రెస్టీజియస్ షోలో హోస్ట్‌గా చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశాన్ని గౌరవంగా భావిస్తున్నా. ఈ షో గురించి మాట్లాడే ప్రతి మాటా నా మనసులో నుంచే వస్తోంది. అల్లు అరవింద్ గారికి, తమన్ గారికి థ్యాంక్స్. చెప్పాల్సినవి ఎన్నో ఉన్నాయి, అవన్నీ షోలోనే మాట్లాడుతాను. అన్నారు. సింగర్ గీతా మాధురి మాట్లాడుతూ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు జడ్జ్‌గా వ్యవహరించే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్. ఇది మూడోసారి వరుసగా నేను ఈ కార్యక్రమానికి జడ్జ్‌గా చేస్తున్నాను. నేను కూడా రియాల్టీ షోస్‌లో పాడే సింగర్‌గా ఎదిగాను. ఇప్పుడు ఈ కంటెస్టెంట్స్‌ను చూస్తుంటే నన్ను నేను చూసుకున్నట్లు ఉంటోంది. తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 పెద్ద సక్సెస్ కావాలి, కంటెస్టెంట్స్ అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నా. అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 చేసే అవకాశాన్ని నాకు కల్పించింది అల్లు అరవింద్ గారు, త్రివిక్రమ్‌గారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. నీలో ఓ కవి ఉన్నాడు అని త్రివిక్రమ్‌గారు అనేవారు.

ఈ షో మాలో ఒక కొత్త మార్పు తీసుకొచ్చింది. దాదాపు 6 వేల మంది కంటెస్టెంట్స్ నుంచి 12 మందిని సెలెక్ట్ చేయడం అంటే ఎంత టాలెంట్ పోటీ పడిందో అర్థం చేసుకోవచ్చు. ఈ షో తర్వాత మేము మ్యూజిక్ కన్సర్ట్స్‌కు వెళ్తే ఇండియన్ ఐడల్‌లో బాగా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. మా కన్సర్ట్స్‌కు హాజరయ్యే ప్రేక్షకుల సంఖ్య రెట్టింపు అవుతోంది. అలాంటి గుర్తింపు మాకు తెలుగు ఇండియన్ ఐడల్ తీసుకొచ్చింది. నేను చేసిన సినిమాలు వాళ్ల ఇంటిదాకా తీసుకెళ్తే, ఈ షో నన్ను ప్రేక్షకుల ఇంటిలోపలికి తీసుకెళ్లింది. తెలుగు ఇండియన్ ఐడల్ కు పనిచేయడం ఒక బాధ్యతగా, గౌరవంగా భావిస్తున్నాం. ఈ షోలో డల్లాస్ నుంచి కూడా కంటెస్టెంట్స్ పాల్గొన్నారు. అమెరికాలో, ఆస్ట్రేలియాలో ఈ షోను ఆర్గనైజ్ చేయబోతున్నాం.

అందుకే గల్లీ టు గ్లోబల్ అనే క్యాప్షన్ పెట్టాం. కంటెస్టెంట్స్ పాడటం ఒక్కటే కాదు వారి కుటుంబ సభ్యుల భావోద్వేగాలు, ఇక్కడ గెలుపు కోసం ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు అనేవి అన్నీ క్యాప్చర్ చేస్తున్నాం. ఈ షోకు వస్తే మాకు హాలీడేకు వచ్చిన ఫీల్ కలుగుతుంటుంది. తెలుగు ఇండియన్ ఐడల్ ను ఒక ఆస్తిలా భావిస్తున్నాం. అన్నారు.

నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ ఈ రోజు వేరే మీటింగ్ ఉండి ఈ కార్యక్రమానికి రాలేకపోతానేమో అనుకున్నాను కానీ రాకపోయి ఉంటే ఇంత మంచి కొత్త టాలెంట్‌ను నేరుగా చూసే అవకాశం మిస్ అయ్యేది. తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 అద్భుతంగా వచ్చింది. అంత బాగా మీరు చేస్తానంటేనే సీజన్ 4కు ఇన్వెస్ట్‌మెంట్ పెడదాం అని అన్నాను. ఇండియన్ ఐడల్ వారికి ప్రతి సీజన్‌కు డబ్బు ఇచ్చి రైట్స్ తీసుకోవాల్సిఉంటుంది. గత సీజన్ కంటే ఈ సీజన్ 4 బాగా చేస్తున్నారు. ఇందుకు తమన్‌కు థ్యాంక్స్ చెప్పాలి. ఈ షోకు తమన్ లైఫ్ తీసుకొచ్చాడు. స్కూల్ లో చదువుతున్న పిల్లలు కూడా వచ్చి బాగా పాడుతున్నారు. ఇతర రాష్ట్రాల పిల్లలు తెలుగు నేర్చుకుని పాడుతున్నారు. తెలుగు ఇండియన్ ఐడల్ క్రేజ్ ఎంతలా ఉందంటే అమెరికాలో ఈ కార్యక్రమాన్ని చూస్తూ అక్కడి నుంచి కంటెస్ట్ చేసేందుకు వచ్చారు. మనం గల్లీ టు ఢిల్లీ అంటాం, కానీ ఇది గల్లీ టు గ్లోబల్ అయ్యింది. ఆహా నుంచి తెలుగు ఇండియన్ ఐడల్ షో చేస్తున్నందుకు గర్వంగా ఉంది. అన్నారు.

# నిర్మాతగా డబుల్ సెంచరీ సాధించడం నా జీవితాశయం

## వరల్డ్ రికార్డ్ హోల్డింగ్ ప్రొడ్యూసర్ తుమ్మలపల్లి రామసత్యనారాయణ..



**అత్యధిక భాషల్లో** సినిమాలు నిర్మించిన వ్యక్తిగా డా: డి.రామానాయుడు చరిత్రకెక్కితే... ఒకేరోజు 15 చిత్రాలు ప్రారంభించిన నిర్మాతగా ప్రపంచ రికార్డు సాధించారు భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ. అంతేకాదు ఈ 15 సినిమాలు ఏడాది వ్యవధిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే స్థిర సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ శతాధిక చిత్ర నిర్మాత తన పుట్టిన రోజు (సెప్టెంబర్ 10) సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు!!తన వల్ల తెలుగు సినిమాకి ఓ గొప్ప గౌరవం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని తుమ్మలపల్లి పేర్కొన్నారు. అయితే ఈ ఘనత తన ఒక్కడిదే కాదని, తన వెన్నంటి ఉన్న వందలాది మందికి కూడా చెందుతుందని తెలిపారు. 15 సినిమాల్లో 'యండమూరి కథలు, కెపిహెచ్‌బి కాలనీలో, మా నాన్న హీర, మహానాగ' చిత్రాల రెగ్యులర్ షూటింగ్ మొదలైందని, మిగతా చిత్రాలు ప్రిప్రొడక్షన్ జరుపుకుంటున్నాయని రామసత్యనారాయణ వివరించారు. ఇదే ఏడాదిలో ఒక ప్రముఖ దర్శకుడితో ఓ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించేందుకు సైతం సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పిన ఈ బహుముఖ ప్రతిభాశాలి... ఇండస్ట్రీకి వచ్చి ఇరవై ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుపుకుంటున్న ఈ పుట్టినరోజు తనకు చాలా ప్రత్యేకమని పేర్కొన్నారు!! నిర్మాతగా 200 చిత్రాలు పూర్తి చేయాలన్నదే తన జీవితాశయమని ఈ సందర్భంగా తుమ్మలపల్లి రామసత్యనారాయణ ప్రకటించారు!!

# దసరాకు వస్తున్న 'వాయుపుత్ర'



**మన చరిత్ర** మరియు ఇతిహాసాలలో వాయుపుత్రుడు హనుమంతుడు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాడు. సప్త చిరంజీవులలో ఒకరైన హనుమంతుడు.. తన బలం, భక్తితో కాలాన్ని అధిగమించిన శాశ్వత యోధుడు. అలాంటి గొప్ప యోధుడి కథతో 'వాయుపుత్ర' చిత్రం రూపొందుతోంది. ఇది పర్వతాలను కదిలించిన భక్తి కథ కూడా. ఇది తరాలను తీర్చిదిద్దిన మరియు ప్రేరేపించిన హనుమంతుడి అచంచల విశ్వాసాన్ని సంగ్రహిస్తుంది. చందూ మొండేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర ప్రొడక్షన్స్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, శ్రీమతి సాయి సౌజన్య నిర్మాతలు. ఈ చిత్రం.. చరిత్ర, భక్తి, ఆధునిక దృశ్యాల యొక్క ఉత్కంఠభరితమైన కలయికను హామీ ఇస్తుంది. భారీస్థాయిలో 3డీ యానిమేషన్ చిత్రంగా రూపుదిద్దుకుం టున్న 'వాయుపుత్ర', హనుమంతుని కాలాతీత కథను గొప్ప దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. 2026 దసరాకు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం మరియు కన్నడ భాషలలో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న శక్తివంతమైన పోస్టర్.. ఇది కేవలం సినిమా కాదు, థియేటర్లను దేవాలయాలుగా మార్చే పవిత్ర దృశ్యం. 'వాయుపుత్ర' ఒక సినిమాటిక్ మైలురాయిగా మారనుంది. హృదయపూర్వక కథనాన్ని అద్భుతమైన 3డీయానిమేషన్ విజువల్స్‌తో మిళితంచేసి, మన అత్యంత గౌరవనీయమైన సాంస్కృతిక చిహ్నాలలో ఒకటైన ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లనుంది.